సాహితి
గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
4-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 304, పేజీలు : 10+4 వెల : 6.50

## 12 రాష్ట్రాల్లో బిజెపి, మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్
5లో

## సిఎం పదవికి అశోక్ గెహ్లాట్ రాజీనామా

# తెలంగాణ 'హస్త'గతం


ఆదివారం ర్యాలీగా గాంధీభవన్‌కు వస్తున్న తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

## 64 సీట్లతో అధికారంలోకి కాంగ్రెస్
## బిఆర్ఎస్ 39 స్థానాలకే పరిమితం
## బిజెపి-8, ఎంఐఎం-7, సిపిఐ-1
### పిసిసి చీఫ్ రేవంత్ కొడంగల్‌లో భారీ ఆధిక్యతతో విజయం
### భట్టి విక్రమార్క, ఉత్తమ్, కోమటిరెడ్డి సోదరులు, సీతక్క, మరికొందరు సీనియర్ నేతలు గెలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 3:** తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పతాకం తొలిసారి రెపరెపలాడింది. ఉద్యమ పార్టీ బిఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ మెరుపు వ్యూహంతో ఇక్కడ అధికారాన్ని హస్తగతం చేసుకుంది. 119 స్థానాల్లో (సర్కార్ ఏర్పాటుకు 60 సీట్లు అవసరం)64 సీట్లు సాధించి మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ 39 స్థానాలను సాధించింది. బిజెపి 8స్థానాలను సాధించి సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఎంఐఎం ఎప్పటిలానే 7 స్థానాలు సాధించింది. చాలా రోజుల తర్వాత కమ్యూనిస్టు పార్టీ అసెంబ్లీలో అడుగు పెట్టనుంది. ఈసారి కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఒక్క స్థానంలో సిపిఐ గెలుపు సాధించింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 32,532 మెజారిటీతో గెలిచారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 35 వేల 452పైగా మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54వేల 332మెజారిటీతో గెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు 31వేల 380 మెజారిటీతో గెలిచారు. సీతక్క 33వేల 700 మెజారిటీతో గెలిచారు. తెలంగాణ 'హస్త' గతమైంది. తెలంగాణలో ప్రజల నాడిని తెలుసుకోవడంలో కాంగ్రెస్ విజయవంతమైంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు,దళితులకు మూడెకరాల భూమి వంటి కీలక హామీల అమలుపై ప్రజలు పెదవి విరుస్తున్న సమయంలో హస్తం పార్టీ సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ విషయంలో కర్ణాటకంలో విజయవంతమైన ఫార్ములానేతెలంగాణలో పునరావృతం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ≫2

## గవర్నర్‌కు రాజీనామా లేఖ పంపిన కెసిఆర్
2లో


తుఫాన్ ప్రభావంతో సముద్రం తీరంలో ఈదురుగాలులతో కల్లోలదృశ్యం

## బలపడుతున్న మిచౌంగ్ తుపాను
### అధికారులు అప్రమత్తం
### మచిలీపట్నం వద్ద తుపాను తీరందాటే అవకాశం
### 144 రైళ్లు నాలుగు రోజులు రద్దు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం ఆదివారానికి తుఫాన్(మిచౌంగ్)గా బలపడుతుందని వాతావరణశాఖ స్పష్టం చేసింది.ఇది ప్రస్తుతం పశ్చిమ వాయవ్యదిశగా గంటకు 17 కిలో మీటర్ల వేగంతో కదులుతుంది. వాయుగండం తుఫానుగా మారాక పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో మరింత శక్తిని పుంజుకునే అవకాశముంది.ఈ తుఫాను పుదుచ్చేరికి 440 కిలో మీటర్లు, చెన్నయికి 420 కిలో మీటర్లు, నెల్లూరుకు 520 కిలో మీటర్లు,బాపట్లకు 620 కిలో మీటర్లు,మచిలీ పట్టణానికి 620 కిలో మీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉంది.ఈ రోజు రాత్రికి తుఫాను మారే అవకాశాలు బలీయంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది.4వ తేదికి అంటే సోమవారానికి ఇది దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాలకు విస్తరించనుంది. తరువాత దక్షిణాంధ్ర తీర ప్రాంతానికి సమాంతరంగా ప్రయాణిస్తూ మంగళవారం ఉదయం బాపట్ల- మచిలీపట్టణం మధ్య తీరం దాటేందుకు అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ ఇప్పటి పరిస్థితిని బట్టి ≫2

## సర్కారీ బడుల్లో చదువుతోపాటు
# పౌష్టికాహారం



### ప్రత్యేక యాప్ ద్వారా టీచర్లకు పునశ్చరణ సదుపాయం
### ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతోపాటు, పౌష్టికాహారం అందిస్తున్నామని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. విద్యార్థి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న అన్ని అంశాలపై క్షేత్రస్థాయి నుంచి కలెక్టర్లు వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. పూర్వప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలతో సహా అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పూర్తి దృష్టి పెట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యతోపాటుగా నాణ్యమైన ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి సంస్కరణలోను ఉపాధ్యాయుల భాగస్వామ్యం తప్పని సరిగా ఉండాలన్నారు.ఆర్థిక కారణాల వలనే ఉన్నత విద్యను అందుకోలేక పోయాననే మాట ఏ విద్యార్థి నోట రాకూడదన్నారు. ఇంగ్లీషు మాధ్యమం అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉపాధ్యాయులకు పునశ్చరణకు అవకాశం కల్పించామన్నారు.ఈ విధానం మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. తద్వారా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. బోధనాంశాలకు సంబంధించి ఉపాధ్యాయ విద్యార్థులు శిక్షణలో నూతనంశాలు ఉండాలన్నారు.ఈ సంస్థలకు అవసరమైన ప్రాథమిక వసతులను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. టీచర్లకు జరుగుతున్న శిక్షణ తదితరంశాలపై తనకు వచ్చే సమావేశంలో నివేదికలు అందించాలన్నారు. విద్యాసంస్కరణలు, మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు అవసరమన్నారు. వారుఇచ్చే ప్రతి సలహా, సూచనలు, మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు. వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు,వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్ళాలన్నారు. స్కూళ్ళో సదుపాయాలపై ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేసే విధంగా ఒక నెంబరు పెట్టాలన్నారు.

ప్రతి స్కూల్లో అందరికి కనిపించే విధంగా ఈ నెంబరును ప్రదర్శించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రతి పాఠశాల్లోను అందరికి కన్పించే విధంగా నెంబరును పెట్టాలన్నారు.ఈ కాల్‌సెంటరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తద్వారావచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంగ్లీషు బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు.ఇంగ్లీషు ఉచ్చారణ,భాష, వ్యాకరణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీని కోసం పాఠ్య ప్రణాళికపై దృష్టి పెట్టాలన్నారు.

పిల్లలకు ఇది వరకే డిక్షనరీలు ఇచ్చామని,వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులతో మూడుఇంగ్లీషు పదాలపై అర్థవంతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈపదాల ఉచ్చరణతోపాటుగా విద్యార్థులకు ఏయే సందర్భంలో వీటిని ఉపయోగించాలో, ఉపయోగించ ≫2

## ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్డు రాకపోకలకు బ్రేక్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 3, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో మండలంలోని తీర ప్రాంతం, మత్స్యకారుల గృహాలు కోతకు గురవుతున్నాయి. ఉవ్వెత్తిన ఎగసిపడే అలల కారణంగా తీరంలో లభించే బంగారం కోసం మత్స్యకారులు వెతుకుతున్నారు. తుఫాను కారణంగా ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్‌లో రాకపోకలను పోలీసులు నిలిపివేశారు.

# ఆహార ధాన్యాలకు గట్టి రక్షణ
## వ్యవసాయ ఉత్పత్తులను సురక్షిత ప్రదేశాల్లో నిల్వచేయండి
### తుపాను ప్రభావిత ప్రాంతాలపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ,డిసెంబరు3, ప్రభాతవార్త ప్రతినిధి:** మీచౌంగ్ తుఫాను దృష్ట్యా ధాన్యంకు నష్టంలేకుండా,ఎక్కడికక్కడ ప్రత్యేక గిడ్డంగుల్లో, మిల్లుల్లో భద్ర పరిచే చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్రవాయుగుండం తుఫానుగా మారుతున్నట్లు వాతావరణశాఖ ఇచ్చిన సూచనలను అధికారులు సీరియస్ తీసుకో వాలన్నారు.ధాన్యంతో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొవాలన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధిత ప్రజలను పునారావాస కేంద్రాలకు చేర్చాలన్నారు. అక్కడ వారికి ఆహారం, పాలు, వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు.విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు.తుఫాను సహాయక చర్యల విషయంలో అధికారులు పూర్తిస్థాయి అప్రమత్తంగాఉండాలని తుఫాను పరిస్థితులపై అధికారులనుంచి ఆదివారం వరుసగా రెండవ రోజున వర్చువల్ విధానంలో సమాచారం సిఎం జగన్ తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన తుఫాను సహాయక చర్యల్లో లోటుపాటులు ఉండకూడదన్నారు.తీర ప్రాంతాలతో పాటు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రకృతివిపత్తుల రక్షణ దళాలు, ఇతర సహాయక సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈ నెల4వ తేదిన ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, మచిలీపట్టణం మధ్య తీరం దాటే అవకాశం మీచౌంగ్ తుఫానుకు ఉన్నట్లు,అది ఉత్తర దిశగా ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు సిఎం జగన్‌కు సమాచారం అందించారు.

సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభావిత జిల్లాల కలెక్టర్లు సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. కరెంటు, రవాణా వ్యవస్థలకు అంతరాయాలు ఏర్ప డితే వెంటనే వాటిని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు సరఫరా పరిస్థితులు, అంతరాయాలకు సంబంధించి రెడ్ అలెర్ట్ చేస్తున్నట్లు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిఎం జగన్‌కు వివరించారు. తుఫాను ప్రభావం అధికంగా ఉన్న తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య శిబిరాలను కుడా ఏర్పాటుచేసుకోవాలన్నారు. సిఎం ఆదేశాల మేరకు 8 జిల్లాలకు ముందస్తుగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.తిరుపతి జిల్లాకు రూ.రెండు కోట్లు,ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమగోదావరి,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ,కాకినాడ జిల్లాలకు రూ.1కోటి చొప్పున నిధులు విడుదల చేసారు.ఇక తుఫాను ప్రభావిత అంశాలపై తనకు అప్డేట్ సమాచారం పంపించాలని అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ డిజిపి అంజనీ కుమార్‌పై
# సస్పెన్షన్ వేటు
### అదనపు డిజిలు సంజయ్ జైన్, మహేష్ భగవత్‌లకు నోటీసులు, ఇన్‌ఛార్జి డిజిపిగా రవి గుప్తా

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వేళ ఆదివారం నాడు పోలీసు శాఖకు ఎన్నికల కమిషన్ పెద్ద ఝులక్ ఇచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో వుండగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి కలిసినందుకు డిజిపి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. డిజిపిపై సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం వెలువడిన ఈ ఆదేశాలు పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపాయి. ఓవైపు రాష్ట్రంలో కొత్త సర్కారు ఏర్పాటుకు సంబంధించి భద్రతాపరమైన ఏర్పాట్లలో డిజిపి అంజనీ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు నిమగ్న మై వున్న తరుణంలో ఎన్నికల కమిషన్ డిజిపిని సస్పెండ్ చేస్తూ జారీచేసిన ఆదేశాలు ఉన్నతాధికారులను షాక్‌కు గురిచేశాయి.


రాష్ట్ర చరిత్రలో ఎన్నికల సంఘం పోలీ సు శాఖకు బాస్‌గా వున్న డిజిపిని సస్పెండ్ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా డిజిపిని సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం ఇదే సమయంలో డిజిపితో పాటు రేవంత్ రెడ్డిని కలిసిన శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్‌లకు తాఖీదులు జారీ చేసింది. దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు పలువురు పోలీసు అధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేయడం, కొందరి ని సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇక ఉన్న పళంగా విధుల నుంచి తప్పించిన వారిలో నాటి సిటీ కొత్వాల్ ఆనంద్ వున్నారు.

ఆయనతో పాటు పలు జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లువున్నారు. ఇలా బదిలీఅయినవారిలో ఆనంద్‌కు ఇప్పటి వరకు పోస్టింగ్ లభించలేదు. ఇక పోలింగ్‌కు ఒక్క రోజు ముందు హైదరాబాద్‌లోని సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు నాయక్‌తో పాటు చిక్కడపల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్‌లను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం సంచలనం రేపింది. ≫2

# మూడు రాష్ట్రాల్లో బిజెపి హవా
### ● ఎంపిలో పట్టు నిలుపుకున్న బిజెపి ● రాజస్థాన్, చత్తీస్‌గఢ్ కాషాయపూరితం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఐదురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మిజోరమ్ మినహాయించి నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఓట్లలెక్కింపులో కాషాయ పార్టీ తన పట్టును పెంచుకుంది. కాంగ్రెస్ పట్టులో ఉన్న రాజస్థాన్‌ను తిరిగి గెలుచుకోగలిగింది. అదేవిధంగా మధ్యభారత్‌లోని మధ్యప్రదేశ్‌లో ఐదో సారి ముఖ్యమంత్రిగా శివరాజ్‌సింగ్ చౌహాన్ పగ్గాలు చేపట్టనున్నారు. మొత్తం నాలుగు రాష్ట్రాల్లో ఒక్క తెలంగాణ మినహా మిగిలిన మూడు రాష్ట్రాల్లోను భారతీయ జనతాపార్టీ అభ్యర్థులే గెలుపొందారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి అంతర్గత కలహాలేనని స్పష్టంగా తెలుస్తోంది.రాజస్థాన్‌లోముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌కు సొంతపార్టీలోనే నిరసన సెగలు పెరిగాయి. డిప్యూటిగా పని చేసిన సచిన్‌పైలట్‌తో ఉన్న విభేదాలు ముదిరిపాకానపడటంతో అవికాస్తా ఎన్నికలపై ప్రభావంచూపించాయి. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్‌లో సిఎం భూపేష్ భాగెల్ తనదైనశైలిలోనెట్టుకొచ్చారు. అక్కడకూడా తన డిప్యూటి సిఎం సింగ్‌దేవ్‌తో ఉన్న అంతర్గత విభేదాలు ఈ ఎన్నికల్లో బయటపడినట్లు తెలుస్తోంది. మొత్తం నాలుగు రాష్ట్రాల్లోను వచ్చిన ఎన్నికల ఫలితాలను చూస్తే తెలంగాణలో కాంగ్రెస్ తన జోరును చూపిస్తే, బిజెపి మాత్రం తన పట్టుకోసం విఫలయత్నంచేసింది. మధ్యప్రదేశ్‌లో మొత్తం 163 స్థానాలు బిజెపికిరాగా కాంగ్రెస్ పార్టీకి 66



వచ్చాయి. బిఎస్‌పికి అసలు లేనేలేవు. ఇతరులు ఒకస్థానంలో నిలిచారు. అలాగే రాజస్థాన్‌లో మొత్తం 199 స్థానాలకుగాను బిజెపికి 115 స్థానాలు లభించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ పార్టీకి 70స్థానాలు రాగా బిఎస్‌పికి రెండుస్థానాలు వచానచయి. ఇతరులు 12స్థానాల్లో గెలిచారు. ఇక ఛత్తీస్ఘర్‌లో మొత్తం 90స్థానాలకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి 54స్థానాలు దక్కాయి.కాంగ్రెస్‌పార్టీకి 35స్థానాలురాగా బిఎస్‌పి అభ్యర్థికూడా ఒకరు గెలిచారు. రాజస్థాన్‌లో ప్రభుత్వ వ్యతిరేకతకంటే ఎక్కువగా అంతర్గత కుమ్ములాటలే పార్టీకి చేటుతెచ్చాయి.

## వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోనూ కాంగ్రెస్ విజయం: గిడుగు

**విజయవాడ, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో ఏపి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవాడ ఆంధ్రరత్న భవన్లో సంబరాలు చేసుకున్నాయి. ఆదివారం ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు శ్రేణులు భారీ ఎత్తున విజయోత్స వాలు జరుపుకుని బాణాసంచాకాల్చారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కర్ణాటకలో ప్రదర్శించిన సమన్వయం సమైక్యతను తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆదర్శంగా తీసుకుని పార్టీ గెలుపుకు కృషి చేశారని వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో తాము ఏపిలో 2024 ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరపద్మశ్రీ, జంగా గౌతం, విజయవాడ పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, ఏపిసిసి నేత షేక్ కాజా మొహిదిన్, మహిళా నేత కుషిద, తదితరులు పాల్గొన్నారు.


ఆదివారం సింహాచలంలో చంద్రబాబు

## దుష్టపాలన పోవాలి ధర్మరక్షణ జరగాలి
### అప్పన్న సన్నిధిలో చంద్రబాబు

**సింహాచలం, డిసెంబరు 3,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదివారం శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి వారిని సతీసమేతంగా దర్శించుకోన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ట్రస్టుబోర్డు చైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఇఒ శ్రీనివాసమూర్తి స్వాగతం పలికారు. నాదస్వర వాయిద్యాలు ,వేదపండితులు మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజస్తంభం నుంచి పూర్ణ కలశకు నమస్కారం చేసుకోని చంద్రబాబునాయుడు దంపతుల ఆలయంలో కి ప్రవేశించారు.కప్పస్థంబం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు చంద్రబాబు దంపతుల పేరున అష్టోత్తర శతనామర్చన చేశారు. శిరస్సు కు పట్టు వస్త్రంతో పరివేష్టం చుట్టారు. గోదా దేవి సన్నిధిలోమంగళహరతలు ఇచ్చారు. అనంతరం పండితులు అర్చకులు వేదాశీ ≫2



తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా పాట్నాలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

# బలపడుతున్న మిచౌంగ్ తుపాను

అంచనా వేస్తోంది. తుఫాను మచిలీపట్టణం సమీపంలో తీరం దాటేందుకు అవకాశం ఉన్నా, మళ్లీ సముద్రంలోనే దిశ మార్చుకునే అవకాశం లేకపోలేదని వాతావరణ శాఖ అనుమానిస్తుంది. తుఫాను ప్రభావంతో నేటి నుంచి నాలుగురోజుల పాటు కోస్తాంధ్ర, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. గంటకు 75 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్నాయి. తుఫాను తీరాన్ని దాటే సమయంలో గంటకు 80-90, గరిష్టంగా 100కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి. ఈ నెల ఆరవ తేది వరకు కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే తిరుపతి, కోనసీమ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వానలు కురుస్తున్నాయి.

తుఫాను హెచ్చరిక నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ అప్రమత్తమైంది. విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో స్టేట్ ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. తుఫాను ప్రభావిత జిల్లా కలెక్టర్లు, ఆయా రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసారు. బాపట్ల జిల్లా నిజాంపట్టణం హార్బర్‌లో 1వ నంబర్‌లో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు పోర్టు కన్జర్వేటర్ మెకా వెంకటరామారావు తెలిపారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కోస్తా ప్రాంతాల్లో ముప్పుపొంచి ఉండటంతో రైల్వే అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. రైళ్ల కార్యకలపాలు, ట్రాక్‌ల పటిష్టత, ప్రయాణికుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా చేయాలని డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ అధికారులను ఆదేశించారు. ఆదివారం నుంచి ఈ నెల 6వ తేది వరకు ఏపి, తమిళనాడు రాష్ట్రాల మీదుగా నడిచే 144 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసారు. అన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్లు హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసారు.



ఆదివారం కాంగ్రెస్ ఘనవిజయం సాధించడంతో హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌వద్ద పార్టీ కార్యకర్తల కోలాహలం

# పౌష్టికాహారం

కూడదో తెలపాలన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా స్కూళ్ల మ్యాపింగ్ చేయాలన్నారు. మన రాష్ట్రంలో 1092 పాఠశాలలకు సిబిఎస్ఇ అఫిలియేషన్ ఇవ్వడం ఒక చరిత్రాత్మకాంశంగా సిఎం జగన్మోహనరెడ్డి పేర్కోన్నారు. టీచర్లుకు శిక్షణ ఇస్తున్న డైట్ సంస్థల సమర్థత పెంచాలన్నారు. గోరుముద్ద (మధ్యాహ్న భోజనం) పథకంపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు నిత్యపర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు. అవసరమైతే వారు ఆయా పాఠశాలలకు ఆకస్మికంగా వెళ్లి విద్యార్థుల మధ్య కూర్చుని భోజనం చేయాలన్నారు,.రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు, శాటిలైట్ ఫౌండేషనల్ స్కూళ్లు, ఫౌండేషన్ స్కూళ్లు, పౌ ండేషనల్ ప్లస్ స్కూళ్లు, హైస్కూళ్లు, హైస్కూళ్లు ప్లస్ తదితర పాఠశాలలపై సిఎం జగన్ బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటుగా, పేద విద్యార్థులు సృజనాత్మక, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో రాణించే దిశగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యాలయం నుంచే చిన్నారులు నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విజ్ఞానాన్ని కలిగించే దిశలో తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు.

విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు. నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో మూడు దశలుగా అమలు చేస్తామన్నారు. ఇందుకు 2022-23, 2023-24 విద్యాసంవత్సరాలను ప్రామాణికంగా తీసుకుని పూర్తి స్థాయిలో నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తామన్నారు. మొత్తంగా నూతన విద్యావిధానంలో విద్యాసంస్థల విలీనం ప్రక్రియలో 9.5లక్షల మంది విద్యార్థులకు నూతన విద్యావిధాన ప్రయోజనం నడుస్తున్న విద్యాసంవత్సరంలోనే అందుబాటులోకి వచ్చిందన్నారు.

# ధర్మరక్షణ జరగాలి

ర్వాదం చేసి స్వామివారిని చిత్రపటం ,ప్రసాదాలను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లడుతూ ముందుగా వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని, శనివారము దుర్గమ్మను దర్శించుకోని ధర్మసంస్థాపన, న్యాయ పరిరక్షణ జరగాలి. అమ్మ వారిని కోరుకున్నాను అని, ఆదివారము వరహాలక్ష్మినృసింహ స్వామివారిని దర్శించుకుని దృష్టపాలన పోవాలి అని, ప్రజలు ఇబ్బందులు తోలగాలి అని, ప్రజాసేవ చేయడానికి నాకు శక్తి ఇవ్వమని కోరుకున్నారు అని అన్నారు. చంద్రబాబునాయుడు వెంట ఎమ్మెల్యే గంటా. శ్రీనివాసరావు, మాజి మంత్రి అయ్యన్నపాత్రుడు ,శైలజానాథ్ ,కళావెంకటరావు, పతివాడ. నారాయణస్వామి, బండారు.సత్యనారాయణ, ప్రదిప్ చంద్రదేవ్, 98వార్డు కార్పోరేటర్ పి.వి. నరసింహం, విశాఖపార్లమెంటరి ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, కోరాడ. రాజుబాబు, స్థానిక నాయకులు తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణ 'హస్త'గతం

ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేస్తామని ప్రజలను మెప్పించడంలో విజయం సాధించింది. వీటిల్లో మహిళలకు ప్రతినెలా 2.500... రూ.500కే వంట గ్యాస్... ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం ముఖ్యమైనవి. రైతు భరోసా పెంపుతో పాటు... కౌలు రైతులకు భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు ప్రకటించారు. గతంలో తమకు రైతు బంధు అందేది కాదని అసంతృప్తితో ఉన్న ఈ వర్గాలను కాంగ్రెస్ ఇచ్చిన హామీ అకట్టుకుంది. దీనికి తోడు ఏకకాలంలో రూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని కీలక హామీ ఇచ్చింది. ఇక చేయూత పింఛన్లు రూ.4000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వైద్యం, గృహాజ్యోతిలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రూ.5లక్షల విలువైన విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు వంటివి యువత నుంచి సాధారణ ప్రజల వరకూ పలువురిని ఆకట్టుకొన్నాయి.

తెలంగాణ ఉద్యమానికి మూలం నీళ్లు, నిధులు, నియామకాలు, ఎంతో ప్రాముఖ్యం ఉన్న నియామకాల అంశంలో బిఆర్ఎస్ ప్రభుత్వం భారీ విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తాయి. తాము అధికారంలోకి వచ్చాక ఏడాదిలో రెండు లక్షల పోస్టులు భర్తీ చేస్తామని... గ్రూప్ 1,2,3,4 నియామక ప్రక్రియల వివరాలను తేదీలతో సహా ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికలోనే సగం విజయం దాగి ఉంటుంది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ మరిస్తే... కాంగ్రెస్ మాత్రం తూ.చ. తప్పకుండా పాటించింది. తెలంగాణలో పలువురు బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి. కానీ, వీరిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తే అంతర్గత కుమ్ములాటలకు బీజం పడుతుందని ఆ పార్టీ అధినాయకత్వం భావించింది. ఈ వ్యతిరేకతను కెసిఆర్ చరిష్మా అధిగమిస్తుందనుకొంది. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే దాదాపు 115 మంది సిట్టింగ్‌లకు టికెట్లను ఖరారు చేశారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకొంది. అన్ని రకాల సర్వేలు పరిగణలోకి తీసుకొని... పలు దశల్లో అభ్యర్థుల పేర్లను వడగొట్టి ఢిల్లీలో తుది జాబితాను ఖరారు చేయడం ఇప్పుడు ఫలితాన్ని ఇచ్చింది. రేవంత్‌రెడ్డి సహా ఎవరూ తామే ముఖ్యమంత్రి అభ్యర్థి అని చెప్పి వివాదాలకు కారణం కాలేదు. పద్ధతి ప్రకారమే నాయకుడి ఎంపిక ఉంటుందని సీనియర్లతో కూడా చెప్పించగలిగారు. ఈ పరిణామం పార్టీ ఐకమత్యాన్ని బలంగా తెలియజేసింది. ఈ క్రమంలోనే బిఆర్ఎస్‌కు బలమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ను ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో రేవంత్‌రెడ్డి విజయం సాధించారనే చెప్పాలి. ఇది తాడే పేడో తేల్చుకోవాల్సిన సమయమని.. సర్వశక్తులు ఒడ్డి పోరాడాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు సమాయత్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అడిగి... ఒప్పించగలిగారు. మొత్తంగా ఈసారి అసెంబ్లీలోకి కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ(ఐదు)పార్టీలు అడుగు పెట్టనున్నాయి.

# గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన కెసిఆర్

## కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపధర్మ సిఎంగా కొనసాగాలని సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్3:** తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్‌కు అవసరమైన మేజిక్ ఫిగర్‌ను సాధించడంతో మూడోసారి అధికారంలోకి రావాలన్న బిఆర్ఎస్ ఆశలు ఆవిరైపోయాయి. మంత్రులు కూడా బిఆర్ఎస్ ఓటమిని అంగీకరించారు. మరో వైపు ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి కెసిఆర్ రాజీనామా చేశారు. దీనికి సంబంధించి తన రాజీనామా లేఖను తన ఓస్డీతో లేఖను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపనట్లు సమాచారం.

ఆ తర్వాత తన సొంతవాహనంలో ఫామ్ హౌజ్‌కు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కెసిఆర్ రాజీనామాను గవర్నర్ ఆమోదించినప్పటికీ కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆమె సూచించినట్లు సమాచారం.

# సస్పెన్షన్ వేటు

**ఇంఛార్జి డిజిగా రవి గుప్తా బాధ్యతల స్వీకరణ**

ఇదిలావుండగా రాష్ట్ర ఇంఛార్జి డిజిపిగా విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజిగా వున్న రవి గుప్తా ఆదివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజ్ సస్పెండ్ చేయడం తెలిసిందే. ఆదివారం సాయంత్రం డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ సస్పెండ్ చేయడం సంచలనంరేపగా ఆయన స్థానంలో సీనియర్లుగా వున్న వారి పేర్లను సూచించాలని ఎన్నికలసంఘం రాష్ట్ర సర్కారును కోరింది. ఎన్నిక ల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర సర్కా రు 1990 బ్యాచ్‌కుచెందిన విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజి రవి గుప్తా, 1991 బ్యాచ్‌కు చెందిన పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి రాజీవ్ రతన్, 1992 బ్యాచ్‌కు చెందిన హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్‌ల పేర్లను సూచిస్తూ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. వీరిలో అందరికంటే సీనియర్‌గా వున్న రవిగుప్తాను నియమించాలని ఎన్నికల సంఘం సూచించడంతో ఆ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతికుమారి వెంటనే ఆదేశాలుజారీచేశారు. ఇంఛార్జి డిజిపిగా నియమిస్తూ ప్రభుత్వంనుంచి ఆదేశాలురాగానే రవిగుప్తా డిజిపి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర సర్కారు కొత్త డిజిపిని ఎంపిక చేసే వరకు రవి గుప్తా ఇంఛార్జి డిజిపిగా వుంటారు.

# 20 యేళ్ల క్రితం కూడా ఇదే జరిగింది : జైరాం రమేష్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ 20 యేళ్ల క్రితం కూడా ఇదే జరిగినట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ గుర్తుచేసుకున్నారు. అప్పట్లో కేవలం ఢిల్లీలో మాత్రమే గెలిచామని తెలిపారు. కానీ కొన్ని నెలల్లో జరిగిన 2004 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా నిలిచి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈసారి కూడా అదే జరుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు దృఢ సంకల్పంతో సన్నద్ధమవుతామని తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:03/12/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 592264
2nd Prize Rs.7000/- 61372
3rd Prize Rs.3500/-
11013 12534 15194 16991 38488
48032 64810 65059 67230 86585
4th Prize Rs.200/-
0218 2838 4345 4369 6709 7512 7703
8039 9160 9237
5th Prize Rs.100/-
1008 3487 4363 4822 4973 5186 5402
6046 6519 8806
6th Prize Rs.50/-
0062 1266 2936 4696 6008 6988 8928
0302 1697 3320 4733 6019 7036 9155
0484 1866 3432 4781 6067 7395 9361
0576 1918 3536 4905 6101 7481 9546
0620 1959 3564 5049 6108 7719 9547
0640 1992 3582 5110 6146 7773 9656
0687 2081 3606 5115 6355 7782 9769
0690 2170 3833 5480 6451 8037 9842
0854 2274 4065 5646 6550 8091 9858
0859 2317 4079 5676 6626 8156 9900
0880 2551 4213 5716 6631 8212
1000 2563 4321 5759 6657 8234
1040 2623 4324 5868 6721 8331
1095 2695 4355 5903 6908 8373
1243 2890 4489 5938 6964 8852

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 247150
2nd Prize Rs.7000/- 83730
3rd Prize Rs.3500/-
01574 15300 18775 21121 47480
48583 64280 65940 74474 92113
4th Prize Rs.200/-
0683 4084 4092 5262 6080 7648 8081
8244 9079 9749
5th Prize Rs.100/-
1438 2093 3016 3043 3288 4397 5385
7662 7929 9329
6th Prize Rs.50/-
0139 1535 3004 4807 6271 7365 8947
0140 1664 3214 4868 6298 7421 8971
0392 1692 3316 4942 6313 7457 9094
0394 1787 3382 4984 6395 7760 9135
0616 1808 3427 5053 6478 7779 9380
0619 1836 3504 5250 6573 7842 9478
0791 1970 3581 5449 6693 7900 9623
0970 1991 3651 5460 6731 7935 9631
1007 2344 3740 5789 6736 8069 9644
1056 2484 3911 5961 6954 8074 9863
1147 2574 3930 5998 7017 8130
1262 2604 4077 6011 7033 8435
1319 2819 4133 6102 7108 8465
1346 2885 4432 6204 7277 8603
1431 2952 4602 6268 7350 8766

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:03/12/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 982521
2nd Prize Rs.7000/- 90084
3rd Prize Rs.3500/-
18653 29215 44862 68150 68964
73595 80160 85217 92677 98595
4th Prize Rs.200/-
0211 0868 1713 2165 3890 3961 6235
6556 6623 7326
5th Prize Rs.100/-
0479 0841 1167 2574 3679 6671 7179
8233 8236 9478
6th Prize Rs.50/-
0163 1910 3582 4802 6358 7782 9393
0284 1919 3677 4841 6551 7875 9450
1003 1968 3706 4900 6582 7901 9632
1149 1974 3708 5007 6709 7910 9634
1175 2197 3741 5046 6724 7955 9680
1559 2524 3807 5074 6959 8015 9697
1666 2530 3812 5098 6962 8133 9761
1689 2550 3833 5171 7135 8388 9834
1709 2576 3883 5296 7219 8405 9842
1819 2626 4001 5459 7243 8940 9990
1829 2896 4107 5607 7457 8942
1830 2916 4166 5959 7555 8994
1854 3062 4321 5998 7558 9216
1906 3246 4399 6253 7723 9258
1907 3296 4701 6254 7772 9282

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 757208
2nd Prize Rs.7000/- 60534
3rd Prize Rs.3500/-
10218 27364 30733 35315 46541
57461 57844 72232 77076 81515
4th Prize Rs.200/-
0242 3037 3160 3360 5159 5858 6487
8199 8363 9411
5th Prize Rs.100/-
0810 0835 1991 2640 3171 5104 6920
7958 8228 9096
6th Prize Rs.50/-
0001 1406 2869 4620 6188 7460 8684
0022 1428 2904 4705 6225 7598 8719
0043 1613 2968 4711 6266 7765 8755
0060 1736 2988 4745 6323 7802 9329
0118 1828 3042 4867 6324 8018 9420
0388 1972 3183 4919 6350 8066 9610
0693 2015 3196 5127 6391 8143 9735
0726 2060 3241 5139 6449 8221 9771
0765 2129 3297 5149 6535 8247 9781
0800 2136 3557 5267 6553 8344 9844
1067 2609 3842 5439 6837 8382
1101 2615 4022 5539 7034 8465
1172 2618 4325 5892 7118 8617
1266 2744 4407 6152 7290 8644
1303 2780 4411 6173 7380 8654

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:03/12/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 162785
2nd Prize Rs.7000/- 57077
3rd Prize Rs.3500/-
21802 23200 40217 41945 50376
58197 58437 58792 62353 95175
4th Prize Rs.200/-
1123 2834 3487 4370 5864 7444 8040
8164 9341 9800
5th Prize Rs.100/-
0001 0159 0191 1514 3056 5531 6664
7941 9546 9869
6th Prize Rs.50/-
0014 1161 3185 5018 6522 7435 8862
0174 1218 3277 5120 6542 7526 8924
0180 1517 3282 5228 6590 7567 8994
0279 1915 3297 5388 6598 7733 9000
0505 1993 3369 5461 6718 7773 9156
0539 2048 3422 5517 6760 7857 9366
0547 2070 3443 5841 6778 8367 9450
0583 2156 3614 5926 6803 8426 9796
0826 2261 4049 5927 6882 8480 9873
1008 2629 4072 5966 6943 8499 9989
1020 2812 4208 6189 7133 8535
1033 2869 4273 6221 7184 8601
1112 2907 4365 6234 7209 8665
1118 3004 4572 6245 7338 8812
1125 3061 4942 6393 7368 8844

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 719892
2nd Prize Rs.7000/- 42197
3rd Prize Rs.3500/-
02462 29722 33275 37121 49615
53003 70516 80797 90591 93085
4th Prize Rs.200/-
0807 1820 2764 5167 5229 5761 6402
6969 7441 7716
5th Prize Rs.100/-
1849 1986 3877 5088 5097 5403 6608
7667 8698 8905
6th Prize Rs.50/-
0287 1776 3203 4497 6352 8490 9354
0373 1874 3294 4533 6363 8645 9431
0494 2035 3344 4668 6466 8820 9483
0499 2161 3456 4855 7333 8890 9533
0746 2221 3658 5193 7347 8937 9653
1180 2406 3669 5289 7567 8969 9744
1322 2427 3809 5392 7603 8973 9755
1333 2458 4046 5409 7757 8976 9897
1398 2521 4069 5498 7772 9019 9906
1406 2531 4073 5508 7803 9037 9938
1425 2546 4183 5539 7924 9100
1474 2684 4243 5645 7932 9115
1486 3095 4356 5978 8174 9155
1488 3119 4445 6109 8415 9239
1613 3145 4462 6168 8445 9243

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:03/12/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 428677
2nd Prize Rs.7000/- 38058
3rd Prize Rs.3500/-
01438 32364 55985 66463 76037
76488 77165 80459 91149 95266
4th Prize Rs.200/-
0242 0263 1139 1710 2873 4755 4906
6442 6858 8907
5th Prize Rs.100/-
2720 3487 3997 5188 6594 7511 7670
7933 8849 9476
6th Prize Rs.50/-
0033 1976 3620 5485 6730 7829 9258
0060 2242 3664 5627 6842 7830 9263
0110 2581 3716 5670 6854 8074 9317
0320 2627 4181 5732 6952 8155 9530
0811 2722 4610 5850 6959 8490 9592
0922 2771 4686 5872 7000 8517 9654
0959 2820 4697 6035 7144 8671 9730
1148 2848 4727 6102 7158 8683 9785
1152 2872 4928 6172 7446 8687 9897
1316 2925 4954 6180 7535 8711 9988
1416 3237 5128 6306 7563 8767
1602 3258 5155 6356 7596 8825
1615 3338 5191 6401 7739 9054
1764 3394 5354 6422 7794 9110
1814 3444 5408 6541 7820 9174

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 657935
2nd Prize Rs.7000/- 31354
3rd Prize Rs.3500/-
03954 10470 13244 24842 42902
53677 73905 84709 85194 98936
4th Prize Rs.200/-
0888 3878 5288 7204 7647 8012 8075
8571 9135 9911
5th Prize Rs.100/-
0929 1931 4133 5634 6113 7573 7698
8747 9001 9085
6th Prize Rs.50/-
0039 1464 3075 5160 6372 7710 8890
0048 1491 3232 5175 6456 7716 8914
0069 1528 3272 5180 6460 7752 9073
0073 1718 3630 5223 6838 7775 9196
0138 1822 3672 5426 6880 7846 9553
0266 1830 3675 5452 6883 7905 9568
0432 1893 3741 5466 6987 7997 9606
0479 2058 3910 5604 7045 8047 9625
0512 2115 3937 5964 7131 8185 9836
0586 2299 3992 5971 7133 8233 9962
0605 2730 4385 6153 7356 8293
0819 2749 4545 6207 7385 8335
1155 2919 4552 6219 7437 8407
1176 2967 4855 6253 7674 8533
1245 3026 5067 6344 7706 8634

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:03/12/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 364703
2nd Prize Rs.7000/- 55950
3rd Prize Rs.3500/-
02587 30411 67968 71418 71959
76517 77273 90259 92776 94973
4th Prize Rs.200/-
1742 1945 3006 4052 6533 6550 7792
8835 8888 9361
5th Prize Rs.100/-
0242 1365 2352 3418 4133 6357 6433
6470 8354 9996
6th Prize Rs.50/-
0073 1741 3610 5459 6729 7960 9302
0205 1892 3622 5480 6868 8021 9488
0394 1906 3632 5517 6984 8054 9553
0401 2126 3732 5521 7087 8335 9581
0493 2147 3785 5570 7134 8506 9624
0707 2149 4537 5576 7151 8536 9682
0842 2359 4652 5590 7462 8570 9924
1064 2475 4663 5806 7513 8654 9952
1079 2535 4682 5934 7661 8844 9973
1219 2545 4716 6199 7669 8865 9990
1287 2605 4788 6299 7701 8894
1458 2936 4867 6363 7730 9063
1523 3101 4964 6424 7762 9085
1575 3212 5010 6572 7766 9233
1694 3216 5215 6618 7934 9237

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 878449
2nd Prize Rs.7000/- 85709
3rd Prize Rs.3500/-
10586 13811 18029 24632 61820
63565 73278 80583 87326 97915
4th Prize Rs.200/-
0622 1381 2957 4091 4107 4125 4966
7113 8180 9235
5th Prize Rs.100/-
0018 0371 1207 1526 1544 3158 3529
5704 5707 7980
6th Prize Rs.50/-
0240 1262 2699 4288 5749 7064 8272
0370 1338 2827 4380 5832 7128 8367
0401 1339 2886 4426 5848 7206 8371
0500 1562 2959 4439 5940 7286 8443
0595 1577 3045 4602 6105 7287 8972
0690 1657 3324 4607 6261 7295 9503
0779 1663 3362 4681 6303 7381 9822
0862 1880 3404 4941 6432 7400 9826
0938 1947 3643 5096 6600 7598 9959
0972 2276 3680 5488 6707 7680 9980
1014 2355 3729 5489 6732 7701
1170 2387 3755 5529 6797 7794
1187 2444 4033 5537 6928 7821
1206 2506 4034 5632 6947 7931
1254 2689 4280 5681 7017 8164

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:03/12/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 735317
2nd Prize Rs.7000/- 68686
3rd Prize Rs.3500/-
13942 24606 35879 46644 57426
68114 79676 81266 92245 93418
4th Prize Rs.200/-
1086 1233 1903 2024 3931 6809 7430
8136 9084 9259
5th Prize Rs.100/-
0065 0700 2240 5933 5973 6166 7046
7387 8491 9950
6th Prize Rs.50/-
0142 1590 2989 4261 5532 7009 8700
0154 1846 2993 4285 5556 7131 8843
0179 2038 2997 4367 5595 7235 9109
0252 2047 3087 4410 5732 7301 9187
0317 2050 3128 4447 5811 7361 9303
0349 2065 3207 4523 5900 7446 9435
0401 2155 3221 4684 5909 7482 9511
0570 2282 3249 4815 6097 7558 9542
0592 2394 3435 4833 6253 7745 9750
0656 2481 3541 4870 6256 7908 9755
0677 2557 3672 4949 6316 7916
0871 2743 3830 5047 6756 7967
1115 2810 3871 5098 6876 8314
1221 2887 4043 5118 6987 8668
1510 2958 4129 5390 6991 8695

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 178246
2nd Prize Rs.7000/- 91243
3rd Prize Rs.3500/-
12243 23566 34336 45413 45882
56480 67652 78677 89885 91904
4th Prize Rs.200/-
0500 0586 2981 3572 3842 4023 4937
8039 9612 9652
5th Prize Rs.100/-
0309 2019 2650 2697 3765 5679 6179
7308 8001 8812
6th Prize Rs.50/-
0019 2772 4562 5785 6900 7648 9025
0060 2898 4612 5967 6935 7767 9036
0296 2949 4641 5977 6981 7969 9100
0396 3001 4671 6007 7034 7990 9346
0405 3056 4719 6068 7078 8238 9511
0474 3235 4921 6114 7123 8250 9582
0492 3439 5007 6126 7170 8271 9621
0604 3531 5238 6162 7231 8348 9803
0605 3661 5292 6168 7313 8553 9833
0837 4316 5294 6209 7415 8634 9900
1471 4343 5313 6261 7481 8667
1739 4365 5487 6323 7505 8712
1897 4377 5488 6451 7531 8811
2078 4443 5540 6688 7610 8856
2103 4557 5546 6710 7636 8934

# యేళ్లుగా సాగుతున్న 'పరంపర' సంప్రదాయానికే కట్టుబడిన రాజస్థాన్!

**జైపూర్, డిసెంబర్ 3:** రాజస్థాన్ ఎన్నికల పరంగా సాగుతున్న సంప్రదాయాన్ని మార్చి చరిత్ర తిరగరాయాలనుకున్న కాంగ్రెస్ మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో బిజెపి అనూహ్యంగా ఆధిక్యం చూపింది. కాంగ్రెస్ నమ్ముకున్న గ్యారంటీ హామీ గేమ్ కంటే బిజెపి స్ట్రాటజీనే గెలిచిందన్నట్లుగా ఓట్ల ఆధిక్యం చూపిస్తోంది. రాజస్థాన్ కాంగ్రెస్ సాగించిన పాలనపై విమర్శలు కురిపిస్తూ అవి ప్రజల్లోకి వెళ్లే దిశగా చేసిన ప్రచార స్ట్రాటజీ ఫలించింది. ఈ ఎన్నికల్లో మహిళల అంశమే కీలక పాత్ర పోషించిందని అన్నారు ముఖ్యమంత్రి అభ్యర్థి దియా కుమారి. బిజెపి రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మహిళలకే పెద్ద పీట వేస్తూ లడో ప్రోత్సాహన్ యోజన కింద ఆడపిల్ల పుట్టినప్పుడు రూ.2 లక్షల పొదుపు బాండ్, లక్షపతి దీదీ పథకం కింద దాదాపు ఆరు లక్షల మంది గ్రామీణ మహిళలకు నైపుణ్య శిక్షణ, 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతిభావంతులైన బాలికలకు స్కూటర్లు, కేజి నుంచి ఉచిత విద్య కల్పిస్తామని కూడా బిజెపి వాగ్ధానం చేసిన సంగతి తెలిసిందే. ఇక బిజెపి నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు అధిష్టానం నిర్ణయానికే వదిలేశామని చెప్పారు. కాగా, రాజస్తాన్‌లో మూడు దశాబ్దాలుగా ఒకసారి కాంగ్రెస్ మరోసారి బిజెపి అంటూనే సాగినప్పటికీ 2018లో ఏ పార్టీకి మెజారిటీ రాకుండా ఆశ్చర్యపరిచింది. దాదాపు 200 మంది సభ్యులుండే సభలో 101 మందికి ఒక్కటి తక్కువ ఉన్న కాంగ్రెస్, మాయావతి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుంది : రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై ఆయన స్పందించారు. ప్రజల ఆదేశాన్ని వినయంగా అంగీకరించాం. సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుంది అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన తెలంగాణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజా తెలంగాణ చేసా _మన్న హామీనితప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. కాగా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో బిజెపి విసయం సాధించింది. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో అధికారాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. అయితే తెలంగాణలో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మిజోరంలో సోమవారం ఓట్ల లెక్కింపు జరగనున్నది.

# మరో 12గంటల్లో తుపానుగా మారనున్న వాయుగుండం..

## ఆ జిల్లాల్లో అతి భారీ వర్షాల హెచ్చరిక

### కంట్రోల్ రూమ్ నెం.ను 1070, 112, 18004250101

**విశాఖపట్నం, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ఐఎండీ అంచనాల ప్రకారం నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయిగుండం పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తూ ఇవాళ తుఫానుగా బలపడనుందిని అంచనా ఇది రేపటికి తెల్లవారుజామునకు దక్షిణ కోస్తా ఉత్తర తమిళనాడు తీరాలకు చురుకుంటుందని ఆ తర్వాత దక్షిణకోస్తా తీరానికి సమాంతరంగా పయనిస్తూ మంగళవారం మధ్యాహ్నము నెల్లూరు మచిలీపట్నం, మధ్య తీరం దాటే అవకాశం ఉంది దీని ప్రభావంతో ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. రేపు దక్షిణ కోస్తాలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం పడే ఉందన్నారు. సోమ, మంగళ వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి తీవ్రభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. రాయలసీమ లో మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలకు పడతా యన్నారు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల సంస్థ వెల్లడించింది ఇవాళ తీరం వెంబడి గంటకు 55-75కిమీ రేపు సాయంత్రం నుంచి గంటకు 80-100కిమీ వేగంతో గాలులు వీస్తాయన్నారు. మత్స్యకారులు బుధవారం వరకు వేటకు వెళ్ళరాదన్నారు. రైతులు వ్యవసాయపనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**రాగల 4రోజుల వాతావరణ సమాచారం:**

ఆదివారం వాతావరణ నివేదిక శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం విశాఖ అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణా, నెల్లూరు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామ రాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో చాలాచోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది అని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 04-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
సప్తమి రా.9.59, మఖ రా.12.35
వ.రా.11.05-12.53,
దు.మ.12.19-1.04, 2) మ.2.33-3.16
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** క్రమశిక్షణ లేని అత్యంత సన్నిహితుల వల్ల ఇబ్బందులు వస్తాయి. రహస్య ఋణం చేస్తారు.

**వృషభం :** మనో నిగ్రహంతో, కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెట్టగలుగుతారు.

**మిథునం :** మోకాళ్ళ నొప్పులు, వెన్నునొప్పి మొదలైన కీళ్ళ రోగాలు ఇబ్బంది పెట్టవచ్చు.

**కర్కాటకం :** ఆధ్యాత్మికంగాను, వ్యాపార పరంగాను మనసుకు తోచినట్లు చేస్తారు. ధనలాభం,

**సింహం :** ప్రతి విషయానికీ ఆందోళన పడడం, భయపడడం మానుకుంటారు. వస్త్రలాభం,

**కన్య :** అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు ముడి పడతాయి. దైవదర్శనం.

**తుల :** విదేశీ సంబంధిత విషయ వ్యవహారాలు రెండవ ప్రయత్నంలో ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** సంతాన పురోగతికి మీరు చేసే కృషి సక్రమమైన ఫలితాలనిస్తుంది. వాహన యోగం.

**ధనుస్సు :** ఆర్థికంగా పెట్టుబడి పెట్టి లాభాలు గడించడానికి మంచి అవకాశం వస్తుంది. ధనలాభం.

**మకరం :** రాజకీయ రంగంలో మీ ద్వారా సహాయం పొందిన వారు, కీలక సమయంలో తప్పుకుంటారు.

**కుంభం :** కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా పొదుపు చేస్తారు. ఆర్థిక పురోగతిని సాధిస్తారు.

**మీనం :** జీవితంలో నెరవేరవనుకున్న కొన్ని ముఖ్యకార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీకాళహస్తిలో భారీ వర్షం

## కాళంగి రిజర్వాయర్ గేట్లు ఎత్తివేత

## గోడకూలి చిన్నారి మృతి



కాళంగి రిజర్వాయర్ గేట్లు నీటి విడుదల, గోడకూలి మృతిచెందిన చిన్నారి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తుఫాను ప్రభావంతో గత వారం రోజులుగా రోజులుగా కురుస్తున్న వర్షానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లపై నీటిప్రవాహం కనపడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం తొట్టంబేడు మండలంలో 176.0 ఉండగా శ్రీకాళహస్తి మండలంలో డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం 174.0 మి.మీ ఉండగా వర్షపాతం నమోదు కాలేదు. అయితే శనివారం సాయంత్రం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భారీ వర్షం కురవడంతో శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు 128.6 మి.మీ, తొట్టంబేడు మండలంలో 121.4మి.మీ వర్షపాతం నమోదైంది. మండలంలో మధ్యాహ్నం 2గంటల వరకు 39.6 మి.మీ వర్షపాతం నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు స్వర్ణమ్మకు నీరు నెమ్మదిగా చేరుతోంది. మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో అందరు అప్రమత్తం అవు తున్నారు. వర్షాలు ఎక్కువైతే ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో మునిగిపోవడంతో పాటు తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి. ఇక అన్నదాతల వేసిన వరినాట్లు, మరోవైపు వరినార్లు నీట మునిగిపోయాయి. ఇప్పటికే అన్నదాతలు వేసిన వరినాట్లకు తెల్లతెగుళ్ళు సోకడంతో తీవ్రంగా నష్టపోయారు. ఇక పలు గ్రామాల్లో అన్నదాతలు వేసిన వరినార్లు, పైర్లు నీటితో నిండిపోయాయి. ఇక దళితవాడల్లో రోడ్లు బురదమయంగా మారడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు.

కాళంగి రిజర్వాయర్ ఆరు గేట్లు ఎత్తివేత..

తిరుపతి జిల్లా కెవిబిపురం మండలంలోని కాళంగి రిజర్వాయర్‌లో నీటిమట్టం పెరుగుతుండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా రిజర్వాయర్‌కి చెందిన మినీ గేట్లులో ఆరు గేట్లు ఐదు అడుగుల ఎత్తున ఎత్తి దిగువకు 4200క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.కాళంగి రిజర్వాయర్ 0.24టిఎంసిలు నిండగా ప్రస్తుతం 0.130టిఎంసిలు కెపాసిటీ ఉంది. ఏర్పేడు మండలంలో గోడకూలి చిన్నారి మృతి.. తుఫాను ప్రభావం నేపథ్యంలో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు దళితవాడల్లో పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్న ఇండ్లు పూర్తిగా నానిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కూలిపనిచేసుకుని పొట్టనింపుకునేవారికి రెక్కాడితే కాని డొక్కాని జీవనాలు గడుపుతున్నారు. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని చిందేపల్లి ఎస్టీ కాలనీలో నివాసం ఉంటునన శ్రీను, కావేరి దంపతులుకు ముగ్గురు పిల్లలు. వీరిలో యశ్వంత్(4) ఇంటిలో ఆడుకుంటుండగా వారు నివాసం ఉంటున్న పూరిగుడిసె వర్షాలకు నానిపోయి గోడ కూలి చిన్నారిపై మట్టిపెళ్ళలు పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు. తల్లిదండ్రులు, బంధువులు మట్టిపెళ్ళలు తొలగించి చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్ళేలోపు మృతిచెందాడు. చిన్నారి తలపై బలమైన గాయకం కావడం వల్లే మృతిచెందినట్లు తెలిసింది. చిందేపల్లి ఎస్టీకాలనీలో సుమారు 14 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిరావాల్సిందిగా రెవెన్యూ అధికారులు, సర్పంచ్ పెంచలయ్య తెలిపినా వారు రాకపోవడంతోనే ప్రమాదం జరిగిందని తెలిపారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ సంబరాలు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో ఏపీలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవాలు జరిపారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మిఠాయిలు పంచారు. ఈ విజయం రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల విజయంగా పీసీసీ నేతలు అభివర్ణించారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు ఈ విజయంలో ఏపీలో కాంగ్రెస్ క్యాడరుకు మంచి ఉత్సహన్నిస్తుంది.ఎన్నికల నాటికి తమ పార్టీ నిర్ణయాత్మకంగా రూపొందుతుందన్నారు.నార్త్‌లోని మూడు రాష్ట్రాల్లోను అన్ని ప్రలోభాలను,కుట్రలను.అవకతవకలను తట్టుకుని తమ పార్టీ మంచి ఫలితాలు సాధించిందన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజలకు అందించిన విజయం సోనియాగాంధీ పుట్టిన రోజు కానుకగానే వారు అభివర్ణించారు. శ్రీకాకుళం, విశాఖ,మచిలీపట్టణం,.గుంటూరునగరాల్లో పట్టణాల్లో కాంగ్రెస్ సంబరాలు జరిపింది.

# ప్రధాని మోడీ అభివృద్ధికి ఎన్నికల ఫలితాలు నిదర్శనం

**తిరుపతి,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథం ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలు బిజెపిని గెలిపించాయని తిరుపతిలో బిజెపి నాయకులు విశ్వాసం వెలిబుచ్చారు.

మూడురాష్ట్రాల్లో ప్రజలు మోదీపై విశ్వాసంతో బిజెపికి పట్టం కట్టారని ఆయన పాలనకు సంపూర్ణమద్ధతు తెలియ జేస్తు న్నారని, రానున్న సాధారణ ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో బిజెపి అఖండవిజయం సాధిస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## వైభవోత్సవమండపంలో వేడుకగా కార్తీక స్నపనతిరుమంజనం



**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో పవిత్రమైన కార్తీకమాసంలో వనభోజనాలు పురస్కరించుకుని ఆదివారం ఉదయం వైభవోత్సవమండపంలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పకు స్నపనతిరుమంజనం జరిపించారు. ఆలయానికి సమీపంలోని ఈ మండపం వద్దకు ఉదయం ఆలయంనుండి ఉభయదేవేరులతో మలయప్పస్వామిని ఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ తీసుకువచ్చారు. అక్కడ వేదికపై వేంచేపుచేసి ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాల నడుమ...పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతో కలగలిపిన సుగంధద్రవ్యాలతో స్నపనం నిర్వహించారు. స్వామివారిని స్పృశించే అవకాశం చందనం, పూలమాలలకు దక్కింది. టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేస్తుండగా ఆలయ అర్చకులు స్నపనతిరుమంజనం జరిపించారు. సాధారణంగా కార్తీకమాస వనభోజనాలు పార్వేటమండపంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండటంతో వైభవోత్సవమండపంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ పేష్కార్ శ్రీహరి,పోటు పేష్కార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి



**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామి వారిని ప్రార్థించినట్లుసినీనటుడు వేణు, దర్శకుడు సురేంద్రరెడ్డి, తెలంగాణా ఎమ్మెల్యే అభ్యర్థి సుభాష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం వీళ్ళు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేద పండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 'బంగారం మాయం'పై కొనసాగుతున్న దర్యాప్తు

## ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్‌కుమార్

**శ్రీకాకుళం, డిసెంబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా ఎస్‌బిఐ గార శాఖలో కుదువ పెట్టిన బంగారం మాయమైన సంఘటనపై ఎస్‌బిఐ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు విశాఖపట్నంలోని ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేసూ_ వివరణ ఇచ్చారు. ఈ సంఘటనపై లోతుగా దర్యాప్తు జరుగుతోందని,దీనికి సంబంధించి ఇప్పటికే ఖాతాదారులకు సరైన సమాచారం ఇచ్చామని ఆయన తెలిపారు. ఖాతాదారుల ప్రయోజనాలను బ్యాంకు చూసుకుంటుందని, ఖాతాదారులు ఇబ్బంది పడకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.మాయమైన 86 బ్యాగులలో ఇప్పటికే 26 బ్యాగులు రికవరీ అయ్యాయని, వాటిలోని వస్తువులన్నీ సక్రమంగానే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. మిగిలిన బ్యాగుల రికవరీ ప్రక్రియ కూడా సరైన సమయంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ 60 బ్యాగులు మినహా గార శాఖలో తాకట్టు పెట్టిన మిగిలిన బంగారమంతా సురక్షితంగా ఉందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. బంగారు రుణాలు తిరిగి చెల్లించే వారందరికీ వారి వస్తువులను డెలివరీ చేస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఏ కష్టమరుకూ నష్టం జరగదని స్పష్టం చేశారు.

# కీలక పదవులు రెడ్లకు - విలువ లేని పదవులు బిసీలకా?

## డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా బిసి సెల్ కార్యదర్శిగంగాధరరావు



అంబాజీపేటలో టీడీపీ రూపొందించిన బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న బీసీ నాయకులు

**అంబాజీపేట,డిసెంబరు 3, ప్రభాతవార్త** బీసీలకు పార్టీలోనూ.ప్రభుత్వంలోనూ అగ్రబాగం కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం,బీసీలను వర్గాల వారీగా విడదీసి కుర్చీలు,విలువలు లేని పదవులు కేటాయించి,ప్రాధాన్యత కలిగిన కీలక పదవులు రెడ్లకు కేటాయించి బీసీల వెన్ను విరుస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు బీసీలు సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బొంతు గంగాధరరావు, శట్టిబలిజ సాధికార జిల్లా కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణలు అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాయాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ రూపొందించిన బుక్‌లెట్‌ను ఆదివారం విడుదల చేసారు.అంబాజీపేటలో వెంకట్రాజు ఆయిల్ మిల్ ఆవరణలో నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అద్యక్షులు మట్టపర్తి రాజేశ్వరరావు అద్యక్షతన నియోజకవర్గ స్థాయి బీసీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 2019లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం టీడీపీకి చందిన బీసీ నాయకులపై అక్రమ కేసులు పట్టి వేధించడమే కాకుండా, ఆస్తులను ద్వంసం చేసి బీసీలను అణగద్రొక్కాలని చూసిందని ఆరపించారు.బీసీ కులాలలో విబిన్న కుల వృత్తులు, చేతి వృత్తుల పనివారు ఉన్నారని,తెలుగుదేశం ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లను, కార్పోరేషన్‌ల ద్వారా ఆర్థిక బరోసాను అందించేదని, వైసీపీ ప్రభుత్వంలో కుల వృత్తులను నీరుగార్చి,కార్పొరేషన్‌లను లటకెక్కించిందని విమర్శించారు.రాష్ట్ర రాజకీయాలలో బీసీల ఉనికి లేకుండా చేయాలని వైసీపీ ప్రయత్నిస్తోందని,దీనిలో బాగంగా బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24కు తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులను దూరం చేసిందన్నారు.రూ.75,760 కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించి, ఆదరణ లాంటి 30 సంక్షేమ పథకాలను బీసీకు దూరం చేసిందన్నారు.రాజకీయంగా,వ్యక్తిగతంగా బీసీలకు అణగద్రొక్కుతున్న వైసీపీని రాబోయే ఎన్నికల్లో సాగనంపేందుకు బీసీలు సిద్ధం కావాలని,టీడీపీ, జనసేన పార్టీలు ఉమ్మడిగా ఏర్పాటు చేసే ప్రభుత్వం బీసీలు కీలకం కావాలని పిలుపునిచ్చారు.

ఆ కార్యక్రమంలో గూడాల ఫణి, సంసాని పద్దిరాజు,పెంద్ర రమేష్,పితాని కేశవ,కేతా అర్జునరావు, కాగితాపల్లి సాయిబాబు, దైవపు నందయ్య,దొమ్మేటి రామారావు,అందే సుబ్రహ్మణ్యం, శేరు శ్రీను,మట్టపర్తి రామకృష్ణ, యనమదల రాజబాబు, యడ్లపల్లి తుక్కియ్య, ఉప్పలగుప్తం సురేష్,మట్టపర్తి అచ్చుత్,యాగన రాము,మట్టపర్తి శ్రీనివాస్,మట్టా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తడపై మిచౌంగ్ తుపాను భీభత్సం

**తడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా తడ ప్రాంతంలో మిచౌంగ్ తుపాను ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. పులికాట్ సరస్సు తీరప్రాంత గ్రామాలు ఎక్కువగా ఉన్న కారణంగా మండలంలో వరద ముంచుకొస్తోంది. గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాలతో పాటు ఆదివారం తుపాను గాలులు వీచడం వల్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పారిశ్రామికవాడల చుట్టుపక్కల జలంతో పంట పొలాలు నిండి కనిపిస్తున్నాయి. దీనికితోడు పలు పల్లె రోడ్లు ధ్వంసం కావడంతో సహాయ కార్యక్రమాల కోసం వెళ్లే సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఇక్కడి ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తడ మండలంలోని తీరప్రాంతాల పరిస్థితిని తెలుసుకుంటున్నారు. అధికారులు కూడా ఏమాత్రం ఏమరపాటు లేకుండా పల్లె జనాలను సచివాలయ సిబ్బంది ద్వారా అప్రమత్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పులికాట్ జాలర్ల కుప్పాలు ఇప్పటికే వర్షంతో తడిసిముద్దయ్యాయి. పులికాట్‌లో వేట వద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో మత్స్యకారులంతా ఇళ్ల వద్దనే ఉంటున్నారు. ఇరకం, వేనాడు దీవులలో తుపాను నష్టం ఎదుర్కొనేందుకు అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. పులికాట్‌లో పడవ ప్రయాణాలు కూడా మరో మూడురోజుల పాటు వద్దని అధికారులు తేల్చిచెప్పారు.



# దుర్గమ్మ ఆలయంలో సూర్యారాధన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 3, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ సతీ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ సహస్ర లింగార్చనను ఆదివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తూతిణ్ణమయ ప్స్తూలితో ఆల్ఫుతులన చే ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు. ఆదివారం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో అర్చకులు సూర్యారాధనను నిర్వహించారు. ఆదిత్య హృదయం, అరుణ పారాయణలు పఠిస్తూ సూర్యనమస్కారాలు చేశారు. పూజల అనంతరం స్వామివారికి ధూప, దీప నివేదనలను సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.



# కాంగ్రెస్‌పార్టీ ప్రజల విశ్వాసాన్ని చూరగొంది

## దొరలపాలనకు మంగళంపాడారు

**తిరుపతి,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టి ప్రజాపాలన సాగించేందుకు అవకాశం ఇచ్చారని, దొరలపాలనకు మంగళం పాడారని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణా ఎన్నికల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి చాంపియన్‌లుగా నిలిచి నాయకులను, కార్యకర్తలను ఒకేతాటిపైకి తీసుకవచ్చి కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించడం శుభపరిణామమన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్న నమ్మకంతో తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అభినందనలు తెలిపారు. అధికారం అశాశ్వతమని, ప్రజలకు అందుబాటులో ఉండి చేసే మంచిపనులు శాశ్వతమని నిరూపణఅయిందన్నారు.

# కురుస్తున్న వర్షం - శివభక్తుల తిప్పలు

## - భారీ వర్షంలోను రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త** భక్తిశ్రద్దలతో భోళాశంకరుని దర్శనానికి వస్తే ఇక్కడ వర్షాలేమిటని భక్తులు వాపోతున్నారు. మిచెంగ్ తుఫానుతో ముసార పట్టుకుంది.అయినా లెక్క చేయక భక్తులు తరలి వస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తులు ఓ మోస్తరుగా ఉన్నారు.ఇటు తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. రోజులతో సంబంధం లేకుండా తండోపతండాలుగా భక్తులు కదలి వస్తున్నారు.ఆలయంలోని పలు చోట్ల పైకప్పు లీకేజి అవుతుండటంతో భక్తులు జారుతున్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నప్పటికి చినుకు పడితే జారుతుంది. రాహుకేతు దోష నివారణ పూజల్ని మృత్యుంజయ ఆలయం వద్ద పాతాళగంగ ఎదురుగా నిర్వహిస్తున్నారు.అక్కడ ప్రతి స్థంభం మీద నుంచి నీరు కారుతుంది.దాంతో ఆ స్థంభాలకు ఆనుకునే భక్తుల దుస్తులు తడిపి ముద్దయ్యాయి.ఇక ఆలయంలో ఎక్కడ కాలుమోపిన జారుడు బండలా జారుతుంది.ఆలయంలో ఎక్కడ బడితే అక్కడ ఫైబర్ పందిళ్ళు వేయించారు.కానీ వాటి వల్ల వర్షాకాలం భక్తులకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చుటం లేదు. వర్షపు నీరు కారుతుండటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆలయంలోని అమ్మవారి ఆలయం వద్ద పై నుంచి వర్షపునీరు కురవడంతో పాటు, పలు చోట్ల వర్షపునీరు వస్తుండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

**పరిశీలనలు,ప్రతిపాదనలే తప్ప...**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో లీకేజీలకు సంబంధించి ఏ పార్టీ అధికారంలో ఉన్నా పరిశీలనలు, ప్రతిపాదనలు తప్ప ఆచరణకు నోచుకోవటం లేదు. ప్రస్తుత పాలకులు లీకేజిల అరెస్టుకు సంబంధించి ఐఐటి నిపుణులను రంగంలో దించారు. అయితే వారు గతంలో కప్పు వేసిన శ్లాబు తీసివేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిపై పాలకులు అందోళన చెందుతున్నారు. ఓవైపు చైర్మెన్,మరోవైపు శాసనసభ్యుడు, ఇంకొక వైపు తిరుపతి పార్లమెంటు సభ్యులు లీకేజిల అరెస్టుకు సతమతమౌతున్నారు. కానీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది.




ఆలయంలో గోడలపై వర్షపునీరు

**ఇంజనీరింగ్ విభాగం చొరవ అవసరం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ విభాగం పని తీరు సర్వత్రా విమర్శలకు అవకాశం కల్గిస్తుంది. గత కొంత కాలంగా ఆలయ పై భాగం మరమ్మత్తులకు సంబంధించి పరిశీలనలకే పరిమితం అవుతుంది. ప్రతి సారి మరమ్మత్తుల పేరుతో లక్షలకు లక్షలు వెచ్చిస్తున్నారు కానీ సమస్య పరిష్కారం కావటం లేదు ఆలయం పై భాగాగం నుంచి నీరు కారుతుంది. వర్షాకాలం ఆలయంలో అడుగుపెట్టె పరిస్థితి లేదు.ఎక్కడ బడితే అక్కడ జారుడు బండలా మారింది. ఈ ఆలయ మరమ్మత్తులకు సంబంధించి వేల సంవత్సరాల నాటి పైభాగాన్ని కొంత తొలగించి ప్లాస్టింగ్ చేయటానికి సాహసించారు. ఒక సారి హైదరాబాదు మరో సారి.బెంగుళూరు నుంచి నిపుణుల్ని రప్పించి మరమ్మత్తులు చేపట్టారు. ప్రయోగాత్మకంగా కొంత భాగాన్ని మరమ్మత్తులు చేశారు. ఇది విజయవంతం అయ్యిందని ఇంజనీరింగ్ విభాగం ప్రకటించారు. ఆర్థిక సంస్కరణలతో ఆలయ ఆదాయాల్ని గణనీయంగా పెంచుతున్నా కోట్ల రూపాయలు డిపాజిట్లు చేస్తున్నా పనుల నిర్వహణకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగం చొరవ చూపక పోవటంతో చిన్నపాటి వర్షం వచ్చినా భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**భక్తుల ఇక్కట్టును పరిగణలోకి తీసుకోవాలి:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వస్తున్న భక్తులకు సదుపాయాల కల్పనలో అధికారులు చొరవ చూపాల్సి ఉంది.ఇప్పటికే పలు సదుపాయాల్ని కల్పించిన దేవస్థానం అధికారులు బస, లగేజిల్ని భద్రపరచు అంశాల్ని పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది.సమాచార కేంద్రం వద్ద దిగిన భక్తుల లగేజి భద్రపరచుకొనుటకు అవకాశం ఉంది కానీ స్థపద మండపం నుంచి వచ్చిన భక్తుల లగేజిని ఎక్కడ భద్రపరచుకోవాలనే మీమాంశలో తల్లడిల్లుతున్నారు. దక్షిణ గోపురం వద్ద చెప్పులు వదలిని భక్తులు మళ్ళీ ఉంటాయనే నమ్మకం లేకుండా ఉన్నారు.వర్షాకాలం భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.

**బంగారు వాహనాలకు రక్షణ కరువు:**

ఇటీవల కురుస్తున్నా వర్షాలతో భక్తులు ఎంతో భక్తిశ్రద్దలతో తయారు చేయించిన బంగారు ఉత్సవ వాహనాలకు ఇబ్బంది కల్గుతుంది. ఇక్కడి అధికారులు వాటినిఎలాంటి రక్షణ లేకుండా వదలిపెట్టారు. అయితే వర్షాలతో తడుస్తుండటంతో గమనించిన ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి పరిశీలించారు. వాహనాలకు ముసుగులు తగిలించారు. కానీ అది కూడా ప్రయోజనం లేనట్లు ఉంది. భారీ వర్షంలోను శివయ్య భక్తులు దర్శనానికి తరలివచ్చారు. దీంతో సుమారు 3655మంది రాహుకేతు పూజలు చేసుకున్నట్లు ఆలయాధికారులు ప్రకటించారు.

# రైల్వే సివిల్, నిర్మాణ విభాగాలకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో రైల్వే శాఖ గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత గడువులో పూర్తి చేసిన వివిధ భారీ ప్రాజెక్టులకు గుర్తింపుగా జాతీయ స్థాయిలో దక్షిణ మధ్య రైల్వే రెండు కీలక విభాగాలకు ఉత్తమ జాతీయ ఉత్తమ ప్రతిభ పురస్కారాలను కైవసం చేసుకుంది. న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 15న, జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే శాఖ మ ంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే శాఖ సహాయ మంత్రులు రావుసాహెబ్ దాన్వే, దర్శన జర్దోష్‌లు వీటిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణకుమార్ జైన్, ప్రిన్సిపాల్ చీఫ్ ఇంజినీర్ కె.రామకృష్ణ, నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారి నీరజ్ అగర్వాల్‌లకు అందజేస్తారు. సివిల్ ఇంజినీరింగ్ షీల్డ్ రంగంలో (దక్షిణ మధ్య రైల్వే, ఉత్తర రైల్వేతో సంయుక్తంగా రెండు ఆల్ ఇండియా పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను కైవసం చేసుకున్నందున 50:50 నిష్పత్తి ప్రాతిపదికన ఈ షీల్డును ఈ రెండు జోన్‌లు పంచుకోవాల్సి ఉ ంటుంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే కీలకమైన రెండు విభాగాలలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచి ఈ పురస్కారాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జీఎం జైన్ మాట్లాడుతూ.. ఈ పురస్కారాలు తమ తమ సిబ్బందికి వృత్తిపట్ల గల నిబద్ధతను, బాధ్యతలను పెంచామని చెబుతూ ఆయన తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీటిని పొందడంలో నిబద్ధతతో, చిత్తశుద్ధితో అహర్నిశలు శ్రమించిన, అధికారులు, సిబ్బంది, కార్మిక వర్గాన్ని ఆయన అభినందించారు. జోన్ వ్యాప్తంగా పనితీరును మరింతగా పెంపొందించేందుకు మరింత బాధ్యతగా, నిబద్ధత సేవలు అందించాలని ఆయన సిబ్బందిని కోరారు. బృందానికి సూచించారు. సివిల్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ షీల్డ్‌ను దక్షిణ మ ధ్య రైల్వే జోన్ మాత్రమే కైవసం చేసుకుంది. తమ జోన్ రైల్వే నెట్‌వర్క్‌కు అదనంగా మౌలిక సదుపాయాలకు అధిక ప్రాముఖ్యత నిచ్చిందని వాస్తవానికి, గత ఆర్థిక సంవత్సరంలో తమ జోన్ 2022–23లో రైల్వే నెట్‌వర్క్‌కు 383 కిమీలను అదనంగా జోడించడం ద్వారా కొత్తి సవాళ్లను సాధించిందన్నారు. ఇందులో 50 కిలోమీటర్ల వేర నూతన రైలు మార్గాలు, మరో 151 కిలోమీటర్ల డబుల్ లైన్, 182 కిలోమీటర్ల మేర మూడో రైల్వే లైన్‌లు ఉన్నాయి. ముఖ్యంగా, చివరి మైలు కనెక్టివిటికి ఊతం ఇవ్వడం ద్వారా భద్రాచలం–సత్తుపల్లి కొత్త లైన్, దేవరకద్ర–కృష్ణా కొత్తలైన్, గుత్తి–ధర్మవరం డబుల్ లైన్, విజయవాడ–గుడిబండ–భీమవరం–నర్సాపూర్ వంటి అనేక ముఖ్యమైన ప్రాజెక్టులు పూర్తిగా పూర్తయ్యాయి. గుడిబండ–మచిలీపట్నం, నిడదవోలు–భీమవరం డబుల్ లైన్ మొదలైనవి. రైల్ల రాకపోకల నిర్వహణలో భద్రతను మరింతగా మెరుగుపర్చడంతోపాటు దక్షిణ మ ధ్య రైల్వే అనేక కార్యక్రమాలు చేపట్టింది.

వార్త

మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం ఉంటుంది.

-డెని

-జార్జి హెర్బర్ట్

# విద్యారంగంలో కృత్రిమ మేధ పాత్ర

**ఇప్పటికే కొన్ని కార్పొరేట్ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు తమ సంస్థలలో బోధనలో అడ్మినిస్ట్రేషన్‌లో కృత్రిమ మేధస్సును విజయవంతంగా అమలు చేస్తున్నాయి. కరోనా తర్వాత భారత ప్రభుత్వం సైతం డిజిటల్ విద్యకు ప్రాముఖ్యత ఇస్తున్నది. అందులో భాగంగా స్వయం ప్రభ, నేషనల్ డిజిటల్ లైబ్రరీ సాంకేతిక ఆధారిత అభ్యసన, ఇతర డిజిటల్ బోధన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. యూజీసి కూడా కృత్రిమ మేధస్సును ఉన్నత విద్యతో అనుసంధానం చేయడంపై దృష్టి పెట్టింది.**

డాక్టర్ కోలావాలం రామ్ కిశోర్

దేశాభివృద్ధికి దోహదపడే ప్రకృతి సిద్ధమైన భౌతిక వనరులతోపాటు మానవ వనరుల లభ్యత కూడా కీలకమైనది. ప్రస్తుతం ప్రపంచ దేశాలతో పోలిస్తే మనదేశంలో అరుదైన యువశక్తి విలువైన వనరుగా మనకు లభించింది. ఆ యువతను అన్నివిధాల సమర్థవంతంగా తీర్చిదిద్దే శక్తి నాణ్యమైన విద్యారంగానికి మాత్రమే ఉంది. గడిచిన దశాబ్దకాలం లో మనదేశ యువతను కూడా ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న పరిణామాలకు తగినట్టు తీర్చిదిద్దే అవశ్యకత ఏర్పడింది. దీనికోసం నూతన విద్యావిధానం 2020పెద్దపీట వేసింది. ఇటీవల కాలంలో శాస్త్రసాంకేతిక విజ్ఞాన రంగంలోకి 'కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అనేది వేగంగా దూసుకొస్తుంది. గడిచిన రెండేళ్లలో దీన్ని ఇతర రంగాలతోపాటు విద్యారంగంలోకూడా ఉపయోగిస్తున్నారు. సాధారణభాషలో సామాన్యులకు అర్థం అయ్యేలా చెప్పాలంటే కృత్రిమ మేధస్సు అనేది ఒక రకమైన కంప్యూటర్ బ్రెయిన్ కలిగిన మర మనిషిగా చెప్పుకోవాలి. ఎలాగైతే వ్యక్తులు బయట ప్రపంచాన్ని చూసి అనేక విషయాలను స్వయంగా నేర్చుకుంటారో అదే తరహాలో కంప్యూటర్ కూడా తనకుతానుగా అనేక భాషలను విషయాలను వేగంగా నేర్చుకొని, స్వయంగా ఆలోచించి పని చేయగలగడాన్నే కృత్రిమ మేధ అంటున్నారు. ఇప్పటివరకు మనకు తెలిసింది ఏమిటంటే కంప్యూటర్‌కు ప్రోగ్రామర్ ప్రోగ్రామ్‌ను క్రియేట్ చేసి ఇస్తే దాన్ని మాత్రమే అది సమర్థవంతంగా ఎగ్జిక్యూట్ చేస్తుంది. కానీ ఇప్పుడు కృత్రిమమేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)అనేది అలాంటిది మాత్రమే కాదు. ఒక పనిని రిపీటెడ్‌గా చేయడం ద్వారా ఆన్ని ఇంకా మెరుగైన విధంగా, మంచిగా చేసేందుకు అది స్వయంగా ఆలోచిస్తుంది. తన తప్పులను తానే సరిచేసుకుంటూ ఆపనిని మరింత సమర్థవంతంగా ఎలా పని చేయాలో అదేస్వయంగా నిర్ణయాలను తీసుకుని అమలు చేసింది. వ్యక్తి మెదడు మాదిరిగానే కృత్రిమ మేధస్సు కూడా స్వయంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని పనిచేసే యంత్రం. వ్యక్తి మెదడులో కొన్ని లక్షల న్యూ రాలతో సంబంధం కలిగి ఉన్నట్లు అది కూడా ప్రపంచ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయి ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలి అంటే అది 'మనిషిలాగా ఆలోచించి పనిచేయగలిగిన ఒక యంత్రం. దీన్ని మొదట 1956వ సంవత్సరంలో జాయిన్ మెకార్తి అనే అమెరికన్ శాస్త్రవేత్త రూపొందించాడు. ఇటీవల అమెరికా, చైనా, జపాన్, ఇజ్రాయెల్ మొదలైన దేశాలలో బాగా విస్తరిస్తుంది. ఈ రంగంలో గూగుల్, మైక్రోసాఫ్ట్, యక్స్ మొదలైన సంస్థలు అనేక పరిశోధనలు చేస్తూలోపాలు సవరించుకుంటూ ఒక దానితో మరొకటి పోటీపడుతూ ముందంజలో దూసుకుపోతున్నాయి. గ్లోబల్ ఎ.ఐ నివేదిక 2023 ప్రకారం ప్రపంచ దేశాలలో కృత్రిమ మేధ సాంకేతికత నైపుణ్యఅభివృద్ధిలో ఇండియా ప్రథమ స్థానంలో ఉండగా అమెరికా, జర్మనీలు తర్వాతస్థానాల్లో ఉన్నాయి. 2025 నాటికి మన దేశంలో మేధస్సు మార్కెట్ విలువ సుమారు 7.8 బిలియన్ డాలర్లకు చేరుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. కృత్రిమ మేధస్సును మనదేశంలో ఆరోగ్యం, వ్యవసాయం, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్ మీడియా, ఆటోమొబైల్స్, ఈ కామర్స్, బ్యాంకింగ్ భారీ పారిశ్రామిక రంగాలవంటి రంగాల్లో ఎక్కువగా వాడుతున్నారు. ఇటీవల విద్యారంగంలో బోధన, అభ్యాసన రంగంలో ఎ.ఐ సాంకేతికతను జోడించడం



కీలకమైన పరిణామం. విద్యారంగంలో విషయం (సబ్జెక్ట్), ఉపాధ్యాయుడు, విద్యార్థిమధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. కనుక విద్యారంగం లో (ఎ.ఐ)కితావులేదు అని ఇటీవల కొందరు సంప్రదాయ వాదుల నుండి భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. కానీ ఆ వాదనలో ఎంతమాత్రం పసలేదు. హేతుబద్ధత లేదు. 'అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేం' అలాగే ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేధ అనే సాంకేతిక విజ్ఞానవిప్లవాన్ని అడ్డుకోవడం ఎవరితరంకూడా కాదు. పైగా వాంఛనీయం అంతకన్నా కాదు. దీనిద్వారా విద్యార్థికి అనేక ప్రయోజనాలున్నాయి. చిన్నతనం నుంచి సాంకేతికతను అభివృద్ధి పరుచుకుంటూ వస్తున్నటువంటి నేటి తరానికి కృత్రిమ మేధస్సు ద్వారా అభ్యసించడం మరింత సులువు అవుతుంది. విద్యార్థికి ఈ పరిజ్ఞానం ద్వారా పర్సనల్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్, అడాప్టీవ్ లర్నింగ్ ఎక్సపీరియన్స్ పొందుతాడు. విద్యార్థులలో లెర్నింగ్ క్యూరియాసిటీని పెంచుతుంది. 'ఎ.ఐ' ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తుంది. ఈ అర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఒకే సమయంలో అనేకమంది విద్యార్థుల ఆలోచన శైలిని, అభ్యాసనా రీతులను, ప్రతిభావిశేషాలను అంచనా వేయడానికి టీచర్‌కు తోడ్పడుతుంది. విద్యార్థుల అభ్యాసనా ప్రక్రియలను గ్రాఫ్లులు, చార్టులు మల్టీ డైమెన్షలలో రూపొందించడానికి అధ్యాపకుడికి ఉపకరిస్తుంది. రియల్ టైం ఫీడ్బ్యాక్ పరిజ్ఞానం ద్వారా ఇది సాధ్యపడుతుంది. అంతేకాకుండా వివిధరకాల విద్యాసంబంధ సమస్యలపై కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడానికి అధ్యాపకుడికి, స్కూల్ మేనేజ్‌మెంట్‌కు కూడా తోడ్పడుతుంది. తక్కువ సమయంలో తక్కువఖర్చుతో, తక్కువ శ్రమతో అనేక విషయాలపై అవగాహన పెరుగుతుంది. పరిశోధనా రంగంలో రీసర్చ్ స్కాలర్లకు బాగా ఉపయోగపడుతుంది. విషయసేకరణ, సమస్యల విశ్లేషణ దోహదం చేస్తుంది. పరిశోధనా సమయం కలిసివస్తుంది. కృత్రిమ మేధస్సుతో కూడుకున్న కొన్ని సాంకేతికతలను ఇప్పటికే కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విరివిగా ఉపయోగించుకుంటున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి చాట్‌బాట్, వర్చువల్‌రియాల్టీ మొదలైనవి కృత్రిమ మేధస్సు అధ్యాపకునికి, విద్యార్థికి, పరిశోధకులకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా విద్యార్థుల అభ్యాసనా సమస్యలను, రీతులను మూల్యాంకనం చేయడం, గ్రేడింగ్‌చేయడంలో, విద్యార్థుల ఫీడ్‌బ్యాక్‌ను అంచనా వేయడం వంటి విషయాలను సులభతరం చేస్తుంది. విద్యార్థి అభ్యసనా తీరును గమనించి తన బోధనను మెరుగుపరచుకోవడానికి అధ్యా పకునికి ఈ పరిజ్ఞానం చాలా కీలకమైనది. లెర్నింగ్ మేనేజ్‌మెంట్‌సిస్టం ద్వారా పాఠశాల నిర్వాహణలో అన్ని విభాగాలనూ ఆన్‌లైన్‌కార్యకలాపాల ద్వారా తక్కువ సమయంలో సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చు. తల్లిదండ్రులకు వేలమంది విద్యార్థుల పురోగతిని తెలియచేయడం, వివిధ విద్యా సంబంధిత నివేదికలను రూపొందించడం వంటివి వేగంగా కచ్చిత ఫలితాలతో రూపొందించవచ్చు. విద్యార్థులలో అధ్యాపకులలో గల కవులు, కళాకారులు, చిత్రలేఖకులకు మొదలైనవారి క్రియేటివిటీకి ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బాగా తోడ్పడుతుంది. బిగ్ డేటా లోతైన విశ్లేషణకు, గణిత సమస్య పరిష్కారానికి, గణాంకాల సంక్లిష్టతల పరిష్కారాలకు, అంతరిక్ష, పరిశోధనలకు, రక్షణరంగాలకు వివిధ పరిశ్రమలలో లోపరహిత నాణ్యమైన వస్తుఉత్పత్తికి ఎ.ఐ. విరివిగా ఉపయోగపడుతుంది. ముఖ్యంగా విద్యారంగంలో కీలకమైన బోధన, అభ్యాసన, మూల్యాంకన, పరిశోధనా రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్‌సాంకేతికత ప్రస్తుత తరానికి అనివార్యం. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇద్దరికి నేర్చుకునేందుకు రోబోలు అద్భుతమైన వనరులుగా ఉపయోగపడతాయి. ●

# వెచ్చరిస్తున్న వైట్‌లంగ్ సిండ్రోమ్

వైద్యశాస్త్రపరంగా పరిశోధనలు ఎంతో పెరిగాయి. మరెన్నో విస్తృత స్థాయిలో పరిశీలనలు సర్వేలుచేసి ప్రపంచ వ్యాప్తంగా అరుదైన వ్యాధులకు సైతం పరిష్కారాలు చూపించాయి. వాటిలో ఇటీవలికాలంలో ప్రపంచాన్ని భయపెట్టిన కరోనా మహమ్మారి ఒకటి. ఛాతిరుగ్మతలకు సంబంధించి ఇన్‌ఫ్లుయేంజా వైరస్ దీనినే స్వైన్‌ఫ్లూ అని కూడా నామకరణంచేసారు. ఆనాడు ఈవైరస్ ప్రపంచదేశాలను భయపెట్టింది. ముఖ్యంగా భారత్‌లోను ఈ వైరస్ కారణంగా అనేకమంది చనిపోయారు. ఇందుకోసం ఓసాల్టామావీర్ అనే వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చారు. వీటికి జనరిక్ వెర్షన్లు కూడా వచ్చాయి. ఈ వైరస్ అదుపులోకి వచ్చిందనుకుంటున్న తరుణంలోనే చైనా పుణ్యమా అని మనకు కరోనాసోకింది.. వూహాన్ ల్యాబ్‌నుంచే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని, బయోవార్ సృష్టించేందుకే చైనా ఈ వైరస్‌ను తెచ్చిందని ప్రపంచ దేశాల ఆరోపణల నడుమ చైనా పాలకులు ఒకదశలో వణికిన సంగతి కూడా మనందరికీ గుర్తుండే ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా 60 కోట్లమందికి పైగా ఈ వైరస్‌సోకి అందరినీ ఆసుపత్రి పాలుచేసింది. ప్రతి పదిలక్షల జనాభాలో 100 నుంచి వెయ్యికి తగ్గని కేసులు నమోదయ్యాయి. ఆసుపత్రుల్లో ఖాళీలు లేక బయటనే రోగులకు చికిత్సలుచేసిన సందర్భాలున్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే ఆసుపత్రులకు రావద్దని పడకలు లేవని ఆసుపత్రులుచేసిన ప్రకటనలు ఇప్పటికీ మనం మరిచిపోలేం. కరోనానుంచి బయటపడుతున్నామనుకుంటున్న తరుణంలోనే ఆఫ్రికాదేశాలనుంచి జికావైరస్‌ను మోసుకొచ్చాం. ఇపుడు తాజాగా వైట్‌లంగ్ వైరస్ సిండ్రోమ్ వచ్చిపడింది. ఎక్కువగా యూరోప్ దేశాల్లోనే ఈ వైరస్ బయటపడింది. నెదర్లాండ్స్, ఆస్ట్రియా వంటి యూరోప్ దేశాలతోపాటు అమెరికాలోని ఓహాయొఒ దేశాల్లో కూడా ఈ వైరస్ ఎక్కువ కనిపిస్తోంది. యాంటీ బయాటిక్‌లకు సైతం లొంగని విధంగా ఈ వైరస్ సోకుతున్నదని, ముఖ్యంగా మూడునుంచి ఎనిమిదేళ్లలోపు చిన్నారులకే ఈవైరస్ ముప్పు ఎక్కువని అమెరికా అంటువ్యాధుల విభాగం ఇప్పటికే హెచ్చరికలుచేసింది. స్కానింగ్ తీసిన సమయంలో తెల్లటి మచ్చలు కనిపిస్తుండటంతో ఈ బ్యాక్టీరియా నిమోనియాకు వైట్‌లంగ్ సిండ్రోమ్ అన్న పేరుపెట్టారు. చైనాలో తొంగిచూసిన ఈ వైరస్ ఇపుడు అమెరికాతోపాటు శీతల దేశాలు అధికంగా ఉన్న ఐరోపా ఖండానికి సైతం విస్తరించింది. జలుబు, తుమ్ములు, నోటి నుంచి వచ్చే తుంపర్లు, జ్వరం, మనిషిలో అసహనం పెరిగిపోవడం వంటివి ఇక్కడ కనిపిస్తాయి. ఇవన్నీ సహజసిద్ధమైన రుగ్మతలేనని పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఎన్సీడీసీ వంటిసంస్థలు బుజ్జగిస్తున్నా ప్రజల్లో నమ్మకం కలగడంలేదు. అందుకు తగినట్లుగానే అమెరికాలోని ఒహాయో, నెదర్లాండ్స్ ఇతర చిన్న దేశాల్లో ఈ వైరస్ కేసులు చిన్నపిల్లల్లోనే ఎక్కువ కనిపిస్తున్నాయి. ఒక్క ఓహియోలోనే 150 కేసులవరకూ నమోదు అయ్యాయి. కరోనా తరహాలోనే జాగ్రత్తలుకూడా సూచిస్తున్నారు. ఈ శ్వాసకోశ రుగ్మతలకు సంబంధించిన ఈ కొత్త వైరస్‌కు కారణం కరోనా ఆంక్షలను సడలించడమేనని చెపుతున్నారు. ఆంక్షలు సడలించిన వెంటనేమాస్క్‌లు తీసివేయడం, జనసమూహాల్లో సంచారం, తరచూ చేతులు శుభ్రంచేసుకోకపోవడం వంటివే ఈ వైరస్‌కు మూలం అని చెపుతున్నారు. మైకోప్లాస్మాన్యుమోనియే అనే బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ముందు చిన్న పిల్లల్లోనే ఎక్కువ వ్యాప్తిచెందుతుంది. ఈ ఏడాది మే నెలనుంచి ఈ వైరస్ అత్యంత ఉధృతంగా విస్తరిస్తున్నప్పటికీ ప్రజల్లో అంతగా అవగాహన పెరగలేదు. వీటన్నింటికీ ప్రధాన కేంద్రంచైనా అనే వినిపిస్తోంది. ఇటీవలి కాలంలోప్రపంచానికి కొత్త వైరస్‌లు చైనా నుంచే పరిచయం అవుతున్నాయనడంలో కూడా ఎలాంటి అనుమానం లేదు. ఊపిరితిత్తులను నిర్వీర్యంచేసి తెల్లటి మచ్చలతో నిత్యం సతమతం అయ్యే విధంగా మనిషిని క్షీణింపచేస్తుంది. మందులకు సైతం అంత సత్వరమే స్పందించదని చెపుతున్న ఈవైరస్‌ను ముట్టడించకపోతే మానవాళికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందనిచెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. పరిశోధనల్లో ఈ వైరస్ కొత్తరకం కానేకాదని, బహుళ వైరస్‌లు చుట్టుముట్టిన నేపథ్యంలో వస్తున్న కొత్త బ్యాక్టీరియల్ నిమోనియా అని చెప్పుకొస్తున్నారు. చాలావరకూ ఈ కేసులు హోంక్వారంటైన్ ద్వారానే తగ్గిపోతాయని చెపుతున్నారు. మైకోప్లాస్మా నిమోనియా, స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, అడెనోవైరస్ వంటివి వ్యాప్తిచెందిన కేసుల్లో ఈ కొత్త తరహా మ్యూకస్‌ను కూడా గుర్తించినట్లు అమెరికా సిడిసి వంటి కేంద్రాలు పేర్కొంటున్నాయి. కొత్తవైరస్ కాదని, ఉపకారకం కూడా కానేకాదని చెపుతున్నా కొవిడ్ తెచ్చిన ఆరోగ్యప్రళయంతో ప్రపంచ దేశాల ప్రజలు భయపడిపోతున్నారు. గతంలో వ్యాప్తిచెందిన వివిధ వైరస్‌ల కలయిక మాత్రమేనని చైనా కొట్టివేస్తోంది. కొవిడ్‌ఆంక్షలు తొలగింపు, ఇన్‌ఫ్లుయేంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్, సార్స్ కోవ్-2 వంటి వైరస్‌ల కలయిక వల్లనే వస్తోందని, ప్రత్యేకించి తీవ్రస్థాయి చలికాలం కావడం వల్లకూడా ఈవైరస్ పెరుగుతుందని, ఆందోళన వద్దని చెపుతున్నా ప్రత్యేకించి యూరోప్ దేశాల్లో ఈ వైరస్ విలయం ఎటువైపు మళ్లుతుందో, ఎంతటి ప్రళయం సృష్టిస్తుందోనని భీతిల్లిపోతున్నారు. ఇలాంటి ప్రాణాంతక సిండ్రోమ్‌లను కట్టడిచేయాలంటే ఏ ఒక్క సంస్థ, వ్యక్తి వల్ల సాధ్యం కాదు. సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణ అవసరం. కరోనాకట్టడికి అగ్రరాజ్యాలన్నీ ఏకమైఎలా కృషి చేసాయో అదే తరహా కృషిజరగాలి. ప్రభుత్వాలు ముందే మేలుకోకుంటే మానవాళికి భవిష్యత్తులో మరో ముప్పు తప్పదని ఈ వైట్‌లంగ్ సిండ్రోమ్ హెచ్చరిస్తోంది.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం. ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.




బాలగంగాధర్ తిలక్

మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండుకళ్లు, రెండు చెవులు ఇచ్చి, నోరు మాత్రం ఒకటే ఇచ్చాడు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### శాశ్వత షెడ్లను నిర్మించాలి

హైదరాబాద్ మహానగరంలో బోయినపల్లి కూరగాయల మార్కెట్ దేశంలోనే అత్యంత పెద్దదిగా ఉన్నది. ఈ మార్కెట్‌కు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి కూరగాయలు ప్రతిరోజూ వస్తుంటాయి. ఈ మార్కెట్‌కు ఆనుకొని పక్కనే ఉన్న దాదాపు వంద మంది వ్యాపారులు కొంత స్థలాల్లో తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని చిల్లరగా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. ఇవన్నీ కూడా ఒక క్రమపద్ధతిలో నిర్వహించడం లేదు. కొందరు వ్యాపారస్తులు గద్దెలనుఎత్తుగా నిర్మించుకొన్నారు. మరికొందరు గద్దెలను తక్కువఎత్తులో నిర్మించుకొని కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఒక దుకాణం ముందుకు మరొక దుకాణం వెనుకకు సరైన క్రమపద్ధతిలో లేకపోవడం వలన కొనుగోలుదారులకు అమ్మకం దారులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఇంతేకాక ప్రతిరోజు ఉదయం పక్కనే ఉన్న పెద్ద మార్కెట్ నుండి ఈ షెడ్లకు ట్రాలీల సైకిల్ రిక్షాల ద్వారా కూరగాయాలు సరఫరా చేస్తుంటారు. ఇరుక్కురోడ్డు ఉండడం వల్ల అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

-డి. రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

### జీతాలు సకాలంలో చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పదమూడు లక్షలమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు, పెన్షన్లు అందక నెలసరి జీతాల కోసం, పెన్షన్ల కోసం రోజుల తరబడి ప్రతినెల ఎదురు చూడవలసి వస్తోంది. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీలు చెల్లించవలసి వస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ప్రతినెలజీతాల కోసం ఎదురుచూడడం నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీ కట్టడం సాధారణ ప్రక్రియ అయిపోయింది. ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అని అందరూ ఎదురుచూస్తున్నారు.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

### నినాదంగానే మిగిలిన నిరుద్యోగం

పేదరికం నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తే నిరుద్యోగం పేదరికాన్ని విస్తృత పరుస్తుంది. నిరుద్యోగ సమస్య సామాజిక సమస్యగా పరిణమించింది. నిరుద్యోగ యువత సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహాల్లో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతకు ఉపాధి కల్పించే మార్గాలు అన్వేషించాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

### ధరల పట్ల అప్రమత్తత అవసరం

దేశీయంగా పంచదార ధరలు పెరుగుతుండడం పట్ల ప్రభుత్వం అప్రమత్తం కావాలి. అతివృష్టి, అనావృష్టిల కారణంగా ఇసారి చెరకు ఉత్పత్తి తగ్గిందని, ఈ ప్రభావం రాబోయే రోజులలో పంచదార ధరలపై గణనీయంగా పడుతుందని క్రిసిల్ రిపోర్టు ప్రకటించింది. ఇప్పటికే కిలో ఒక్కింటికి గత రెండు నెలలో 10-15శాతం దాకా ధరలు పెరిగాయి. అదను చూసుకొని కొందరు దళారులు పంచదార అక్రమ నిల్వలకు పాల్పడుతూ సరఫరా తగ్గినప్పుడు ధరలు పెంచే యోచనలో ఉన్నారు. ఇటీవల బియ్యం, గోధుమలు, టమోటా, ఉల్లి పంటల విషయంలో ఇదే జరిగింది. కాబట్టి ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి పంచదార ధరలకు రెక్కలు రాకుండా జాగ్రత్త పడాలి. ఇప్పటి నుండే పంచదార ఎగుమతులను నిషేధిస్తే దేశీయంగా కొరత ఏర్పడదు. అంతేకాకుండా కల్తీ పంచదార తయారీదారులపై కూడా ప్రభుత్వం కొరడా ఝుళిపించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాధనం వృథా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకంఖాదీ ధరించడాన్ని ఒకహుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీబట్టలకు ఉన్నప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారి ఉనికే ప్రశ్నార్థకంగా మారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది.

-బి. మధు, నంద్యాలజిల్లా

# శబ్దకాలుష్యం జీవమనుగడకు ప్రమాదం

దుంగ జయరాం

ప్రపంచ ఆరోగ్య సంస్థ జీవులకు ప్రమాదం కలిగించే ఎటువంటి శబ్దాన్నయినా శబ్ధకాలుష్యం అంటారని, 65 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని శబ్దకాలుష్యంగా పరిగణించాలని తెలిపింది. శబ్దం తీవ్రతను డెసిబెల్స్ అనే ప్రమాణాలతో కొలుస్తారు. డబ్ల్యుహెచ్ఓ ఈ శబ్దతీవ్రత నివాస ప్రాంతాలలో 55 డిబి వరకు ట్రాఫిక్లలో 70 డిబి వరకుఉండొచ్చని తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కాలుష్యం పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముప్పును కలిగించడమే కాక వారి విద్యాభ్యాసంపైనా, ప్రవర్తనపైనా ప్రతికూల ప్రభావాలను చూపుతుందని, బిగ్గర శబ్దం మానవులలో శాశ్వత వినికిడి లోపాన్ని, అల్జీమర్స్, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, ఒత్తిడి, చిరాకు, కోపం వంటి మానసికమైన సమస్యలు కలుగచేస్తాయని తెలిపింది. దీనివలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. ఎక్కువ శబ్దాలు కలిగించే కారకాల చుట్టుపక్కల పరిసరాలలో వివిధ రకాల పనులు చేసేవారు ఏకాగ్రతను కోల్పోవడం వలన చేసేపనిలో నాణ్యత తగ్గుతుందని, పాఠశాలలో విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టలేరని, రాత్రివేళల్లో జనావాసాలలో ప్రజలకు నిద్రాభంగం కలుగునని, పెద్ద శబ్దానికి గురికావడం వల్ల అధికరక్తపోటు, గుండెజబ్బులు, నిద్ర భంగం, ఒత్తిడి వంటివి కలుగుతాయని, ఈ కాలుష్యం ప్రజలలో ఎనిమిది శాతం మందికి గుండెపోటు, రెండు శాతం మందికి రక్తపోటు కలిగిస్తాయని, శబ్ద తీవ్రత ఒక డెసిబెల్ పెరిగితే గుండె, మెదడు వ్యాధుల ప్రభావాన్ని 0.17 నుండి 0.66 శాతం పెంచుతుందని అంతర్జాతీయ అధ్యయనాలు తెలుపుతున్నాయి. జంతువులు ఆహార అన్వేషణ కొరకు, తోటి జాతులను ఆకర్షించడం కోసం, ప్రమాదం ఎదురైనప్పుడు జంతువులు రకరకాల శబ్దాలు చేస్తాయి. శబ్ద కాలుష్యం ఇటువంటి పనులకు అంతరాయం కలిగిస్తుంది. ఇది వాటి మనుగడ మీద ప్రభావితం చేసి జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తుంది. సముద్రాలలో నావికా సోనార్ పరికరాలు 235 డిబి వరకు ఉండడం వలన తిమింగలాలకు హాని కలిగిస్తుంది. భూకంప సర్వేలు, చమురు లేదా గ్యాస్ నిక్షేపాల కోసం వెతుకుతున్న ఓడలు, చమురు లేదా గ్యాస్ నిక్షేపాల కోసం వెతుకుతున్న ఓడలు, సముద్ర జంతువుల చెవులను దెబ్బతీస్తున్నాయి. రవాణా వాహనాలైన బైకులు, కార్లు, బస్సులు, లారీలు, ట్రాక్టర్లు మన పరిసరాల్లో ఉండే గాడ్జెట్‌లు, గృహోపకరణాలు, సంగీత వాయిద్యాలు, లౌడ్‌స్పీకర్ పారిశ్రామిక ప్రాంతాలలో యంత్రాల వలన కలిగే అధిక తీవ్రత శబ్దాలు, డి.జె స్పీకర్లు నుండి తీవ్రమైన శబ్దం, బుల్లెట్ బైక్‌ల నుండి వచ్చే శబ్దం, జనరేటర్లు, మైనింగ్, భవననిర్మాణాలు, బాణాసంచాలు, రైళ్లు, విమానాల నుండి వచ్చే శబ్దాలు ఈ కాలుష్యానికి కారకాలుగా నిలుస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం యు.ఎన్.ఈ.పి విడుదల చేసిన ఫ్రాంటియర్ 2022 నివేదిక దక్షిణాసియాలో 13శబ్దకాలుష్య నగరాలను గుర్తించింది. ఇందులో ఐదు నగరాలు మనదేశంలోనే ఉన్నాయి. మనదేశంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మొరదాబాద్ అత్యధికంగా 114 డిబిలతో మొదటిస్థానంలో, కోల్‌కతా 89 డిబి, ఆసన్సోల్ 89డిబి, జైపూర్ 84 డిబి, ఢిల్లీ 83 డిబిలతో తరువాత నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ముందుగా డి.జె బాక్సు వినియోగించేవారిపై చర్యలు తీసుకోవాలి. వాహనాలలో అధిక తీవ్రత కలిగిన హార్మోన్లు, ఆటోలు, ట్రాక్టర్లలో లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధించాలి. బోధనాసంస్థలు, ఆస్పత్రులు మొదలైన బహిరంగ ప్రదేశాల్లో హారన్ మోగించడాన్ని నిషేధించాలి. వాణిజ్య, ఆస్పత్రి, పారిశ్రామిక భవనాలలో, తగినంత ధ్వని నిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సంగీత వాయిద్యాల ధ్వనిని కావాల్సిన పరిమితులకు నియంత్రించాలి. దట్టమైన చెట్లు శబ్దకాలుష్య నివారణలో ఉపయోగపడతాయి. కావున వీటినిరోడ్లు, పరిశ్రమల ఆవరణంలో పెంచాలి. అటవీ, పర్వత, మైనింగ్ ప్రాంతాల్లో పేలుడు పదార్థాలను ఉపయోగించరాదు. చట్టాలను అతిక్రమించినవారిపై కఠినచర్యలుతీసుకోవాలి. ప్రజలు సామాజిక బాధ్యతతో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేపట్టాలి. ●

# పాలమూరు ప్రాజెక్టులో లక్ష్మీదేవిపల్లికి అన్యాయం చేయొద్దు!

మన్నారం నాగరాజు

కాలం మనకు గొప్పఅవకాశాన్ని ఇచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సీమాంధ్ర పెట్టుబడిదారుల పాలనలో మగ్గిపోతున్న మన తెలంగాణ నేల విముక్తి కోసం పోరాడే అవకాశం పొందాం. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. కృష్ణా నదిలో అందుబాటులో ఉన్న 811 టిఎంసిల జలాల్లో తెలంగాణకు 69శాతం దక్కాలి. కానీ అనాలోచితంగా చేసిన సంతకంతో 37శాతం అంటే 299 టిఎంసిలు మాత్రమే పొందగలిగాం. ఎపి 63 శాతం అంటే 512 టిఎంసిలు దక్కించుకుంది. మరోవైపు 299 టిఎంసిలను కూడా ఈ తొమ్మిదేళ్లలో ఏ సంవత్సరం పూర్తిగా వినియోగించుకోలేకపోయాం. అదే ఎపిలో నీటి వినియోగం కేటాయింపు మించి 647 టిఎంసిలుగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో పోలిస్తే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులోనూ వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ ప్రాజెక్టు నీటి లిఫ్టింగ్ సామర్థ్యాన్ని కూడా రెండు టిఎంసిల నుంచి ఒక టిఎంసికి తగ్గించారు. ప్రాజెక్టులో 1,2 పంపులను మాత్రమే పూర్తి చేశారు. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ నివారణకు చేపట్టిన డిండి ప్రాజెక్టుది సైతం ఇదే పరిస్థితి. తుమ్మిళ్ల, గట్టు, తదితర ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడంపై కూడా శ్రద్ధ చూపలేదు. ఆర్డీఎస్‌ను పూర్తిగా వినియోగానికి తేలేదు. కల్వకుర్తి ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీళ్ల ఇవ్వకుండా చెరువులు, కుంటలు, ఇతర రిజర్వాయర్లకు నీటిని వదిలి నీళ్లు చూపిస్తూ జనాన్ని భ్రమల్లో ముంచుతున్నారు. ఎస్ఎల్ బిసి టన్నెల్ పనులు ఎక్కడివక్కడే ఉన్నాయి. తెలంగాణ రాకముందు చేపట్టిన కల్వకుర్తి (40 టిఎంసిలు), ఎస్ఎల్‌బిసి (40 టిఎంసిలు), నెట్టెంపాడు (25 టిఎంసిలు) ప్రాజెక్టులు పూర్తిచేయడంలో వినియోగించుకోలేకపోయింది. పాలమూరు-రంగారెడ్డి (90 టిఎంసిలు) డిండి (30 టిఎంసిలు) ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా పనులు చేయకపోయింది. పోతిరెడ్డిపాడు, ఇతర ప్రాజెక్టుల ద్వారా కేటాయించిన నీటిని మించి బేసిన్ ఆవల ఉన్న రాయలసీమకు అక్రమంగా తరలించుకునే ప్రయత్నంలో ఉందిఎపి. రాయలసీమలో 364 టిఎంసిల స్టోరేజీతో పలు రిజర్వాయర్లను నిర్మించుకుంది. పోతిరెడ్డిపాడు విస్తరణ (14 గేట్ల నుంచి 24 గేట్లుకు 40వేల నుండి 80వేల క్యూసెక్కు) రాయలసీమ లిఫ్ట్ (రోజుకు 3.0 టిఎంసిలు) ద్వారా రోజుకు 1100 టిఇఎంసిల కృష్ణాజలాలను తరలించే ప్రణాళికలు వేగంగా అమలవుతున్నాయి. ఈ తొమ్మిదేళ్లలో మన రాష్ట్రంలో కృష్ణానది ఒడ్డునున్న అన్ని ప్రాజెక్టులు కలిపి కూడా రోజుకు ఒక్క టిఎంసి మించి నీటిని తరలించే ఏర్పాట్లు చేసుకోలేదు. నీటి వినియోగంలో తెలంగాణ ఎంత వెనుకబడి ఉందో దీన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే దక్షిణ తెలంగాణ త్వరలోనే ఎడారిగా మారే ప్రమాదం ఉంది. హైదరాబాద్ తాగునీటికి కూడా నీటి కొరత ఏర్పడే ముప్పు ఉంది. షాద్‌నగర్ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతున్నది. ఈ ప్రాజెక్టు 2015 జూన్ 11న మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మండలం కరివెన గ్రామంలో శంకుస్థాపన జరిగింది. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో రీ-డిజైన్‌చేసిన సంగతి తెలిసిందే. జూరాలముందు భాగం నుంచి కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగం నుంచి నీటిని ఎత్తిపోయడానికి (లిఫ్ట్) చేయడానికి ఉద్దేశించారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగంలో రేగుమానుగడ్డ వద్ద కల్వకుర్తి ఎత్తిపోతల పథకప్రాంతానికి ఉత్తరం వైపున పాలమూరు ఎత్తిపోతలకు సర్కారు శ్రీకారం చుట్టిన విషయమూ విదితమే. అక్కడి నుంచే కొయిల్ సాగర్‌కు మూడు టిఎంసిల నీళ్లు ఇవ్వాలి. జూరాలకు మొదట పంచెదిన్నెలపాడు లిఫ్ట్ ద్వారా కొయిల్‌సాగర్‌కు నీళ్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో ఈలిఫ్ట్ మూలంగా ఏడులక్షల నుంచి 12.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందని అధికారిక అంచనా. మహబూబ్‌నగర్‌లో 4,13,167ఎకరాలు, వికారాబాద్‌లో 3,22,375, నాగర్‌కర్నూల్‌లో 1,00,014, రంగారెడ్డిలో 3,63,900, నల్గొండలో 30వేలు, వనపర్తిలో 44వేలఎకరాలు ఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 26,851 ఎకరాల భూమిని సేకరించాలి. ఇందులో పట్టాభూమి 21375 ఎకరాలకు గాను 15,571 ఎకరాలు, ప్రభుత్వ భూమి 5,475 ఎకరాలకు 4,646 ఎకరాలను సేకరించారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటివరకు 40వేల కోట్లు ఖర్చుపెట్టారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకారం రూ. 49,595 కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వ లెక్క. గత 2019 మార్చి నాటికి రూ.4,872 కోట్లు ఖర్చయింది. 2020-21లో రూ.800 కోట్లు వ్యయంచేశారు. మొత్తం ఇప్పటి దాకా రూ.5,672కోట్లు వ్యయంచేశారు. 2021-22లో రూ.960 కోట్లుఇచ్చారు. కాగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యంకాదని అంటున్నవారు లేకపోలేదు. కాగా ప్రస్తుతం ఖర్చు రూ.60వేల కోట్లఅంచనా వ్యయం ఎక్కువ కావడంతోపాటు 2,800 మెగావాట్ల విద్యుత్ అవసరమని చెబుతున్నారు. మొదటి ప్రాజెక్టును రీడిజైన్‌తో 165 అడుగులఎత్తుకు అదనంగా నీటిని తోడాల్సివస్తున్నది. 75 మీటర్లు ఉండాల్సిన ఆయ కట్టుకాలువ 103కిలోమీటర్ల దూరం పెరిగింది. పైగా శ్రీశైలంలో 840 అడుగుల నీరు ఉన్నప్పుడే ఈ పథకంతో ఉపయోగం. ప్రస్తుతం శ్రీశైలం నుంచి అన్ని అవసరాలకు గాను రోజుకు ఎనిమిది టిఎంసిలు వాడుకుంటున్నారు. యేడాదిలోరెండు, మూడు నెలలు మాత్రమే ఈ పథకానికి నీటిలభ్యత ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు నీరు రావడానికి జూరాలద్వారానే సాధ్యం. అక్కడి నుంచి 70నుంచి 80 టిఎంసిల నీటిని తోడడానికి అవకాశాలున్నాయి. ఈ ప్రాజెక్టు చిన్నదేకానీ ఎగువ నుంచి నీరు వస్తుంది. పైగా వరదలు వచ్చినప్పుడు జూరాల ద్వారా ఇతర ప్రాజెక్టులనూ నింపు కోవచ్చు. అంచనావ్యయం కూడారూ. 40వేల కోట్లల్లో రూ. 10వేల కోట్లు తగ్గుతుంది కూడా. గతంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను రీ-డిజైన్ చేయడం మూలనా రాష్ట్ర ప్రజలపై వేలకోట్లు అదనపు భారంపడే అవకాశముందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు. సాంకేతిక విషయాలు పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఏ విధంగా కావాలని కోరితే ఆ విధంగా ఇంజినీర్లు డిపిఆర్లను తయారు చేయడం మూలంగా నష్టం జరుగుతున్నది. వ్యాప్‌కోస్ ఇచ్చిన నివేదికే ఇందుకు సాక్ష్యం. ఆ రిపోర్టుల్లో శాస్త్రీయత లేదని ప్రస్తుత ప్రభుత్వం వాదిస్తున్నది. కానీ దీనిపై సాగునీటిరంగ నిపుణులతో ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వం చేపట్టలేదు. బడ్జెట్‌లో కేటాయింపులే గాక ఆయా సంస్థల ద్వారా ప్రాజెక్టుల కోసంతెచ్చిన అప్పును లెక్కవేస్తే రూ. 80వేలకోట్లు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పథకాల కింద కాలువల పనులను చేపట్టకపోవడం, ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. నిర్మాణంలోనున్న ప్రాజెక్టుల కాలాన్ని పొడిగించకుండా నిర్దిష్ట సమయంలోగా పూర్తిచేసి రైతులు, ప్రభుత్వానికి ఆదాయం రాబట్టాల్సి ఉంది. 2003లో కృష్ణామిగులు జలాల పంపిణీ కోసం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ నియమించిన సంగతి తెలిసిందే. 2010లో ఆ ట్రిబ్యునల్ మధ్యంతర తీర్పును వెలువరించింది. ఇది న్యాయసమ్మతంగా లేదని అప్పుడే తెలంగాణ ప్రభుత్వం చెప్పింది. 2010లో ఎపి సుప్రీంకోర్టుకు వెళ్లింది. 2014లో తెలంగాణ ఆవిర్భావం జరిగింది. తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలు పరిష్కారం కావాల్సిఉంది. సుప్రీంకోర్టులో కేసు ఉపసంహరించుకుంటే సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన కేంద్రం, ఆ సంగతిని విస్మరిస్తున్నది. కృష్ణాజలాల పంపిణీ కోసం కొత్త ట్రిబ్యునల్ నూ ఏర్పాటు చేయలేదు. ఇది పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఈ ప్రాజెక్టు లక్ష్యం 12.50 లక్షల ఎకరాలకు ఆయకట్టుగా స్థిరీకరించడం అనివార్యం. నిజాం నియంతృత్వ కబంధహస్తాల నుంచి బయటపడ్డ తర్వాత హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అటువంటి నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుంటే అందరూ మౌనంగా తిలకించడం కడుశోచనీయం. ఈ నియోజకవర్గంలోని ఫార్మా కంపెనీల నుంచివెలువడే కాలుష్యంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దానికితోడు ఈనీటి విషయంలోనూ అన్యాయం జరిగితే వారి ఇబ్బందులు అరణ్యరోదన అవ్వాల్సిందేనా? గత ప్రభుత్వాలు రూపొందించిన ప్రాణహిత, చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తయితే షాద్‌నగర్ నియోజకవర్గం సస్యశ్యామలంగా మారేది. ఇప్పటికైనా వచ్చే ప్రభుత్వాలు షాద్‌నగర్ ప్రజలు, రైతాంగం కోసం ఈ ప్రాజెక్టు పనులు అక్కడ కూడా చేపట్టాలి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 12 రాష్ట్రాల్లో బిజెపి, మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్



## బలం పెంచుకుంటున్న కాషాయదళం

## అంతఃకలహాలతో కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఓట్లలెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో మూడింట బిజెపి జెండా ఎగురవేసింది. దీనితో పార్టీ ఇపుడు దేశంలోని 12 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నట్లు తేలింది. అలాగే కాంగ్రెస్ రెండో అతిపెద్ద జాతీయ పార్టీ ఇపుడు కేవలం మూడురాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్నట్లయింది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ ఓటమి తర్వాత పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య మూడుకు పడిపోయింది ఇక ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ,పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉంది. జాతీయ పార్టీల్లో ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీ మూడో పార్టీ అనే చెప్పాలి. బిజెపి కేంద్రంతోపాటు ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్, గోవా, అస్సాం, త్రిపుర, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఇపుడు మధ్య ప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా అధికారానికి వస్తోంది. దీనితో మొత్తం 12 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నట్లయింది. బిజెపి సొంతంగా 12 రాష్ట్రాల్లో ఉంటే కొన్ని ప్రభుత్వాల్లో మిత్రపక్షంగా కూడా ఉంది. మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం రాష్ట్రాల్లో అధికారంలో మిత్రపక్షంగా వ్యవహారిస్తోంది.

ఇపుడు కాంగ్రెస్ పార్టీపరంగా చూస్తే కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణల్లో అధికార పగ్గాలు చేపట్టింది. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఓడించి అధికారం చేపట్టింది. అలాగే బీహార్, జార్ఖండ్, తమిళనాడులోని డిఎంకె ప్రభుత్వాల్లో అధికార మిత్రపక్షంగాకూడా వనయవహారిస్తోంది. అయితే ప్రభుత్వంలో చేరలేదు. ఆమ్ ఆదీనమపార్టీపరంగాచూస్తే రెండు రానరష్టాల్లో అధికారంలో ఉండటంతో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా వచ్చింది. కాంగ్రెస్ వాటా క్షీణించింది. ఉత్తర భారతంలో అతిపెద్దప్రతిపక్ష పార్టీగా వస్తోందని ఆప్ నేత జాస్మిన్‌షా ప్రకటించారు. భారత్‌లో ప్రస్తుతం ఆరుజాతీయ పార్టీలున్నాయి. బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ, సిపిఐఎం, ఎనపిపి, ఆప్ పార్టీలుమాత్రమే ఉన్నాయి. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లు ఎన్నికలకు వస్తాయి.

జమ్ముకాశ్మీర్‌కు సైతం ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈసారి ఎన్నికల్లో అనేక మంది లోక్‌సభ ఎంపిలు కూడా పోటీచేయడంతో ఇపుడు లోక్‌సభా పరంగా వారి స్థానాలుకూడా ఖాళీ అవుతాయి. అయితే వచ్చే ఏడాదే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉండదని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.



## హిందీబెల్ట్‌లో ఓటమి
# ఇండియా కూటమిపై ప్రభావం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని హిందీబెల్ట్‌లో కాంగ్రెస్‌పార్టీ ఓటమి ఇండియాకూటమిపై ప్రభావం చూపిస్తుందని పరిశీలకుల అంచనా. దీనితో కూటమిలో పార్టీ స్థితిగతులను పార్టీహోదాను మరోసారి ప్రభావితంచేస్తుంది. చివరినిమిషం వరకూ ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్‌లు చేజిక్కించుకోగలమని భావించింది. మధ్యప్రదేశ్‌లో కూడా ఈసారి ఎలాగైనా గెలుస్తామని భావించింది. అయితే బిజెపిని వెన్నంటినడిచింది. ఫలితాల్లో మూడింట్లోను బిజెపి దూసుకుపోయింది. కేవలం తెలంగాణలో మాత్రమే పార్టీ విజయం సాధించి కొంత పేరునిలబెట్టింది. కూటమిలోని బెంగాల్ టిఎంసి అప్పుడే కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది.

టిఎంసి ప్రతినిధి కునాల్‌ఘోష్ మాట్లాడుతూ ఇది బిజెపి విజయం అనడానికి వీలులేదని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జమీందారి మనస్తత్వంనుంచి బయటకు రావాలని ఇతర సీనియర్ నాయకులు మమతా బెనర్జీ వంటి వారి అభిప్రాయాలు గౌరవించాల్సి ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ఓటమి, ఇండియా కూటమి ఓటమి కానేకాదని జనతాదళ్ సీనియర్ నాయకుడు కెసి త్యాగిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపికి పోటీ కాదన్నారు. పార్టీ తనకున్న సమస్యలనుంచి ముందు బైటపడాలన్నారు. ఈనెల 6వ తేదీ నిర్వహించనున్న సమావేశంలోనే పార్టీ వైఫల్యాలపై చర్చించాల్సి ఉంటుందన్నారు. పంటలన్నీ ఎండిపోయిన తర్వాత వర్షాలు వచ్చి ఉపయోగం ఏముంటుందని త్యాగిఅన్నారు.

ఎన్సీపి నేత శరద్ పవార్ మాట్లాడుతూ ఈ తీర్పు ఇండియా కూట మిపై ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు. పార్టీ అధ్యక్షుడు ఖర్గేను కలుసుకుంటున్నామని, క్షేత్ర స్థాయి వాస్తవాలపై చర్చిస్తామని అన్నారు. సమావేశం తర్వాతనే మాట్లాడతామన్నారు. రాహుల్ నిర్వహించిన భారత్‌జోడో యాత్రకు తెలంగాణలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

హిందీ బెల్ట్‌లో ఓటమిపైపార్టీ పునరాలోచన చేసుకోవాల్సి ఉంటుంది. కులగణన నిర్వహించాలన్న కూటమి డిమాండ్ కొంతమేర దెబ్బతీసిందనే చెప్పాలి. దీనివల్ల ఈపార్టీలు దళిత, గిరిజన వ్యతిరేకులన్న భావనను తీసుకువచ్చేందుకు బిజెపి కృషిచేసిందన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లలోని ఫలితాలు ఇందుకు నిదర్శనం అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న మధ్యప్రదేశ్‌లో బిజెపి తన స్థానాన్ని మెరుగుపరుచుకుందని కాంగ్రెస్ సీనియర్లు చెపుతున్నారు.

## ఓటమి తాత్కాలికమే!
### అన్నీ పరిష్కరిస్తాం.. మళ్లీ పగ్గాలుచేపడతాం: ఖర్గే

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఓట్లలెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక రాష్ట్రంలో అధికార పగ్గాలుచేపడుతుంటే ఇప్పటికే అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాలను చేజార్చుకుంది. రాజస్థాన్ పరంగా సిఎం అశోక్‌గెహ్లోత్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్‌పార్టీ ఓటమికి అంతర్గత కుమ్ములాటలేనని చెప్పాలి. అదేవిధంగా ఛత్తీస్‌ఘర్ కూడ అదేపరిస్థితి రాష్ట్రంలో భూపేష్ భాగెల్‌కు డిప్యూటిసిఎం సింగ్‌దేవ్‌నుంచి ఎప్పుడూ తలనొప్పులే ఎదురయ్యాయి. ఇక మధ్యప్రదేశ్ పరంగా చూస్తే బిజెపి ఐదోసారి పాలనపగ్గాలు చేపడుతోంది. కాంగ్రెస్‌నుంచే అధికారాన్ని కైవసం చేసుకున్న మధ్యప్రదేశ్‌లో ఈసారి కష్టపడినా హస్తం పార్టీకి అవకాశం రాలేదు. ఇక తెలంగాణలో అయితే పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ పునరాగమనం చేసింది. పార్టీ ఓటమి ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందించారు. ఈమూడు రాష్ట్రాల్లో మా పార్టీ పనితీరు నిరాశకలిగించిందని, అయితే అన్ని సమస్యలను పరిష్కరించుకుని పార్టీని మరోసారి పటిష్టంచేసుకుంటూ ఈమూడు రాష్ట్రాల్లో మళ్లీ అధికారంలోకి రాగలమని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే తన సోషల్‌మీడియా ఖాతాలో ట్వీట్‌చేసారు.

## ఇప్పటికైనా మారండి.. లేదంటే
# ప్రజలే బుద్ధిచెబుతారు



**బిజెపి కేడర్‌తో జరిగిన సమావేశంలోప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,డిసెంబరు 3:** ఇప్పటికయినా మీ పద్ధతులు మార్చుకోండి లేదంటే ప్రజలు మీకు బుద్ధిచెపుతారు అని మోడీ విపక్షాలకు వార్నింగ్ ఇచ్చారు. మూడు రాష్ట్రాల్లో బిజెపి గణనీయమైన విజయం సాధించిన అనంతరం బిజెపి కేంద్రకార్యాలయంలో పార్టీకేడర్‌ను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. అంతేకాకుండా ఇదే వేదికపైనుంచి విపక్షాలను హెచ్చరించారు. నేటి విజయం ఒక చరిత్రాత్మకమైనదని, అనూహ్యమైనదని సబ్‌కా సాథ్, సబ్‌కావికాస్ భావన అందరిలోను వచ్చిందని అన్నారు. భారత్ అభివృద్ధి నినాదం ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. నేటి మూడు రాష్ట్రాల విజయం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయానికి పునాదులు వేసిందని మోడీ అన్నారు. అణగారిన వర్గాల వాణి ఇపుడు స్వేచ్ఛగా వినిపిస్తుందని, నిజాయితీ, సుపరిపాలన గెలిచిందని మోడీ అన్నారు. నేటి విజయంతోనే ప్రజలు అవినీతి, బుజ్జగింపు, వంశపారంపర్య రాజకీయాలపట్ల ఏహ్యాభావంతో ఉన్నట్లు రుజువుచేసా యన్నారు. ఆదివారంనాటిఫలితాలు కాంగ్రెస్ పార్టీకి, కూటమికి ఒక గుణపాఠం వంటివని అవినీతి వ్యతిరేక ప్రచారానికి భారీ మద్దతు లభించిందని, అవినీతి నేతలతో జతకట్టి ఎవరైతే వెళుతున్నారో వారందరికీ ఓటర్లు స్పష్టమైన హెచ్చరికలు జారీచేసారని ఎద్దేవాచేసారు. అలాగే దేశవ్యాప్త కులగణనపైనా మోడీ మండిపడ్డారు. 2024 ఎన్నికలకోసం మాత్రమే ఈ నినాదంతెచ్చారని, కులం ప్రాతిపదికన దేశాన్ని చీల్చేకుట్రలు చేసారన్నారు. నాకు కేవలం నాలుగే కులాలున్నాయని, మహిళ, యువత, రైతులు, నిరుపేదలు ఇవే తనముందున్న కులాలని చెపుతూ వచ్చానని ఇప్పటికీ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్; ఛత్తీసఘర్ ప్రజలు బిజెపిపట్ల అభిమానం చూపించారని, తెలంగాణలో కూడా ప్రజలు బిజెపికి మరింతగా మద్దతు పలికారని అన్నారు. అలాగే తెలంగాణతో పార్టీకి తనకు ఉన్న అనుబంధం పటిష్టమైనదని, ఎవ్వరూ విడదీయరానిదని అన్నారు. బిజెపి ఈ రాష్ట్రంలో ప్రజలకోసం మరింతగా పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ సోదర సోదరీమణులు బిజెపికి గడచిన కొంతకాలంగా మద్దతునిస్తున్నారని, ఈ ఎన్నికల్లో ఆ మద్దతు మరింత పెరిగిందని ఇలాగే కొనసాగుతుందని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలకోసం మరింతగా కృషిచేస్తామని ఆయన సోషల్‌మీడియాలో సందేశం ఇచ్చారు.

## 6న ఇండియా కూటమి
# కీలక భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌సహా మూడు రాష్ట్రాల్లో బిజెపి ఆధిక్యంలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 6న ఇండియా కూటమి భాగస్వాములతో అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చింది. ద్రవిడ మున్నేట్ర కజగం, తృణమూల్ కాంగ్రెస్‌తో సహా కూటమి భాగస్వాములకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమాచారాన్ని అందజేశారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో బిజెపి ఘనవిజయం సాధించడంతో ఇండియా కూటమి తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి చర్చించనున్నట్లు సమాచారం. దేశంలో బిజెపిని ఓడించడమే ధ్యేయంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి పేరుతో ప్రతి పక్షాలన్నీ ఏకమైన విషయం విదితమే. బీహార్ సిఎం నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో మొదట భేటీ అయ్యారు. తర్వాత బెంగళూరులో జరిగిన సమావేశంలో ఇండియా కూటమిగా నామకరణం చేశారు.

# ఆ శాపమే కాంగ్రెస్‌ను ముంచేసింది

## కాంగ్రెస్ ఎంపి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల ఫలితాల తొలి ట్రెండ్ ప్రకారం బిజెపి ఆధిక్యం కొనసాగుతోంది. మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ వెనుకంజలో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీ ఎంపి, ప్రియాంకగాంధీ వాద్రా రాజకీయ సలహాదారు ఆచార్య ప్రమోద్ కృష్ణం కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన్‌ను వ్యతిరేకించడమే కాంగ్రెస్ పార్టీని ముంచేసిందన్నారు. గతంలో మహాత్మాగాంధీ బోధనలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీని కార్ల్ మార్క్స్ సిద్ధాంతానికి మద్దతివ్వడం, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమే శాపమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఓటమి కాదు. కూల్చివేస్తామని ప్రకటించిన వారికి కాంగ్రెస్ మద్దతిస్తోంది. సెక్యులరిస్ట్ మహాత్మా గాంధీని అనుకరించే కాంగ్రెస్ పార్టీ, సనాతన్‌ని వ్యతిరేకించడం శాపం అని పేర్కొన్నారు. హిందూ వ్యతిరేక మనస్తత్వం ఫలితమే ఇదని ప్రమోద్ కృష్ణం పేర్కొన్నారు. కాంగ్రెస్ మతాన్ని అగౌరవపరిచింది. సనాతన్ శాపం కారణంగా తాము ఓడిపోయాం అంటూ ట్వీట్‌లో ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు. భావాన్ని తెలియజేశాడు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మెజారిటీ మార్క్ దాటేసిన బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమంటూ బిజెపి సంబరాలు చేసుకుంటోంది.

దీంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న ట్రెండ్ ఈసారి కూడా రిపీట్ అయింది. ఇప్పటిదాకా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను కాదని బిజెపికి ప్రజలు పట్టం కట్టినట్లు కనిపిస్తోంది. 2018లో రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించి వసంధరా రాజే ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలోకి నెట్టింది. అశోక్ గెహ్లాత్ సిఎంగా ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఓడించి, అధికారాన్ని తిరిగి చేజిక్కించుకోవాలని బిజెపి చూస్తోంది. బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఝుల్రాపటన్ అసెంబ్లీ స్థానంలో భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థికంటే 53,193 ఓట్ల ఆధిక్యంలో విజయం సాధించారు. దీంతో తమ నేత మళ్లీ రాజస్థాన్ ముఖ్యమంత్రి కుర్చీని అధిరోహించాలని ఆమె విధేయులు కోరుకుంటున్నారు. బిజెపి ఎంపి దియా కుమారి విద్యాధర్ నగర్‌లో 71,368 ఓట్ల తేడాతో కాంగ్రెస్ సీతారాం అగర్వాల్‌పై విజయం సాధించారు. రాజకుటుంబానికి చెందిన కుమారి కూడా సిఎం రేసులో ఉన్న సంగతి తెలిసిందే. తన విజయం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె దేశవ్యాప్తంగా మోడీ సునామీ వస్తోందని వ్యాఖ్యానించారు.

## నా ఎత్తుపై వ్యాఖ్యలుచేసిన వారికి
# ప్రజలే జవాబు చెప్పారు

### ప్రియాంక వ్యాఖ్యలపై జ్యోతిరాదిత్య సింధియా



**భోపాల్, డిసెంబరు 3:** మధ్యప్రదేశ్‌లో బిజెపి ఐదోసారి పాలనపగ్గాలుచేపడుతుండటంపై పార్టీ శ్రేణులు సంబరాలుచేసుకుంటున్నాయి. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి బిజెపిలోకి వచ్చికేంద్రమంత్రి అయిన గ్వాలియర్ యువరాజు జ్యోతిరాదిత్య సింధియాపై ప్రియాంక గాంధీచేసిన వ్యాఖ్యలకు సింధియా గట్టి కౌంటర్ ఇచ్చారు. సింధియాపై ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ పొట్టివాడయిన సింధియాతో ఉత్తరప్రదేశ్‌లోకలిసి పనిచేసానని, పొట్టివాడే కానీ మరింతఅహంకారమని వాభాయ్ వాఅని వ్యాఖ్యలు చేసారు. కార్యకర్తలు ఎవరయినా ఆయనవద్దకువెళ్లాలంటే ముందు మహరాజ్ అని సంభోదించాలని లేదంటే వారి సమస్యలను అసలు పట్టించుకోరని, పరిష్కారం కానేకావన్నారు.

రాజరిక సాంప్రదాయాలనే సింధియా కొనసాగిస్తున్నారని, బ్రిటిష్ పాలనలో 1857 తిరుగుబాటులో ఇదే కుటుంబం బ్రిటిష్ వారి పంచన చేరిందని ఆమె విమర్శలుచేసారు. తిరిగి అదేవిధంగా సింధియా 2020లో కమల్‌నాథ్ ప్రభుత్వంపై తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని కూల్చారని, పార్టీకి ద్రోహంచేసారని ఆమె అన్నారు. అందుకుగాను ఆయనకు ఆపార్టీ కేంద్ర మంత్రిపదవి, రాజ్యసభ సభ్యత్వం ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై సింధియా స్పందించారు. ముందునుంచి కూడా తాను బిజెపి గెలుస్తుందని చెపుతూనే ఉన్నానని, గ్వాలియర్ మాల్వాప్రాంతంలో ప్రజలు బిజెపికే పట్టం కట్టారని, కొందరు నా ఎత్తుపై వ్యాఖ్యలు చేసారని, ఇపుడు తమ ప్రాంతప్రజలు ఇచ్చిన తీర్పుతో గ్వాలియర్ మాల్వాప్రజలు ఎంత ఎత్తయిన వారో తెలుస్తుందని ఎద్దేవాచేసారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలువల్లనే రాష్ట్రంలో ఐదోసారి ప్రజలు శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పట్టం కట్టారని గుర్తుచేసారు. గడచిన మూడేళ్లుగా తనను వెంటాడుతున్న అడ్డంకులన్నింటినీ అధిగమించానని ఇక రాష్ట్రంలో బిజెపి జనరంజక పాలన అందించ గలదని అన్నారు.

## సిఎం పదవికి
## గెహ్లాట్ రాజీనామా



**జైపూర్, డిసెంబరు 3:** రాజస్థాన్‌లో ఫలితాలు తారుమారుకావడం, అధికారపగ్గాలుచేపట్టే మెజార్టీ స్థానాలు బిజెపి పరం కావడంతో ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ తనపదవికి రాజీనామాచేసారు. తన రాజీనామాలేఖను గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రాను కలిసి అందచేసారు. మూడొంతులమెజార్టీతో బిజెపి అధికారపగ్గాలు చేపట్టేందుకు సిద్ధం అవుతోంది. పార్టీ ఘోరపరాజయానికి రాజస్థాన్ పార్టీలో ఉన్న అంతఃకలహాలేనని చెప్పకతప్పదు. ఇప్పటివరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగిన అశోక్ గెహ్లోత్ తన రాజీనామాలేఖను గవర్నర్ మిశ్రాకు అందచేసారు. మొత్తం 199 స్థానాలకు గాను జరిగిన ఎన్నికల్లో బిజెపి 114 స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ పార్టీ 70 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఇతరులు ఏకంగా 14 స్థానాల్లో గెలిచి తమ సత్తా చూపించారు.

# లోక్‌సభ ఎన్నికలపై బిజెపి ఫోకస్



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** హిందీ బెల్ట్‌లో మూడు రాష్ట్రాలను కైవసం చేసుకోవడం ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ మరింత బలోపేతం అవుతున్నదన్న సంకేతాలు బిజెపి కేడర్‌లోకి బలంగా పోయాయి. నాలుగు రాష్ట్రాల్లో మూడింటిని బిజెపి గెలుచుకోగా తెలంగాణ మాత్రం కాంగ్రెస్ కైవసంచేసుకుంది. బిజెపి విజయానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాపులారిటీ, ఆయన చరిష్మాయే కీలకం అని చెప్పాలి. హిందీ హార్ట్‌లాండ్ రాష్ట్రాల్లో పార్టీకి బలమైన స్థానిక నాయకులు లేదా సిఎం అభ్యర్థులు లేరు. అయినా బిజెపి గెలిచింది. అది కేవలం మోడీ వల్లనే అని చెప్పాల్సిందే. 2019లో 225 లోక్‌సభ స్థానాలకు గాను 177 స్థానాలను బిజెపి గెలిచిన హిందీ బెల్ట్‌లో బిజెపి ఆధిపత్యం సవాలుచేయడంలో కాంగ్రెస్ విఫలం అయింది. ఈ రాష్ట్రాల్లో అధికార వ్యతిరేక సెంటిమెంట్ లేదా రైతుల నిరసనలను కాంగ్రెస్ వినియోగించుకోలేకపోయింది. ఓటర్లను సమీకరించడంలోను, అంతర్గత సమస్యలను అధిగమించడంలో బిజెపి సంస్థాగత బలం కేడర్‌బేస్ స్పష్టంగా ఉంది. ఎంపిలో జాతీయ స్థాయి నేతలను నిలపడం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో సీఎంలను మారనచడం వంటి వ్యూహాత్మక ఎత్తుగడలను కూడా పార్టీ చేపట్టింది. రెండు దశాబ్దాలుగా పార్టీ అధికారంలో ఉన్న మధ్యప్రదేశ బిజెపికి కంచుకోటగా మారింది. 2022లో కర్ణాటక ఓటమి తర్వాత మధ్యప్రదేశ్‌లో బిజెపిపనితీరు మరింతగా మెరుగుపడి విజయం వైపు పరుగులు తీసింది. ఇపుడు అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోనికి తీసుకుంటే రాహుల్ గాంధీ దేశవ్యాప్త కులగణన పిలుపు ఇవ్వడం వల్ల ఒరిగిందేమీలేదు. ఆయన పిలుపు ఓటర్లను బిజెపి పార్టీనుంచి ప్రజలను దూరం చేయలేకపోయింది. బిజెపి తన ఒబిసిస్థావరం కాపాడుకోగలిగింది. ఎంపి, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్‌లలో ఒబిసి ఆధిక్యత ఉన్న చాలా స్థానాలను గెలుచుకుంది. బిజెపి గిరిజన ప్రజల ఓట్లను కూడా పొందింది. ఈ రాష్ట్రాల్లో రిజర్వు అయిన ఎస్టీ స్థానాలను గెలుచుకుంది. రెండుదశాబ్దాల అధికారవ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగిపొందలేకపోయింది. ఛత్తీస్‌గఢ్‌లో ఒకకీలకముఖ్యమంత్రిని కోల్పోయింది..కర్ణాటక, తెలంగాణల్లో గెలవడంద్వారా కాంగ్రెస్ దక్షిణాదిలో పుంజుకుంది. దక్షిణభారతదేశంలో కాంగ్రెస్‌కు బలమైన పునాది ఉంది. అయితే ఉత్తర భారతావనిలో బిజెపి తన సత్తా చాటుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగే పునర్విభజనవంటి అంశాలపై జాతీయ చర్చలనుప్రభావితం చేయవచ్చు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో పురుషులకంటే 18.3 లక్షల ఓట్లతో మహిళా ఓటర్లు కీలకపాత్ర పోషించారు. ప్రత్యక్ష నగదు బదలీని అందించే లాడ్లీ బెహనా వంటి పథకాలకు వారు ఆకర్షితులయ్యారు. ఉత్తరభారతంలో 2014నుంచి మహిళా ఓటర్లు బిజెపికి విధేయత చూపించారు. దీనితో సాంప్రదాయ రాజకీయాల దిశను మార్చింది. కొత్త తరగతి లబ్దిదారులను సృష్టించింది. కొన్ని రాష్ట్రాల్లో ఓడినప్పటికీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి బలమైన పార్టీగా మిగిలిపోయింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విజయంతో సంబరాలు చేసుకుంటున్నా సవాళ్లు ఎదుర్కొనక తప్పదు.

## యుద్ధం అనంతరం సరిహద్దుల్లో
## భద్రతా చర్యలకు ఇజ్రాయెల్ ప్రతిపాదనలు




**జెరూసలేం, డిసెంబరు 3:** భవిష్యత్తులో ఉగ్రవాదుల నుంచి తమ ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా ఉండాలని ఇజ్రాయెల్ కోరుకుంటోంది. ఇందుకోసం సరిహద్దు వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లపై తమ ప్రతిపాదనను అరబ్ దేశాలకు ఇజ్రాయెల్ తెలియజేసింది. కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. యుద్ధం ముగిసిన తర్వాత ఉగ్రవాదుల నుంచి మళ్లీ తమ ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా దాడులను నిరోధించేందుకు ఇజ్రాయెల్ ప్రణాళికలు రచిస్తోంది. అందుకోసం గాజా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై తమ ప్రతిపాదనను అరబ్ దేశాలకు తెలియజేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సీనియర్ సలహాదారుడు మార్క్ రెగెవ్ మీడియాకు వెల్లడించారు.

అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు సరిహద్దును దాటుకుని ఇజ్రాయెల్‌లో ప్రవేశించి ప్రజలపై మారణహోమం జరిపిన విషయం తెలిసిందే. 'సరిహద్దులను దాటుకుని హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లోకి చొరబడి ప్రజలను చంపారు. యుద్ధం ముగిసిన తర్వాత భవిష్యత్తులో ఉగ్రవాదులనుంచి మా ప్రజలకు ఎలాంటి ముప్పు కలగకుండా ఉండాలని కోరుకుంటున్నాం. అందుకోసం యుద్ధం ముగియగానే గాజా సరిహద్దుల నుంచి హమాస్‌ను తొలగించి.. దాడులను నిరోధించేలా ఆ ప్రాంతంలో పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలి. గాజా సరిహద్దులో పాలస్తీనా వైపుగా కట్టుదిట్టమైన భద్రతా బఫర్‌జోన్లను ఏర్పాటు చేయాలని ఇజ్రాయెల్ కోరుకుంటోంది. ఈ విషయంలో అరబ్ దేశాలతో భాగస్వామ్య పంచుకుంటాం' అని మార్క్ రెగెవ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో గాజాపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తోంది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# అత్యవసర సమాచారం వెంటనే అందాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 3 ప్రభాతవార్త : తుఫాన్ సమయంలో కంట్రోల్ రూమ్ విధులు ఎంతో కీలకమైనవని, అత్యవసర సమాచారాన్ని సంబంధిత అధికారులకు వెంటనే చేరవేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పశ్చిమ గోదావరి కలెక్టరేట్ లో 'మిచాంగ్' తుఫాన్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ఆదివారం రాత్రి ఆకస్మికంగా సందర్శించారు. తుఫాన్ అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ 08816 299219 ను జిల్లా ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ కంట్రోల్ రూమ్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలపడిన కారణంగా సోమవారం నుండి తుఫాను తీరం దాటే వరకు వర్షాలు, పెద్ద ఎత్తున గాలులు వీచే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి సమయంలో సహాయం అవసరమైన ప్రజలు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సహాయాన్ని కోరడం జరుగుతుందని, వారి వివరాలను, సమస్యను శ్రద్ధగా విని రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అనంతరం సంబంధిత అధికారులకు వెంటనే వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. జిల్లా అధికారుల ఫోన్ నెంబర్లు అన్ని సిద్ధంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. తుఫాను తీరం దాటే వరకు కంట్రోల్ రూమ్ విధులు చాలా అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సందర్శించిన సమయంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి వై.కె.వి అప్పారావు, కంట్రోల్ రూమ్ సిబ్బంది ఉన్నారు.

# మాసూళ్లు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి మంత్రి కారుమూరి



అత్తిలి – డిసెంబర్ 3( ప్రభాత వార్త ):రైతులు మాసూళ్లు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. తుఫాన్ నేపథ్యంలో మంత్రి కారుమూరి వరిగేడు , తిరుపతిపురం , బల్లిపాడు గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఆఫ్ లైన్ లో దగ్గరలో ఉన్న ఏ మిల్లుకైనా తరలించుకునే వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితులు దృష్ట్యా మిల్లర్లు రైతులకు సహకరించాలని కోరారు. గోనె సంచులకు



కొరతలేదని , అధికారులు రైతులకు అవసరమ్కైన సహకారాన్ని అందించాలని ఆదేశించారు.తుఫాను వల్ల భారీవర్షం పడే అవకాశం ఉన్నందున నూర్చిన ధాన్యాన్ని కప్పకుండా మిల్లులకు తరలించాలన్నారు. కోయటానికి సిద్ధంగా ఉన్న చేలను మూడు రోజులు వాయిదా వేసుకోవాలని సూచించారు. మంత్రి వెంట పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శివరామ ప్రసాద్ , తాసిల్దార్ ఏవి రామాంజనేయులు వ్యవసాయాధికారి టికే రాజేష్ పాల్గొన్నారు.

# ఈతకోట తాతాజీ ఆధ్వర్యంలో బిజెపి విజయోత్సవ వేడుకలు



తాడేపల్లిగూడెం, డిసెంబర్ 3, ప్రభాతవార్త: 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్ గా భావిస్తున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా తాడేపల్లిగూడెంఅసెంబ్లీ బిజెపి పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ ఆధ్వర్యంలో స్థానిక కృష్ణ దేవరాయ సర్కిల్ లో ఆదివారం రాత్రి పెద్దఎత్తున బిజెపి నాయకులు విజయోత్సవం చేసుకున్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్గడ్ రాష్ట్రాల్లో బిజెపి విజయ%శీ% పట్ల బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈతకోట భీమశంకర రావు (తాతాజీ) ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో ఘనంగా విజయోత్సవ వేడుకలు జరిగాయి. బాణా సంచాలు కాల్చి, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని, అందుకే మూడు రాష్ట్రాలలో బిజెపి కి అధికారం ఇచ్చారన్నారు. 2024 లో పార్లమెంట్ ఎన్నికలలో దేశ వ్యాప్తంగా 420 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పసుపులేటి వెంకట రామారావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నరిసే సోమేశ్వరరావు, అయినం బాలకృష్ణ , ముప్పిడి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తుఫానుతో స్పందనరద్దుచేసిన కలెక్టర్ ప్రశాంతి




భీమవరం డిసెంబర్ 3 ప్రభాతవార్త :తుఫాను హెచ్చరికలు నేపథ్యంలో సోమవారం జరగవలసిన జిల్లా స్పందన కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంతి ప్రకటించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్ర తుఫాన్ గా బలపడినందున సంగతి తెలిసిందే. ప్రజలు అధికారుల తుఫాను హెచ్చరికలను పాటిస్తూ ఇంటి వద్దనే ఉండాలని, జిల్లా కేంద్రానికి రేపు ఎవరు రావద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం...

ఆకివీడు. డిసెంబర్3. ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రివర్యులు కనుమూరు బాపురాజు హర్షం వ్యక్తం చేశారు. ఐ భీమవరంలో తన నివాసంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపిరాజు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించటం పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ దేశంలో బలపడుతుందని దేమా వ్యక్తం చేశారు. ఉండి నియోజకవర్గ ఇన్చార్జి గోపాలకృష్ణ రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని గుర్తు చేశారు. పీసీసీ కార్యవర్గ సభ్యులు అంక్యం సీతారాం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక బలమైన పార్టీ అని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ సారధ్యంలో పనిచేయటం ఎంతో ఆనందంగా ఉ ందన్నారు. ఆకివీడు మండల అధ్యక్షులు చింత ఆదిశేషు మాట్లాడుతూ ప్రజల అకాంక్షాల మేరకు పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేయటం అదృష్టమన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ఆంధ్రప్రదేశ్లో విజయానికి నాంది ఆ ని గుర్తు చేశారు. అనంతరం బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాసూళ్లు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు పటిష్ట చర్యలు : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త–ఏలూరు : మిచాంగ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా మాసూళ్ళు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు తరలించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. తుఫాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా యంత్రంగా అప్రమత్తమై అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని పూర్తిగా అఫ్ లైన్ చేసి తగిన జాగ్రత్తతో రైసు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం ఇప్పటివరకు 18,000 మెట్రిక్ టన్నుల కోత కాబడిన ధాన్యానికి కావలసిన గోనే సంచులు, వాహనాలు మరియు ముఠా కూలీలను అమర్చి ఇప్పటివరకు 7,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించటం జరిగిందన్నారు. మిగిలిన ధాన్యానికి కూడా గోనే సంచులు మరియు రవాణ వాహనాలు సమకూర్చి పూర్తిగా తరిలించుటకు తగిన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుట కొరకు జిల్లా యంత్రాంగం వారు క్షేత్ర స్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. వారి ద్వారా ధాన్యానికి ఎటువంటి నష్టం కలగకుండా తగిన చర్యలు తీసుకొని రైతులకు ఎటువంటి ఇబ్బంది కలకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. అంతే కాకుండా రైతులు ధాన్యం భద్రపరచుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకొని ధాన్యానికి నష్టం కలగకుండా చూసుకోవాలని కోరారు. వరి కోతలు వర్షాలు తగ్గే వరకు వాయిదా వేసుకోవాలని రైతులకు సూచించారు. జిల్లాలో ఖరీఫ్ పంట కాలము 2023 24నకు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియకు జిల్లాలో 261 అర్బికెలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా గుర్తించి 133 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ చేపట్టి ఇప్పటి వరకు 12,408 మంది రైతుల నుంచి 203.25 కోట్ల రూపాయల విలువైన 93,090 మెట్రిక్ టన్నుల ధాన్యమును కనీస మద్దతు ధరకు సేకరించడం జరిగిందనీ కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ప్రస్తుతం 152 కోట్ల రూపాయలు రైతుల యొక్క వ్యక్తిగత ఖాతాకు జమచేయడం మరియు సేకరించిన ధాన్యమును జిల్లాలోని వివిధ రైస్ మిల్లులకు ఆన్లైన్ రాండమైజేషన్ ద్వారా రవాణా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.


# ప్రతి గింజ ప్రాణమే......

- డెల్టాలో మొదలైన వర్షం
- పగలంతా భారీ గాలులు
- రైతు ముంగిట ముసురు





ప్రభాతవార్త నరసాపురం : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ మిచాంగ్ మీద పడబోతోంది ఆదివారం రాత్రి వర్షం జోరు మొదలైంది పగలంతా భారీగా వీచాయి తెలుగువారికి ముఖ్యమైన తెలంగాణలో ఓవైపు ఎన్నికల కోలాహలం ఇక్కడ వాయుగుండం ప్రభావం ప్రతి ఒక్కరిలోనూ మారింది. వర్షం కారణంగా వరి పంట నష్టపోకుండా ధాన్యం కోసినట్లయితే వెంటనే మిల్లులకు పంపేలా ఏ ఒక్క గింజ కూడా నష్టపోకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు జోరు వానలో హోరుగాలిలో అధికారులు పంటక్షేత్రాల్లోనూ సముద్ర ప్రాంతంలోముమ్మరంగా పర్యటించి రైతుల్లో ధైర్యాన్ని నింపారు కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఆర్డీవోలు తీరం వెంబడి పర్యటించారు. ప్రస్తుతం తుఫాను మద్రాసుకు ఆగ్నేయంగా 290కిమీ దూరంలో, బాపట్లకు,మచిలీపట్నంకు దక్షిణ ఆగ్నేయంగా 530కిమీ దూరంలో కేంద్రీకృతం అయ్యిఉ ంది.రేపు ఉదయానికి తీవ్రతుఫాను బలపడే అవకాశం ఉ ంది.మనం చెప్పిన విధంగా నే 5తారీకు బాపట్ల–మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరందాటే సమయంలో



రేపల్లె,అవనిగడ్డ మండలాలలో అలలు ఎగిసిపడే అవకాశం ఎక్కువ గా కనిపిస్తుంది.

ఈరోజు మార్నింగ్ సమయం లో అక్కడక్కడ వర్షాలు నమోదయ్యాయి కానీ అసలైన వర్షాలు మనం నవంబర్ 26 నుంచి డిశంబర్ 4,5 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదవుతాయి అని చెప్పడం జరిగింది. ఈరోజు రాత్రి, అర్ధరాత్రి, సమయంలో వర్షాలు ప్రారంభం అవుతాయి ఈ వర్షాలు కృష్ణా, గుంటూరు, బాపట్ల, రేపల్లె, విజయవాడ, ఏలూరు, గుడివాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం జిల్లా లో అన్నీ భాగాల్లో కి వర్షాలు విస్తరిస్తాయి. భారీ వర్షాలు అనేవి రేపు, ఎల్లుండి గాలులు గంటకి 65–70కిలోమీటర్లు . డిశంబర్ 6, 7 అక్కడక్కడ వర్షాలు మాత్రమే నమోదవుతాయి. తుఫాన్ హెచ్చరికలతో అధికారుల అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో ఎం అచ్యుత అంబారిష్ అన్నారు తుఫాను హెచ్చరికలతో ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆర్డీవో కార్యాలయంలో రెవిన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, ఆరోగ్యశాఖ మత్స్యశాఖ, వ్యవసాయ శాఖ, విద్యుత్, ఇరిగేషన్, డ్రైనేజ్ శాఖ గ్రామీణ నీటిపారుదల, మున్సిపల్ శాఖ అధికారులతో ఆదివారం ఆర్డీవో ఎం అచ్యుత అంబారిష్ తన ఛాంబర్ లో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం తుఫానుగా మారి తీవ్ర ప్రభావం చూప నున్న నేపథ్యంలో అధికారులు ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు పై ఆయన పలు సూచనలు జారీ చేశారు. ముందుగా తీర ప్రాంతం ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. తుఫాను ప్రభావం తగ్గేంత వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. పేరుపాలెం ప్రాంతానికి బీచ్ సందర్శకులు వెళ్లకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని చెప్పారు. తుఫాను కారణంగా ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టములు జరగకుండా ముందుగా జాగ్రత్త పడాలని ఆయన అన్నారు. పశువులు ను నష్టపోకుండా చూడాలన్నారు. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, వికలాంగులను ముందుగా గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆయన చెప్పారు. తుఫానును ఎదుర్కొనేందుకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. తుఫాను కారణంగా బలమైన గాలులు వీచి, భారీ వర్షములు కురవడం వలన విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవలని అంతరాయం కలిగిన చోట వెంటనే పునరుద్ధించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను అధిక వర్షాలు కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి కాలువలు, ఏటిగట్లు బలహీనంగా ఉన్న చోట పటిష్టంగా చేయాలని కావలసిన మెటీరియల్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని ఇరిగేషన్, డ్రైనేజీ రెవిన్యూ శాఖలను ఆయన ఆదేశించారు. తుఫాను సమయంలో బలమైన గాలులు వీచటం వలన రహదారులపై భారీ





వృక్షములు కులడం జరిగే ప్రమాదం ఉందన్నారు. వాటి వల్ల ట్రాఫిక్కు అంతరాయం జరగకుండా వెంటనే పునరుద్ధించుటకు కటింగ్ మిషన్లు, క్రేన్లు, అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. త్రాగునీరు కలుషితము కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్,పంచాయతీరాజ్ శాఖలను ఆయన ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులు ఆయన ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరు ఉండకూడదని అన్నారు. చౌక డిపోల షాపుల్లో నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని ఆయా శాఖ అధికారులు ఆదేశించారు. తుఫాను ప్రభావము వలన ప్రభుత్వ ఉద్యోగులు అందుబాటులో ఉండాలని సెలవులు రద్దు చేయటం జరిగినదని ఆయన చెప్పారు. నరసాపురం



డివిజన్ లో అన్ని తాసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసేమని ఆర్డీవో ఎం అచ్యుత అంబారిష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ పి డి వి. విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వాకపల్లి ప్రసాదు, తాసిల్దార్లు ఎస్ ఎం పాజిల్, జి అనిత కుమారి,ఎంపీడీవోలు యు .బాబ్జి రాజు , వీకె వీరభద్రరావు, మత్స్య శాఖ ఇన్చార్జి ఏడి ఏడుకొండలు, రాంబాబు, కె. భారతి, వ్యవసాయ శాఖ అధికారులు కె .రాజశేఖర్, ఎస్ అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

# వరుస తుపానులతో రైతాంగం విలవిల

## - మచిలీపట్నం వద్ద తీరం దాటనున్న మిచాంగ్
## - వరి, మొక్కజొన్న, పొగాకు, పత్తి, అరటి పంటల రైతులు ఆందోళన



నూజివీడు, డిసెంబరు03 ప్రభాతవార్త: ఈ ఏడాది వరుసుగా తుఫానులు రావడంతో జిల్లా రైతాంగం విలవిలాడుతుంది. ఒకవైపు పెట్టుబడి ఖర్చులు భారీగా పెరిగి ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు వరుసగా అల్ప పీడనం, తుపానులు రావటంతో రైతాంగం కంటిమీద కునుకు లేకుండా పోతుంది. అప్పులు చేసి పంటలు సాగు చేస్తుంటే ప్రకృతి తుఫానుల రూపంతో రైతన్నల వెన్ను విరుస్తుంది. కొన్ని రకాల పంటలు తుది దశలో ఉండగా మరికొన్ని సాగు ప్రారంభంలో ఉన్నాయి. తుఫాను ప్రభావంతో నూజివీడు డివిజన్లో పలు ప్రాంతాలలో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తుఫాను ప్రభావం కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీంతో రైతుల గుండెల్లో ఆందోళన కొనసాగుతుంది మిర్చి, పొగాకు, పత్తి, మినుము, మొక్కజొన్న, వరి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. వర్షం ఎక్కువగా ఉ ంటే ఈ పంటలు తడిసి పాడైపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట చేతికి అంద వచ్చిందని వర్షం కారణంగా పంట నాణ్యత దెబ్బతింటుందని వారు ఆందోళన చెందుతున్నారు. పొగాకు పంట మొక్క దశలోనే ఉందని వర్షంలో తడవడం వేరు కుళ్ళు తెగులు వ్యాపించి పంటలు పాడైపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు. పంట చేతికొచ్చే సమయానికి ఈ అకాల వర్షాలతో పండిన పంట చేతికి వస్తుందో, రాదో తెలియక రైతులు మానసిక వేదన చెందుతున్నారు. ఎకరానికి రూ. 20 వేల నుంచి, రూ 30 వేల వరకు పెట్టుబడి ఖర్చు కాగా కౌలు రైతులకు అదనంగా మరో రూ .30 వేలు ఖర్చవుతుంది. వర్షం అధికంగా ఉంటే రైతులకు నష్టం భారీగా ఉంటుందని వారు ఆందోళన చెందుతున్నారు. నూజివీడు డివిజన్లో చింతలపూడి, లింగపాలెం చాట్రాయి, ముసునూరు,పెద్దవేగి మండలాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బోరు బావుల ద్వారానే అధికంగా సాగు కొనసాగుతుంది. రైతులు సాగు ఖర్చులు కూడా రెట్టింపుగా ఉ న్నాయి. కోవిడ్ అనంతరం ఎరువులు ,పురుగుల మందుల ధరలకు రెక్కలు వచ్చాయి. వ్యవసాయ ఖర్చులు భారీగా పెరగటంతో రైతులకు అధికంగా నష్టాలు వస్తున్నాయి. అయినప్పటికీ రైతుకు తెలిసింది వ్యవసాయం మాత్రమే కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నష్టాల్లో కొనసాగుతూ జీవనాన్ని ముందుకు సాగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వివిధ పథకాల ద్వారా రాయితీలు అందజేస్తున్నప్పటికీ రైతులకు అది సరిపోవటం లేదు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. పొగాకు, మిర్చి పంటలకు రకాల తెగులు వ్యాపించి ఇప్పటికే పంటలు పాడైపోవడంతో ఆ పంటను దున్నేసి రైతులు వేరే పంటను సాగు చేస్తున్నారు. మరల మిచాంగ్ తుఫాను రూపంలో రైతులపై ప్రకృతి మరోసారి కన్నెర చేస్తుండటంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. ఈ ఏడాది పెట్టుబడి ఖర్చులు భారీగా పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు వర్షం దెబ్బతింటే మరలా మూడోసారి సాగు చేయాల్సి వస్తుందంటున్నారు. ఈ కారణంగా వచ్చే ఆదాయం కంటే పెట్టుబడి ఖర్చు ఎక్కువ అవుతుందని వారు చెబుతున్నారు. కానీ భూమిని నమ్ముకుని వ్యవసాయం చేసుకుంటున్న తమకు వేరే మార్గం లేదని నష్టాలు వచ్చినప్పటికీ పంటలు సాగు చేయక తప్పదు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలు దెబ్బతిన్న రైతులు అందరికీ నష్టపరిహారం అందజేసి తమను ఆదుకోవాలని అంటున్నారు.

## కోసిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలకు తరలించండి. : జేసీ



అత్తిలి – డిసెంబర్ 3( ప్రభాత వార్త ):రైతులు కోసిన ధాన్యాన్ని తక్షణమే రైతు బరోసా కేంద్రాలకు తరలించు కోవాలని, రైతులు వరి కోతలను మూడు, నాలుగు రోజులు వాయిదా వేసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించారు. అత్తిలి మండలం మంచిలి, సిన్నెరపురం, కంచుమర్రు గ్రామాలలో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడారు. ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, అధికారులను మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కమిటీలు వేసామని క్షేత్రస్థాయిలో అధికారులు ఉండి రైతులకు ఏ ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఇంకా కోతలు కొయ్యని వరి పొలాలను మరో నాలుగు రోజులు వాయిదా వేసుకోవాలన్నారు.ఎక్కడ ఏ రైతుకు ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా క్షేత్రస్థాయిలో ఉండి పరిశీలన చేసుకోవాలన్నారు. ఆరుబయట ధాన్యాన్ని రైతుల ఆరబోసు కోకుండా సురక్షిత ప్రాంతాలలో ఆరబెట్టుకొని వెనువెంటనే రైతు భరోసాల కేంద్రాల ద్వారా రైసు మిల్లర్లకు తరలించాలన్నారు. పుకార్లను, వదంతులను నమ్మవద్దని అధికారులు సూచనలు, సలహాలు పాటించాలని తుఫాన్ వలన ఏటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా జాయింటు కలెక్టరు సుందర్ రెడ్డి తెలిపారు. జిల్లా జాయింటు కలెక్టరు వెంట సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి శివరామ ప్రసాదు , తహశీల్దారు ఏవి రామాంజనేయులు, వ్యవసాయ శాఖ అధికారి రాజేష్, రైతు భరోసా కేంద్రం, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో స్కూల్ బస్సు డ్రైవర్ మృతి

అత్తిలి – డిసెంబర్ 3 (ప్రభాత వార్త ):తణుకు నుండి ఉండ్రాజరం వైపు బైక్ పై వస్తున్న వ్యక్తి ఉండ్రాజవరం హైస్కూల్ వద్ద ప్రమాదానికి గురయ్యాడు.అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉండటం తో తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేర్చారు. జిల్లా ఆస్పత్రి తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు వెంటిలేటర్ లో ఉంచ గా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడు వేలివెన్ను శశి స్కూల్ బస్సు డ్రైవర్ గా పనిచేయుచున్నాడని బంధువుల ఇంటికి వెళుతూ మార్గమధ్యంలో ప్రమాదానికి గురై మృతి చెందాడు.

## వన సమారాధనలో పాల్గొన్న మంత్రి కారుమూరి

అత్తిలి – డిసెంబర్ 3( ప్రభాత వార్త ):రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తణుకు నియోజక వర్గం లో పలు సంఘాల వారు నిర్వహించిన కార్తీక వన సమారాధనలలో పాల్గొన్నారు. అత్తిలి పట్టణంలో శ్రీ లక్ష్మీగణపతి మిల్క్ పార్లర్ నూతన వ్యాపార ప్రారంభోత్సవం చేశారు. అత్తిలి మార్కెట్ యార్డ్ నందు యాదవుల కార్తీకమాస వనసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. తణుకు పట్టణంలోని ఇరగవరం రోడ్డు, లక్ష్మణరావు లే–అవుట్ లో నిర్వహించిన శెట్టిబలిజ సంఘం వారి వనభోజనాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. తణుకు పట్టణం బీసీ కళ్యాణ మండపంలో బ్రాహ్మణ సంఘం వారి వనభోజనాలు" కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25 వ కార్తీక లక్ష బిల్వ పత్రి పూజ


అత్తిలి – డిసెంబర్ 3( ప్రభాత వార్త ) : అత్తిలి లో గల ఉమా సిద్దేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం 25 వ కార్తీక లక్ష బిల్వ పత్రి పూజా కార్యక్రమం భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు ఐలూరి రాజశేఖర శర్మ తెలిపారు. ఏకాదశ రుద్రాభిషేకం , లక్ష బిల్వార్చన సూర్య నమస్కారాలు , లక్ష కుంకుమార్చన సుందరకాండ పారాయణం , రుద్ర హెూమం , పూర్ణాహుతి , జ్యోతిర్లింగార్చన , శాంతి కళ్యాణం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. .

## పేద మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారు: ఆరిమిల్లి



అత్తిలి – డిసెంబర్ 3( ప్రభాత వార్త ):బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 8వ రోజు అత్తిలి గ్రామంలో గాంధీ నగర్, రామన్నపేటల్లో తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఈరోజు ఎక్కడికి వెళ్ళినా పేద దిగువ మధ్యతరగతి కుటుంబాల వారందరు వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాధలు పడుతున్నట్లు కనిపిస్తుందని అన్నారు. కరెంట్ బిల్లులు పెరిగిపోవడం , నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం, పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల భారమైపోయి కుటుంబాన్ని నడపడం కష్టంగా ఉందని మహిళలందరూ చెప్పారన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత వచ్చే ప్రయోజనాలను ప్రతి ఇంటికి వెళ్లి చెప్పుతున్నా మన్నారు. గాంధీ నగర్ లో స్థానిక నాయకులు కవ్వాల నాగులు, కలిదిండి పెద్దిరాజు ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి రాధాకృష్ణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోఅత్తిలి మండల పార్టీ అధ్యక్షులు అనాలా ఆదినారాయణ, అత్తిలి మాజీఎంసి చైర్మన్ లు పోలిశెట్టి చంటి, దాసం బాబ్జి, మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ,అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షులు వర్రి శ్రీను, అత్తిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోలిశెట్టి చందు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొరిపల్లి హరి, పట్టణ అధ్యక్షులు పూతినీడి శ్రీనివాస్, కవ్వాల నాగయ్య, బొడ్డు శ్రీను, బొడ్డు చిన్న వెంకన్న, దారం వెంకన్న, కవ్వాల అర్వాల్, కవ్వాల గోగులు, బొడ్డ వెంకన్న, బొడ్డు గోగులు, మర్రి సుబ్రహ్మణ్యం, కావురుగిరి రామకృష్ణ, పసుపులేటి సూరిబాబు, కలిదిండి పాపారావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రక్రియ సక్రమంగా జరగాలి : డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్



ప్రభాతవార్త–పెదపాడు : కొత్త ఓటర్ నమోదు ప్రక్రియ సక్రమంగా జరగాలని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ పోలింగ్ బూత్ స్థాయి అధికారులను అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు రెండు రోజుల నుంచి ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియ జరుగుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా పెదపాడు మండలం ప్రత్యేక అధికారైన డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్ నమోదు ప్రక్రియను పరిశీలించి బూత్ స్థాయి అధికారులకు సూచనలు చేసారు. సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొత్త ఓటర్ నమోదు ప్రక్రియ ప్రత్యేక శిభిరం ఆదివారంతో ముగిసినా ఈ నెల 9 తారీఖు వరకు దరఖాస్తులు తీసుకుంటామని, 01 జనవరి 2024 నాటికీ 18 సంవత్సరాలు పూర్తి కావస్తున్న యువకులు ఫారం–6తో పాటు అడ్రస్ ప్రూఫ్, పుట్టిన తేదీ, ఫోటో తదితర ఆధారాలు బూత్ స్థాయి అధికారులకు సమర్పించి కొత్త ఓటరుగా నమోదు చేయించుకో వచ్చున్నారు. దూరప్రాంతంలో ఉన్నవారు సర్వీస్ పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కొత్త ఓటర్స్ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ విషయంలో ఎవరికైన సమాచారం, సహాయం కావాలంటే డీపీఓకి 9849903321కి సంప్రదించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ జీ.విజయకుమార్, ఎంపీడీఓ యస్. సూర్యకుమార్, వీఆర్వో శివ, బియల్ఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయంతో జిల్లా బిజెపి కార్యాలయం వద్ద

### బిజెపి నాయకులు సంబరాలు



ప్రభాతవార్త–ఏలూరు : భారతీయ జనతా పార్టీ ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్లో ఘనవిజయం తెలంగాణలో గౌరవప్రదమైన ప్రదర్శనతో ఏలూరు జిల్లా బిజెపి నాయకులు ఆదివారం సంబరాలు నిర్వహించారు. జిల్లా బిజెపి కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో బిజెపి విజయంతో బిజెపి నాయకులు, కార్యకర్తలు పరస్పరం స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చి, మోడీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల ఫలితాలు చాటి చెప్పేదొకటే అని దేశ ప్రజలందరూ కూడా నరేంద్ర మోడీ గారి నాయకత్వం పట్ల పూర్తి నమ్మకంతో ఉన్నారని,దేశంలో జరుగుతున్న అభివృద్ధి ఆగకుండా ఉండాలంటే బిజెపి మరోసారి అధికారంలో కొనసాగాలని భారతీయులంతా భావిస్తున్నారన్నారు. బిజెపి విజయం కోసం పాటుపడిన బిజెపి కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్లో కూడా బిజెపి విజయ ఢంకా మోగించేలా కృషి చేస్తామని గారపాటి చౌదరి అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబికా కృష్ణ మాట్లాడుతూ మోడీ హయాంలో దేశం అభివృద్ధిలో దూసుకు వెళ్తుందని, ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.కృష్ణ ప్రసాద్, సుధాకర్ కృష్ణ, బురగం వెంకటలక్ష్మి జిల్లా ప్రధాన కార్యదర్శి నడపన భాస్కర్, ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాది రాంబాబు, నాగం శివ పలువురు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మిచాంగు తుఫాన్

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం గత 06 గంటల్లో వేగంతో వాయువ్య దిశగా కదిలి, పుదుచ్చేరికి తూర్పు–ఆగ్నేయంగా 300 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 310 కి.మీ, నెల్లూరుకు ఆగ్నేయంగా 440 కి.మీ, బాపట్లకి 550 కి.మీ దక్షిణ–ఆగ్నేయంగా మరియు దక్షిణ–550 కి.మీ. మచిలీపట్నానికి ఆగ్నేయం కేంద్రీకృతమై వాయువ్య దిశగా పయనిస్తూ, మరింత బలపడి, డిసెంబర్ 4వ తేదీ మధ్యాహ్నానికి దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ మరియు ఉత్తర తమిళనాడు తీరాలకు ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతం చేరుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత, ఇది దాదాపు ఉత్తరం వైపుకు దాదాపు సమాంతరంగా మరియు దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరానికి దగ్గరగా కదులుతూ, నెల్లూరు మరియు మచిలీపట్నం మధ్య దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాన్ని డిసెంబర్ 5వ తేదీ ముందురోజు తుఫానుగా దాటుతుంది, గరిష్టంగా గంటకు 80–90 కి.మీ వేగంతో 100 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. .


**వార్త**

**విలేకరులు కావలెను**

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## తుఫాన్ ప్రభావం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి



చాట్రాయి, డిసెంబర్3, ప్రభాతవార్త : వాతావరణ శాఖ తుఫాను ప్రభావం ఉంటుందని సూచిస్తున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ చెప్పారు. ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నందున ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు పాటించి సురక్షిత ప్రదేశానికి ధాన్యాన్ని చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వరి కోతలు రెండు రోజులు వాయిదా వేసుకోవాలని వంట నష్టపోకుండా చూసుకుంటే మేలని ఆయన చెప్పారు. ముందుగానేవర్షం వచ్చే పరిస్థితి ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నందున రైతులు మేలుకోసమే వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ టార్పలిన్ పట్టాలను సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రత్యేక ఓటర్ల నమోదు జాబితా పరిశీలన




ముదినేపల్లి డిసెంబర్ 3 (ప్రభాతవార్త). ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలంలోని పెద్దగున్నూరు గ్రామంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు డిసెంబర్ 2,3 తారీఖు లలో ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఓటర్ల జాబితాలో ఇంటి నెంబర్లు పరిశీలన మరియు చనిపోయిన వ్యక్తులను ఓటర్ జాబితా నుంచి తొలగించడం. మరియు నూతన ఓటర్ల నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఓటర్ల పరిశీలన అధికారి మరియు అన్న, గ్రామ రెవెన్యూ అధికారి ఏడుకొండలు, మరియన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలీల వన సమారాధన



ముదినేపల్లి డిసెంబర్ 3 (ప్రభాతవార్త). వైఎస్సార్సీపీ పార్టీ సీనియర్ నాయకురాలు. తిరువీధుల శారద ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో పద్మశాలి వీధి లో పెద్ద రావి చెట్టు దగ్గర జరిగిన. కైకలూరు నియోజకవర్గం పద్మశాలి కుల కార్తీక వన సమారాధన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం కుల పెద్దలు తిరువీధుల శారద కు శాలువాతో సత్కరించారు. ఈ కార్ర్యమానికి సుమారుగా పది వేలు మంది పైచిలుకు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ సంజీవ్



ప్రభాతవార్త–ఏలూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన ముంగర సంజీవ్ కుమార్ ఆదివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ ని జడ్పీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భముగా చైర్ పర్సన్ దంపతులను ముంగర సంజీవ్ కుమార్ దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల చింతలపూడిలో కాంగ్రెస్ల విజయోత్సవ ర్యాలీ.



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 3: కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా చింతలపూడి కాంగ్రెస్ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారుముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో చింతలపూడి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుందర్ రావు పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## రామకోటయ్యకు చిన్నంపేటలో ఘన స్వాగతం

### - జగనన్నకు గుర్తు చేద్దాం కార్యక్రమానికి రూపకల్పన



చిన్నంపేట(చాట్రాయి), డిసెంబర్3, ప్రభాతవార్త : చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామానికి ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్యకు ఆ గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. సుమారు వెయ్యి మందికి పైగా రామకోటయ్య జిందాబాద్ అంటూ పూలు చల్లుకుంటూ సభాస్తలికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గం లో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని చాట్రాయి మండలం నుండే మొదలు పెట్టాలని ఆలోచనలో ఉన్నట్టు చెప్పారు. దీనిలో ఎవరిని విమర్శించడం లేదని గతంలో అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు జగనన్నకు గుర్తు చేద్దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ఎన్నో హామీ ఇస్తారని వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత గ్రామస్థాయిలో సర్పంచులు ఎంపీటీసీలు స్థానిక శాసనసభ్యులకు తెలియ చెప్పాలని ఆయన ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి పరిష్కారం చేయాల్సి ఉంటుందనిచెప్పారు. ఈ ప్రక్రియ గ్రామంలో నియోజకవర్గంలో జరిగిందా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకే జగనన్నకు గుర్తు చేద్దాం కార్యక్రమాన్ని నిర్వహించి నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. చాట్రాయి మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని ముఖ్యంగా చిన్నంపేట వాసులు మెట్ట ప్రాంతానికి ఎంతగానో ఉపయోగపడే చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేస్2 పనులపై కూడా దృష్టి పెడతానని చెప్పారు. ఓట్లు వేయించుకునే అభివృద్ధి చేయకుంటే నిలదీసి అడిగే విధానం రావాలని అప్పుడే నాయకులలో మార్పు వచ్చి అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. హామీ ఇచ్చిన పని చేయకుంటే గ్రామాలకు వచ్చినప్పుడు నిలదీస్తే నాయకులు భయపడి హామీ నెరవేర్చాకే గ్రామాల్లోకి అడుగు పెడతారని పిలుపునిచ్చారు. తాను గతంలో 2009 నుండి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉన్నానని ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని చెప్పారు. ముఖ్యంగా యువత చైతన్యం కావాలని అప్పుడు గ్రామాల్లో మార్పు తప్పకుండా వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ నాగమల్లేశ్వరరావు, సుజనరావు, సుందర్ రావు , గోళ్ళ సురేష్, అత్తునూరి సుబ్బారెడ్డి, మేకల చందు, కొమ్ము ఆనందం, సిద్ధార్థ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వందలాది మంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో అవకతవకలు ఉంటే చర్యలు

### - సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర



చాట్రాయి, డిసెంబర్3, ప్రభాతవార్త : ఓటర్ జాబితాలో ఎటువంటి అవకతవకలు ఉన్నా చర్యలు తప్పవని నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేందర్ చెప్పారు. ఆదివారం పోలింగ్ బూత్ లలో జరుగుతున్న ఓటర్ జాబితా కార్యక్రమాలను ఆయన కృష్ణారావు పాలెం గ్రామంలో పరిశీలించారు.నూతనంగా ఓటు నమోదు చేసుకునేందుకు, ఓటరు జాబితాలో చేర్పులు మార్పులు చేసుకునేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పోలింగ్ బూత్ లలో ఓటు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ బూత్ ల వద్ద బి ఎల్ వో లు సిద్ధంగా ఉంటారని ప్రజలు ఓటు అడ్రస్ మార్పు చేసుకోవాలన్న పేరు నమోదులో తప్పు ఉన్న లేక చనిపోయిన వారిని ఓటరు జాబితాలో నుండి తొలగించాలన్న బూత్ లెవెల్ అధికారులు చేస్తారని చెప్పారు. ముఖ్యంగా అన్ని రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లు కూడా వచ్చి సవరణలను సరిదిద్ది సహకరించాలని ఆయన కోరారు. ఓటు నమోదు ఓటు తొలగింపు కార్యక్రమంలో రాజకీయ పార్టీ నాయకులు తగు సమాచారం ఇచ్చి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. డూప్లికేట్ ఓట్లు ఉన్న రాజకీయ పార్టీలు ఏజెంట్లు పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించండి

### జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

పాలకొల్లు: ప్రభాతవార్త : మరణించిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటర్ గా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ పాలకొల్లు మండలం బల్లిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటర్ల నమోదు కేంద్రాన్ని పరిశీలించారు. బిఎల్ఓల రిజిష్టర్లు, క్లెయిములు, ధరఖాస్తులను తనిఖీ చేశారు. ఫారమ్ 6,7,8 దరఖాస్తులను, స్లిప్పులు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మరణించిన వారి పేర్లు జాబితాలో లేకుండా చూడాలన్నారు. మరణించిన ఓటరు కుటుంబ సభ్యులకు నోటీసులు ఇచ్చి వారి పేర్లను జాబితాల నుంచి తొలగించాలని ఆదేశించారు. కుటుంబ సభ్యుల నుంచి డెత్ సర్టిఫికేట్ తీసుకొని గానీ, లేదా పంచనామా నిర్వహించి గానీ పేర్లను తొలగించవచ్చని సూచించారు. అలాగే 18 ఏళ్లు దాటిన ప్రతీఒక్కరికీ ఓటుహక్కు కల్పించాలని ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో ప్రధానంగా దీనిపైనే దృష్టి సారించాలని సూచించారు. అలాగే డోర్ టు డోర్ సర్వేని అత్యంత పకడ్బంధీగా నిర్వహించాలని, ప్రతీ ఇంటికీ బిఎల్ఓలు తప్పనిసరిగా వెళ్లి సర్వే చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అనామలిస్ కి సంభందించి, ఒకే డోర్ నెంబరులో పదిమంది కంటే ఎక్కువగా ఉన్న ఓటర్లు, సున్నా లేకా తప్పుడు డోర్ నెంబర్లు నమోదైన ఇళ్లకు వెళ్లి, తనిఖీ చేసి జాబితాల్లో సరిచేయాలని సూచించారు. ఈపి రేషియో, జెండర్ రేషియోలో వ్యత్యాసాలుపై బి ఎల్ వోని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల లో నమోదులో వ్యత్యాసాలను సహించేది లేదని హెచ్చరించారు. బిఎల్ఓ సూపర్వైజర్ డ్యూటీలో లేకపోవడంపై షో కాస్ నోటీస్ జారీ చేయవలసిందిగా ఆదేశించారు. ఎటువంటి తప్పులు లేకుండా అత్యంత ఖచ్చితమైన ఓటర్ల జాబితాలను రూపొందించాలని కలెక్టర్ కోరారు. ఈ పర్యటనలో సందర్భంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, పాలకొల్లు తహాసిల్దార్ సిహెచ్ పెద్దిరాజు, ఎంపీడీవో కె. వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి శామ్యూల్ జాన్సన్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## రైతుల గుండెల్లో తుఫాన్

- గత 2రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆందోళన
- మిర్చి ,పొగాకు,పత్తి రైతులకు అపార నష్టం

నూజివీడు, నవంబరు24 ప్రభాతవార్త: తుఫాను ప్రభావంతో నూజివీడు డివిజన్లో పలు ప్రాంతాలలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులపాటు తుఫాను ప్రభావం కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీంతో రైతుల గుండెల్లో ఆందోళన కొనసాగుతుంది మిర్చి, పొగాకు, పత్తి, మినుము, మొక్కజొన్న, వరి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. వర్షం ఎక్కువగా ఉంటే ఈ పంటలు తడిసి పాడైపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట చేతికి అంద వచ్చిందని వర్షం కారణంగా పంట నాణ్యత దెబ్బతింటుందని వారు ఆందోళన చెందుతున్నారు. పొగాకు పంట మొక్క దశలోనే ఉందని వర్షంలో తడవడం వేరు కుళ్ళు తెగులు వ్యాపించి పంటలు పాడైపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ అంతంత మాత్రం వర్షాలు లేక పంట పండించడానికి రైతులు రాత్రి పగళ్ళు నిద్రాహారాలు మాని చెరువులు , బావులు ద్వారా మోటర్లు ద్వారా చేతికొచ్చిన పంటను పండించటానికి నానా కష్టాలు పడి, అధిక పెట్టుబడులు పెట్టి తినటానికి తిండి గింజలు పండించారు . పంట చేతికొచ్చే సమయానికి ఈ అకాల వర్షాలతో పండిన పంట చేతికి వస్తుందో, రాదో తెలియక రైతులు మానసిక వేదన చెందుతున్నారు. ఎకరానికి రూ. 20 వేల నుంచి, రూ 30 వేల వరకు పెట్టుబడి ఖర్చు కాగా కౌలు రైతులకు అదనంగా మరో రూ .30 వేలు ఖర్చవుతుంది. వర్షం అధికంగా ఉంటే రైతులకు నష్టం భారీగా ఉంటుందని వారు ఆందోళన చెందుతున్నారు. నూజివీడు డివిజన్లో చింతలపూడి, లింగపాలెం చాట్రాయి, ముసునూరు,పెద్దవేగి మండలాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బోరు బావుల ద్వారానే అధికంగా సాగు కొనసాగుతుంది. రైతులు సాగు ఖర్చులు కూడా రెట్టింపుగా ఉన్నాయి. కోవిడ్ అనంతరం ఎరువులు ,పురుగుల మందుల ధరలకు రెక్కలు వచ్చాయి. వ్యవసాయ ఖర్చులు భారీగా పెరగటంతో రైతులకు అధికంగా నష్టాలు వస్తున్నాయి. అయినప్పటికీ రైతుకు తెలిసింది వ్యవసాయం మాత్రమే కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నష్టాల్లో కొనసాగుతూ జీవనాన్ని ముందుకు సాగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వివిధ పథకాల ద్వారా రాయితీలు అందజేస్తున్నప్పటికీ రైతులకు అది సరిపోవటం లేదు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. డెల్టా సాగులో కంటే మెట్ట ప్రాంతమైన నూజివీడు పరిసర ప్రాంతాల్లో రైతులు కాంప్లెక్స్ ఎరువులను అధికంగా వినియోగించాల్సి ఉంది. దీనిని ఆసరాగా చేసుకుని చాలామంది ఎరువులు వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ రైతుల గోడు పట్టించుకునే నాధుడు కరువయ్యారు.

## ఆటపాటలతో వనమహోత్సవం





ఆగిరిపల్లి డిసెంబర్ 3 ప్రభాతవార్త.: నూజివీడు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రముఖులకు సన్మాన కార్యక్రమం అనంతరం ఆటలు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఉదయం ఉసిరి చెట్టు వద్ద మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు కే శ్రీరామచంద్రమూర్తి కార్యదర్శి కెవి రమణయ్య వన సమారాసన కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్ధంగాహ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బ్రాహ్మణ సేవా సమితి వారు పాల్గొన్నారు.

## కోసిన ధాన్యాన్ని త్వరితగతన రైస్ మిల్లులకు పంపాలి

పెనుమంట్ర–ప్రభాతవార్త : ప్రస్తుతం తుఫాన్ అలర్ట్ ఉన్న కారణంగా రైతులందరూ కోసినటువంటి వారి ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లులకు పంపాలని నరసాపురం సబ్ కలెక్టర్ శ్రీ అచ్యుత అంబరీష్ అన్నారు. ఆదివారం పెనుమంట్ర మండలం వెలగలేరు ఆలమూరు గ్రామాలలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పంపేటప్పుడు కావలసినటువంటి రైస్ మిల్ కే రైతులు స్వయంగా ధాన్యాన్ని ఆర్ బి కే లలో ఆఫ్ లైన్ ద్వారా పంపుకోవచ్చు అని తెలిపారు. కావున రైతులందరూ అప్రమత్తంగా ఉండి వరి కోతలను వాయిదా వేసుకోవాలని అన్నారు. ఉన్నఫలంగా ధాన్యాన్ని వెంటనే రైతు భరోసా కేంద్రాల ద్వారా మిల్ కి పంపించాలని తెలియజేశారు. అలాగే ఆలమూరు గ్రామంలో ఉన్న విష్ణు శ్రీ ఆగ్రోస్ ప్రైవేట్ లిమిటెడ్ రైస్ మిల్లును తనిఖీ చేసి వారికి వచ్చినటువంటి వరి ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. తేమ గురించి గానీ, వరి ధాన్యం లోడులను దిగుమతి చేసుకునేటప్పుడు గాని ఏ విధమైనటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లు వారిని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వారు వ్యవసాయ అధికారి మండల పరిషత్ అధికారి వారు మరియు ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.



## ఇది తెలంగాణ ప్రజల గెలుపు..!
### మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాల సీతారామయ్య



జీలుగుమిల్లి–ప్రభాతవార్త : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ భావుట ఎగురవేయడం పై జీలుగుమిల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాల సీతారామయ్య హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు తెలంగాణ ప్రజల గెలుపుగా భావించాలని ఆయన అన్నారు.పదేళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని చూసిన ప్రజలు విసుగుపోయి మార్పు కోరుకున్నారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసే రీతిలో నిమగ్నం అవుతుందని తెలిపారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దులో ఉన్న అశ్వరావుపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జారే ఆదినారాయణ భారీ మెజారిటీతో గెలవడం సంతోషంగా ఉందన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ విజయంతో
## నిడదవోలులో కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవం

నిడదవోలు డిసెంబర్ 3 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పెద్దిరెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడంతో నిడదవోలు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కార్యాలయంలో స్వీట్లు పంచి పురవీధుల గుండా బైక్ ర్యాలీ ఊరేగింపుగా చేస్తూ జాతీయ నాయకులకు పూలమాలవేసి ప్రతి సెంటర్లో బాణాసంచా కాల్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఎంతో అవసరమని ప్రజలు గుర్తించి మొన్న జరిగిన కర్ణాటక ఎన్నికలలో నేడు జరిగిన తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో ప్రజలు గెలిపించాలని అన్నారు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు అగర్వాల్ హీరోలాల్, మండల అధ్యక్షులు స్థానాపతి ఉషారాణి, సీనియర్ నాయకులు కొణిజేటి వెంకటనారాయణ, హుస్సేన్ జహ, షేక్ ఖాసీం, అన్వర్ ఖాన్, శారద, కాకి కిషోర్, పేచ్చేటి కోటేశ్వరరావు, మహమ్మద్ జమీర్ ఖాన్, పుచ్చకాయల వరప్రసాద్, భావన రమేష్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రెడ్డి యూత్ లైన్స్ ఆధ్వర్యంలో వన భోజనాలు

పెనుమంట్ర–ప్రభాతవార్త : మండల కేంద్రమైన పెనుమంట్ర లో రెడ్డి యూత్ లైన్స్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజన మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ఆచంట శాసనసభ సభ్యులు మాజీ మంత్రి పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, మరియు రాజమండ్రి రుడా చైర్ పర్సన్ ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు షర్మిలా రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పెనుమంట్ర రెడ్డి సోదరి సోదరీమణులు, కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి సోదర సోదరీమణులకు లక్కీ డ్రా ద్వారా ఎల్ యి డి టీవీ, వెట్ గ్రైండర్, మిక్సీ, మరియు, మహిళలకు, ఖరీదైన రెండు పట్టు చీరలు, బహుమతులుగా ఇవ్వటం జరిగిందని రెడ్డి యూత్ లైన్స్ అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డి సోదర సోదరీమణులకు, యువకులకు, రెడ్డి కుటుంబ సభ్యులందరికీ, కృతజ్ఞతలు తెలుపుతున్నానని సుధీర్ రెడ్డి తెలిపారు. కలిసికట్టుగా కార్యక్రమాలకు ప్రోత్సహిస్తున్న రెడ్డి యూత్ వారికి అభినందనలు తెలిపారు.



## రైతుల యోగక్షేమాలు, కష్టం, ఆరా తీసిన జె సి సుందరరామిరెడ్డి



పాలకోడేరు (భీమవరం )డిసెంబర్ 3 ప్రభాతవార్త :రైతులు కోసిన ధాన్యాన్ని రైతు బరోసా కేంద్రాలు ద్వారా తమకు నచ్చిన రైసుమిల్లులకు తరలించుకోవచ్చు.ప్రస్తుత తుఫాన్ ప్రభావం వలన రైతులు వరి కోతలను నాలుగు రోజులు వాయిదా వేసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించారు.ప్రకృతి రైతులకు ప్రతికులం గా ఉండటంతో అదివారం పాలకోడేరు మండలం కొరుకొల్లు గ్రామంలో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో రైతులు తమ స్వంత వాహనాలను జిపియస్ లేకపోయినా ఉపయోగించు కోవచ్చునని, ఆఫ్ లైన్ ద్వారా కూడా ధాన్యం అమ్మకాలు జరుపుకోవచ్చునని ఆయన తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలోనే మకాం వేయాలని, ఏ రైతుకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎక్కడా ఆరుబయట ధాన్యాన్ని రైతులు ఆరబోసుకోకుండా సురక్షిత ప్రాంతాలలో ఆరబెట్టుకొని వెనువెంటనే రైతు భరోసాల కేంద్రాల ద్వారా రైసు మిల్లర్లకు తరలించాలన్నారు. పుకార్లను, వదంతులను నమ్మవద్దని అధికారులు సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి కోరారు.జిల్లా జాయింటు కలెక్టరు వెంట తహశీల్దారు షేక్ హుస్సేన్, వ్యవసాయ శాఖ అధికారి నారాయణ రావు, రైతు భరోసా కేంద్రం, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దాతల సహకారం ఎంతైనా అవసరం

గణపవరం ప్రభాతవార్త డిసెంబర్ 3: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దాతల సాయం ఎనలేనిదని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని క్రీడల్లో రాణిస్తున్న 25 మంది విద్యార్థులకు ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ ఆర్థిక సహాయంతో క్రీడా దుస్తులను సమకూర్చారు. వీటిని విద్యార్థులకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మధురాజు, ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ టి.అక్కిరాజు, పీడీ ఏ.స్వాతి, అధ్యాపకులు డాక్టర్ జి వెంకటరమణ, డాక్టర్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
### ఆర్డీఓ ఖజావాలి

గణపవరం ప్రభాతవార్త డిసెంబర్ 3: ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏలూరు ఆర్డీవో ఎన్ఎస్ కె ఖాజావలి అన్నారు. ఆదివారం గణపవరం మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఉంగుటూరు నియోజక వర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఆర్డీవో ఖజావలి ఆకస్మిక తనిఖీ చేశారు. గణపవరం లోని 163,164,165, 170,171,198,199,200,201 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో గణపవరం తాసిల్దారు పమ్మి లక్ష్మి రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె గోపికృష్ణ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## అందరికీ ఆమోదయోగ్యమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ...

ఉండి. డిసెంబర్2. ప్రభాతవార్త : అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ వేగేశ్న గోపాలకృష్ణరాజు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించిన నేపథ్యంలో ఉండి పెద వంతెన సెంటర్లు లో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రశ్రేణి నాయకులు మాజీ ప్రధానులు స్వర్గీయ ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ గోపాలకృష్ణంరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. కాంగ్రెస్ నైతిక విలువలు గల పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ ప్రజలు అందించిన విజయం చరిత్రలో లెక్కించబడిన విజయం అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పట్ల తెలంగాణ ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. ఆ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో ప్రజలు అనేక అవస్థలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు కోరుకున్న బంగారు తెలంగాణ స్వప్నం నెరవేరుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజార్టీ సమకూర్చిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ జీ. కేశవరావు మాట్లాడుతూ డిసెంబర్ 3 2023 సువర్ణ అక్షరాలతో లెక్కింపబడిన రోజు అని గుర్తు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గోపాల్ కృష్ణంరాజు నాయకత్వంలో ప్రతి కార్యకర్త కష్టపడి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిసిసి కార్యవర్గ సభ్యులు అంకిం సీతారాం సోము నాగ కేశవ బాబు, జిల్లా కార్యదర్శి బోర్ర పార్ధు, కాళ్ళ మండల అధ్యక్షులు కొల్లి వెంకట సత్య శ్రీనివాస్, ఆకివీడు మండల అధ్యక్షుడు చింత ఆదిశేషు, ఉండి మండల అధ్యక్షులు వారాడ కొండలరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అడబాల శ్రీనివాసరావు బ్రేక్ శ్రీను, నాయకులు సోడా దాసి గంగయ్య, గుర్రం రత్నం, కొండ రాజేష్ కుమార్, సోము అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు లో బిజెపి విజయోత్సవం



నిడదవోలు డిసెంబర్ 3 (ప్రభాత వార్త) : దేశంలో జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయకేతనం ఎగిరి వేసిన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో బిజెపి కార్యకర్తలు మరియు అభిమానులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు .మిఠాయిలు పంపిణీ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లోను బిజెపి విజయకేతనం ఎగురవేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీలం రామారావు, గొన్నా బత్తుల విజయకృష్ణ , జీవీ రమణ టంగుటూరు శ్రీనివాస్ ,సుంకర నరసింహమూర్తి ,పినిశెట్టి సూర్యచంద్రరావు ,కొప్పుల సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల యోగక్షేమాలు, కష్టం, ఆరా తీసిన జె సి సుందరరామిరెడ్డి

పాలకోడేరు (భీమవరం )డిసెంబర్ 3 ప్రభాతవార్త :రైతులు కోసిన ధాన్యాన్ని రైతు బరోసా కేంద్రాలు ద్వారా తమకు నచ్చిన రైసుమిల్లులకు తరలించుకోవచ్చు.ప్రస్తుత తుఫాన్ ప్రభావం వలన రైతులు వరి కోతలను నాలుగు రోజులు వాయిదా వేసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి సూచించారు.ప్రకృతి రైతులకు ప్రతికులం గా ఉండటంతో అదివారం పాలకోడేరు మండలం కొరుకొల్లు గ్రామంలో ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ ప్రస్తుతం తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో రైతులు తమ స్వంత వాహనాలను జిపియస్ లేకపోయినా ఉపయోగించు కోవచ్చునని, ఆఫ్ లైన్ ద్వారా కూడా ధాన్యం అమ్మకాలు జరుపుకోవచ్చునని ఆయన తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయిలోనే మకాం వేయాలని, ఏ రైతుకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఎక్కడా ఆరుబయట ధాన్యాన్ని రైతులు ఆరబోసుకోకుండా సురక్షిత ప్రాంతాలలో ఆరబెట్టుకొని వెనువెంటనే రైతు భరోసాల కేంద్రాల ద్వారా రైసు మిల్లర్లకు తరలించాలన్నారు. పుకార్లను, వదంతులను నమ్మవద్దని అధికారులు సూచనలు, సలహాలు పాటించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి కోరారు.జిల్లా జాయింటు కలెక్టరు వెంట తహశీల్దారు షేక్ హుస్సేన్, వ్యవసాయ శాఖ అధికారి నారాయణ రావు, రైతు భరోసా కేంద్రం, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వై సి పి ప్రభుత్వం దళితుల సంక్షేమ ఫలాలు సక్రమంగా అందిస్తుంది:ఎస్ సి కమిషన్ సభ్యులుచెల్లెంఆనందప్రకాష్




భీమవరం డిసెంబరు 3 ప్రభాతవార్త :రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న దళితుల పథకాలపై భీమవరం వ్యవసాయ మార్కెటు కమిటీ కార్యాలయంలో ఏపి ఎస్.సి కమీషన్ సభ్యులు చెల్లెం ఆనంద్ ప్రకాష్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన వాటిలో 70% నిధులు దళితులకు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. అర్హత ప్రమాణికంగా పథకాలను అందిస్తున్నారని అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. అమ్మవడి, నాడు –నేడు, ఆంగ్ల మాధ్యమాలలో విద్యాబోధన, జగనన్న గోరుముద్ద వంటి కార్యక్రమాలతో విద్యాసంస్కరణలు చేశారన్నారు. పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు అర్హత ఉన్న లబ్ధిదారులకు ఇంటి స్థలాలు అందించడంతోపాటు ఇల్లు నిర్మాణంకు ప్రోత్సాహకాలు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులకు ఇచ్చిన ప్రాధాన్యత ఇతర ఏ రాష్ట్రంలో ఇవ్వలేదని అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇద్దరు ముగ్గురు దళితులకు మాత్రమే సంక్షేమ పథకాలు అందివని కానీ ఈ ప్రభుత్వంలో నూటికి నూరు శాతం దళితులకు న్యాయం జరిగిందన్నారు. టిడిపి పార్టీ సభ్యులు ఎవరైతే సంక్షేమ పథకాలు అందలేదని విమర్శలు చేస్తున్నారో వారిని చర్చకు రమ్మని సవాల్ చేశారు. ఫైనాన్స్, సోషల్ వెల్ఫేర్ అధికారులు కూడా చర్చకు పిలుస్తానని అన్నారు. ప్రభుత్వం ఎంత శాతం నిధులు సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఖర్చు పెట్టిందన్న లెక్కలు ఎస్సీ కమిషన్ రికార్డులను చూపిస్తుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే అర్హులైన ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు సక్రమంగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరో మెప్పుకోసం రాజ్యాంగబద్ధమైన ఎస్సీ కమిషన్ ను హేళన చేయడం సబ్బు కాదని చెల్లెం ఆనంద్ ప్రకాష్ అన్నారు. పాత్రికేయుల సమావేశంలో భీమవరం అగ్రికల్చరు మార్కెటు కమిటీ వైస్ చైర్మన్ శిరీష, జొన్నల గరువు సర్పంచ్ సోడదాసి. లలిత కుమారి,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబరు చవ్వాకుల భరత్, జె. సత్య సుదమా, మాలమహానాడు నాయకులు కె. రాజారావు, యస్. వెంకట రత్నం, సుబ్బయ్య, పౌల్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన డిసిసి శ్రేణులు

ప్రభాతవార్త–ఏలూరు : తెలంగాణా సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుండటం ప్రజా తీర్పుకు సంకేతాలని ఏలూరు జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్రావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో 64 సీట్లతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుండడంతో ఏలూరులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఆనందోత్సాహాల మధ్య మిఠాయిలు పంచుకుంటూ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజనాల మాట్లాడుతూ ఈ గెలుపును స్ఫూర్తిగా తీసుకుని జరగబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తూ ప్రజలను చైతన్య చైతన్యపరిచే విధంగా ముందుకు సాగుతామని చెప్పారు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజల తన సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. ఈ విజయోత్సవ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రతాప బాల వెంకట సుబ్రమణ్య శర్మ, బిసి సెల్ ప్రెసిడెంట్ వైవిఎస్ మల్లేశ్వర రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు మురళీ కృష్ణ, నాగేంద్ర, సేవాదళ్ సుబ్బారావు, పెదపూడి బాల బాలాజీ మరియు సతీష్ రాయల తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ



కాళ్ల డిసెంబర్ 3, (ప్రభాతవార్త) : మండలంలోని సీసలిలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా నిర్వహించారు. బందెల బాలవర్ధన్ రాజు కుమారుడు విశ్వాస్ కుమార్ (కాశి )అయ్యప్ప స్వామి మాల ధరించారు. పడిపూజ చేయాలన్న తలంపుతో భారీ ఎత్తున ఏర్పాటు చేశారు మండలం నుంచే కాకుండా చుట్టుపక్కల ఇతర మండలాల నుంచి కూడా అయ్యప్ప స్వామి దీక్ష దారులు, శివమాల,భవాని మాలలు ధరించిన స్వాములను ఆహ్వానించారు. గ్రామంలోని ఇతర గ్రామాల భక్తులు ఆహ్వానించారు. అష్టాదశ కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారికి ఆవు పాలు, ఆవు పెరుగు, తేనె, నెయ్యి, పంచదార, విభూది, గంధం, పన్నీరు, సెంటు, వట్టివేళ్లు, హరిద్రం(పసుపు), కుంకుమ, చెరకు రసం, పుష్పాలు, పత్రాలు, నారికేల జలం, గంగాజలం, వివిధ రకాల పండ్ల రసాలు, పండ్లతో స్వామివారికి భారీ ఎత్తున అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మంతెన రామరాజు, వై.సి.పి.నియోజకవర్గ కన్వీనర్ పి.వి. ఎల్.నరసింహరాజు, లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు వేలాదిమంది స్వాములు, భక్తులు పాల్గొన్నారు. బందెల బాలవర్ధన్ రాజు ( బాలయ్య) కాశి పవన్ కుమార్ లు భక్తుల స్వాములను ఆహ్వానించారు.

## ఆర్బికేల వద్ద ధాన్యం లోడులు నిల్వ చెయొద్దు:ఆర్డీవో

పోదూరు, డిసెంబర్తు 03, ప్రభాత వార్త : పాను ప్రభావంతో వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో ఆర్బీకేల నుంచి వచ్చే ధాన్యం లోడులను నిల్వ ఉంచకుండా వెంటనే దిగుమతి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో ఎంఏ. అంబారీ సూచించారు. జిన్నూరులో లక్ష్మీశ్రీనివాస్ రైస్మిల్లు ఒకేసారి 10 లోడులు దిగుమతి చేయకుండా నిలిచిపోవడంతో ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేయని మిల్లులపై చర్యలు తీసుకోవాల్సిందని తహశీల్దార్ ఆర్వీ కృష్ణారావు సూచించారు. గోనె సంచులు, తేమ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్.ఐ కె.రాంబాబు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.




## పాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు
### మాదాల బాబురావు ఎంపిక

లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 3: లింగపాలెం మండలం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా మాదాల బాబురావు ఎంపిక పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా చింతలపూడి నియోజకవర్గ కోఆర్డినేటర్ చేబత్తుల వెంకటరత్నం నియోజకవర్గ బ్లాక్ 2 ప్రెసిడెంట్ ఉప్పె రాజకుమార్ లింగపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా బాబురావు నియమించడం పట్ల ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి దుశాలువా కప్పి సత్కరించారు మాదాల బాబురావు మాట్లాడుతూ నూతన ఉత్తేజంతో పరుగులు పెడుతున్న కాంగ్రెస్ భవిష్యత్తులో రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన వంతు సహకారాన్ని అందించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాదల బాబురావు తెలిపారు. లింగపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా నియామకం చేసిన ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షులు పెద్దలు గౌరవనీయులు శ్రీ గిడుగు రుద్దరాజు గారికి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి సుంకర పద్మశ్రీ గారికి జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు గారికి కిసాన్ సేల్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథరావు గారికి ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు




## అంగన్వాడి వర్కర్స్ కి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

చింతలపూడి వికాసాంధ్ర చింతలపూడ ప్రభాతవార్త డిసెంబర్ 3.... అంగన్వాడి వర్కర్స్ కి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాలసాని వెంకటరామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు చింతలపూడి సిపిఐ కార్యాలయం నందు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రథమ మహాసభ సైదా క్రిస్టియన్ అమ్మ అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన చలసాని రామారావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎలక్షన్ ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే వెయ్యి రూపాయల ఎక్కువ వేతనం అమలు చేయాలని మినీ అంగన్వాడి వర్కర్లను ప్రమోషన్ ఇచ్చి మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా గుర్తించాలని అంగన్వాడి కార్యకర్తలకు గ్రాడ్యుటి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షల ఇవ్వాలని సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని భీమా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి అంగన్వాడి వర్కర్ల సమస్యలపై జరుగుతున్న సమ్మెకు అన్ని శాఖలు అందిస్తామని ఈ సమ్మె జయప్రదం అయ్యేంతవరకు సహకరిస్తామని తెలిపారు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరావు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఏర్పడిన ఏఐటియుసి ఆనాటి నుండి ఈనాటి వరకు అనేక చట్టాలను పోరాడి సాధించుకుందని ఆ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్లుగా రూపొందించారని రద్దు చేయాలని ఈనెల 9 10 తేదీలలో ఏలూరులో జరుగుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కారం ధారగా ఏఐటీయూసీ చింతలపూడి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు తర్లపాటి బాబు కె బుచ్చిబాబు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం జిల్లా నాయకులు గంధం అంజమ్మ ఆర్ మరియమ్మ పి మల్లేశ్వరి కే రమాదేవి ఆర్ విజయలక్ష్మి సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య సహాయ కార్యదర్శి పుల్లూరు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు




## బాలిక పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి

వేలేరుపాడు, డిసెంబర్ 3ప్రభాత వార్త : ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం గుల్లవాయి గ్రామం లో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బాలిక పై కిరోసిన్ పోసి నిప్పంటిచడం కలకలం రేపుతుంది. గుల్లవాయి గ్రామానికి చెందిన లావణ్య (15) పై కిరోసిన్ పోసి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నిప్పంటించగా బాధితురాలు కేకలు వేయడంతో స్థానికులు వెళ్లి మంటలు ఆర్పి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తునట్లు ఎస్ ఐ లక్ష్మీనారాయణ తెలియజేసారు. బాధితురాలని మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలు ఖాతాల నుండి దోచుకున్న ఆర్థిక సంఘం నిధులను వెంటనే పంచాయతీలకు జమ చేయాలి

లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 3 : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల ఖాతాల నుండి దోచుకున్న 14 15 వ ఆర్థిక సంఘం నిధులు సుమారు పదివేల 600 కోట్ల రూపాయలు వెంటనే తిరిగి గ్రామపంచాయతీలకు జమ చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు కడుగోపాలరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చింతలపూడి ఎం కన్వెన్షన్ హాలులో నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్పంచులకు మాజీ సర్పంచులకు ఎంపీటీసీలకు ఎంపీటీసీలు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య పాల్గొని మాట్లాడారు సర్పంచులకు ఎంపీటీసీలకు 15వేల రూపాయలు గౌరవ వేతనం పెంచాలని కోరారు మరో అతిధి సర్పంచ్ ఛాంబర్ రాష్ట్ర గౌరవ సలహాదారులు పిల్లి సత్తిరాజు మాట్లాడుతూ సచివాలయాలను వాలంటీర్ల వ్యవస్థను పంచాయతీలలో విలీనం చేయాలని సర్పంచులు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డిసెంబర్11వ తేదీ జోన్ టు పరిధిలో ఏలూరులో పంచాయతీరాజ్ సదస్సు జరుగుతుందని సదస్సును విజయవంతం చేయాలని కోరారు



# పొడవుగా కనిపించాలా !



ఎంతందమైన దుస్తులు ధరించినా.. పొట్టిగా కనిపిస్తున్నామని బాధపడిపోతున్నారా? మీ కోసం ఈ సూచనలు చెబుతున్నారు ఫ్యాషన్ నిపుణులు..

- అసలు ఎత్తుకంటే కాస్త పొడవుగా కనిపించేలా చేయడం భ్రమే అయినా.. ఎదుటివారి కళ్లను ఏమార్చగలిగే శక్తి దుస్తులకు ఉంది. షార్ట్ టాప్‌లు, పలాజో ప్యాంట్‌లూ, సింగిల్‌పీస్ లాంగ్‌గౌన్‌లూ, షరారాలు వంటివి పొడవుగా కనిపించేల చేస్తాయి.
- స్ట్రెయిట్ కట్ కుర్తీలూ, ఏ లైన్ టాప్‌లూ వంటివీ మీ శరీరాకృతిని చక్కగా కనిపించేలా చేస్తాయి. పెద్దపెద్ద ప్రింట్లు మీరు ఎత్తు తక్కువగా కనిపించేలా చేస్తాయి.
- . చాలావరకూ పట్టు రకాలు బ్రోకేడ్, జరీ హంగులూ, బారీ బార్డర్లతో ఆడంబరంగా కనిపిస్తాయి. వీటిని కట్టుకుంటే మనమూ కాస్త బొద్దుగా కనిపిస్తాం. ఎత్తు తక్కువున్నట్లూ అనిపిస్తాం. అందుకే వీటికి బదులు రాసిల్క్, బెనారస్, జార్జెట్, షిఫాన్, క్రేప్ విస్కోస్, లైక్రా మిక్స్‌డ్ కాటన్ వంటి ఫ్యాబ్రిక్ రకాలను ఎంచుకోండి. వీటిల్లో సన్నగానే కాదు.. పొడవుగానూ కనిపిస్తారు. ❑

# ఆ ఊరి తలరాత మార్చింది..



ఆ తండా ఒకప్పుడు నాటుసారా తయారీకి ప్రసిద్ధి. ఇక ఆ ఊళ్లోని బడి తాగుబోతులు, పేకాటరాయుళ్లకు అడ్డా. ఇద్దరు పిల్లలుండే ఆ బడి మూతబడేదే! కానీ అలా జరగలేదు. ఆ ఊరి తలరాత మారింది. పొరుగు జిల్లాల పిల్లలు కూడా ఆ బడికి రావాలని తపనపడుతున్నారు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తున్నారు. ఈ మార్పంతా ఓ టీచరమ్మవల్ల సాధ్యమైంది. ఆమే కర్నూలుకి చెందిన **కల్యాణి కుమారి**. గూర్చి తెలుసుకుందాం...

పిల్లలతో కళకళలాడే బడినీ, వాళ్ల జీవితాల్లో మార్పునీ చూడాలన్న నా కల. దీన్ని నెరవేర్చుకోవడానికి చాలా సమయమే పట్టింది. అదెలా సాధ్యమైందో చెబుతా. మాది కర్నూలు జిల్లా అలూరు. అమ్మ లక్ష్మీదేవి, నాన్న నెట్టేకల్. నేను మూడో సంతానం. నాన్న హెల్త్ అసిస్టెంట్. ఆదోనిలో బీఎస్సీ, బిఇడి చేశా. పెళ్లయ్యాక మావారు రమేష్ ప్రోత్సాహంతో డిఎస్సీ రాశా. 2010లో హొళగుంద మండలంలోని నాగరకన్వి ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా నా మొదటి పోస్టింగ్. తర్వాత పత్తికొండకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న జీవరాళ్లమల తండా (జెఎం తండా)లోని ఎంపిపి స్కూల్లో 2017లో చేరా. ఆరువందల జనాభా ఉండే ఆ తంగా పరిస్థితులు మొదట్లో నాకేమాత్రం కొరుకుడు పడలేదు. హాజరు పట్టికలో 14 మంది పిల్లలు ఉండే ఇద్దరే బడికొచ్చేవారు. ఎలాగూ స్కూల్ మూతపడుతుందని వాళ్లని కూడా వాళ్ల అమ్మానాన్నలు వేరే స్కూల్లో చేర్పించడానికి సిద్ధమయ్యారు. నేను వెళ్లేటప్పటికి బడంతా ముళ్ల చెట్లూ, పిచ్చిమొక్కలతో ఉంది. కొంతమంది అక్కడే తాగి పడిపోయేవారు. కొందరు జూదం ఆడేవారు. ఆ పరిస్థితిలో మార్పు తీసుకురావాలి. మావారి సాయంతో మొక్కలు, చెట్లు తీసేసి శుభ్రం చేసుకున్నా. మండల విద్యాశాఖాధికారితో కలిసి ఇంటింటికీ తిరిగి పిల్లల్ని బడికి పంపమని అడిగాను. ఎవరూ స్పందించలేదు. ఒకరిద్దరు మాత్రం..ఫీజులు కట్టేశాం, మధ్యలో పిల్లలను మాన్పించలేం అన్నారు. దాంతో ఆ ఇద్దరు పిల్లల కోసమే అయినా సమయానికి పాఠశాలకు వెళ్లేదాన్ని. వాళ్లతోపాటు నేలపై కూర్చుని పాఠాలు చెప్పేదాన్ని. చార్టులపై బొమ్మలు వేసుకొచ్చి అర్థమయ్యేలా చెప్పేదాన్ని. ఇంకా ఆసక్తి పెంచడానికి ల్యాప్‌టాప్‌లో వీడియోలు చూపించేదాన్ని. ఉదయం ప్రార్థన, సాయంత్రం ఆటలు అన్నీ క్రమం తప్పకుండా ఉండేవి. ఇది గమనించిన గ్రామస్థుల్లో బడిపై నమ్మకం పెరిగింది. తర్వాత ఏడాదికి పిల్లల సంఖ్య పదికి చేరింది. నాలో ధైర్యం కూడా పెరిగింది. మా బడి పిల్లలు బాగా చదవడంతో మిగతా తల్లిదండ్రులు చర్చించుకున్నారు. డబ్బులు వృథా చేసుకుని ప్రయివేటు పాఠశాలలకు ఎందుకు పంపాలనుకున్నారు. ఆ మరుసటి



సంవత్సరానికి 35 మంది అయ్యారు. 2020లో ఈ సంఖ్య 55కు చేరింది. వీళ్లకి వాళ్ల పాఠాలతోపాటు గురుకుల, నవోదయ పాఠశాలల ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించేలా శిక్షణ ఇచ్చా. మా పిల్లల్లో గతేడాది ఐదుగురు, ఈ ఏడాది పదిమందీ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించారు. బనవాసి అనే అమ్మాయి నవోదయకు ఎంపికయ్యింది. పిల్లలకు నైతిక విలువలు బోధించటం, వ్యక్తిగత శుభ్రతను నేర్పటం బాధ్యతగా భావించా. 'దీర్ఘాయుష్మాన్‌భవ' పేరుతో పిల్లల పుట్టినరోజులు జరిపేదాన్ని. అంగన్‌వాడీ బడికి దోమతెరలు, పంకాలు ఇవ్వటం, పేద పిల్లలకు పుస్తకాలు కొన్విటం చేసేదాన్ని. ఇవన్నీ చూశాక పిల్లల్లోనే కాదు పెద్దల్లోనూ మార్పు వచ్చింది. పాఠశాల పరిసరాల్లోనేకాదు ఊళ్లో కూడా తాగడం మానేశారు. పేకాట ఆడటం లేదు. బడిని గౌరవించడం మొదలుపెట్టారు. ఒక టీచర్‌గా ఇంతకంటే సంతృప్తి పడే విషయం ఏముంటుంది. ఒకప్పుడు నాటు సారాకు పేరొందిన జెఎం తండా.. ఇప్పుడు చదువులకు నిలయమైంది. ఈ గ్రామం నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా ప్రయివేటు పాఠశాలలకు వెళ్లకపోగా అనంతపురం జిల్లాకు చెందిన ముగ్గురు చిన్నారులు.. తమ బంధువుల ఇళ్లలో ఉంటూ ఇక్కడే చదువుకున్నారు. కల్యాణి సేవలను మెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం గతేడాది ప్రతిభా పురస్కారాన్నీ, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డునీ అందించింది. ఇతర పురస్కారాలూ ఎన్నో అందుకున్నారు. ❑


# ఐదేళ్లొచ్చేదాకా పిల్లల్ని జాగ్రత్తగా..



పిల్లల పెంపకంలో మొదటి అయిదు సంవత్సరాలు ఎంతో కీలకం. ఈ సమయంలోనే వారిలో అనేక కీలక మార్పులు చోటు చేసుకుంటుంటాయి. అందుకే అయిదేళ్లొచ్చేదాకా పిల్లల్ని చాలా జాగ్రత్తగా చూసుకోవాలనంటారు. పెద్దవాళ్లు. ఈ సమయంలో వారిలో జరిగే ప్రతి మార్పును గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే డాక్టర్‌ని సంప్రదించాలి. ఈ క్రమంలో గమనిస్తూ ఉండాలి. ఏదైనా సందేహం వస్తే వెంటనే సంప్రదిం చాలి. ఈ క్రమంలో డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు పిల్లల గురించిఏ విషయాలు అడగాలో తెలుసుందామా.. ఏడాది లోపు...



- చిన్నారికి పాలు ఎంతసేపు పట్టాలి? పాలు ఇచ్చేటప్పుడు గ్యాప్ ఎంత ఉండాలి? పీడింగ్ విషయంలో ఏదైనా నియమాలు పాటించాలా.
- బేబీ సరిపడినంత సేపు నిద్రపోతోందని తెలుసుకోవడం ఎలా?
- డైపర్లను వాడచ్చా? ఒక వేళ వాటిని ఉపయోగిస్తే ఎన్ని గంటలకోసరారి మారి మార్చాలి.
- పాపాయికి విటమిన్ డి పరిపడినంత అందుతోందని ఎలా తెలుసుకోవాలి? ఇందుకోసం సప్లిమెంట్లను ఉపయోగించచ్చా?




- బేబీకి స్నానం చేయించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- చిన్నారి అదేపనిగా ఏడుస్తుంటే ప్యాసిఫయర్లు వాడచ్చా?
- వయసుని బట్టి ఏయే వ్యాక్సిన్లు వేయించాలి?
- పాప ఎత్తు, బరువు, ఎదుగుదల సాధారణంగానే ఉందా?
- సిరప్‌లు వేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఎన్నిరోజులకు ఒకసారి డాక్టర్ చెకప్ అవసరమవుతుంది.

**1-4 ఏళ్ల లోపు వారికి...**

- పాప/బాబు ఎదుగుదల సాధారణంగానే ఉందా?
- పాటీ ట్రెనింగ్ ఇవ్వడానికి ప్రత్యేక పద్ధతులు ఏవైనా ఉన్నాయా? ఈ క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- సాధారణంగా పిల్లలకు మాటలు ఎప్పుడు వస్తుంటాయి? ఈ విషయంలో గమనించాల్సిన అంశాలేమిటి?
- వయసుకు తగ్గ బరువు ఉందా?
- . ఈ సమయంలో వారిలో వచ్చే కీలక మార్పులు ఏంటి? అవి సాధారణంగానే ఉన్నాయని తెలుసుకోవడం ఎలా?
- ఇప్పటినుంచే వారికి క్రమశిక్షణ అలవాటు చేయాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?
- ఒకవేళ పాప/బాబుకి ఆటిజం వంటి సమస్యలు ఉంటే తెలుసుకోవడం ఎలా? వాటి లక్షణాలు ఎలా ఉంటాయి. వీటితో పాటు ఇతర సందేహాలు ఏవైనా ఉంటే వాటిని పేపర్‌పై రాసుకోవడం మంచిది. తద్వారా డాక్టర్ వద్దకు వెళ్లినప్పుడు మర్చిపోయే అవకాశం ఉండదు. ❑


# అందమైన షాండిలియర్ లోలాకులు






షాండిలియర్లు.. ఇంటికి వెలుగులతోపాటు ప్రత్యేక అందాన్నీ తెస్తాయి. వాటి స్ఫూర్తితో తయారైనవే ఈ షాండిలియర్ లోలాకులు. పేరేకాదు.. చూడటానికీ వాటి రూపంలోనే ఉండి. మగువల అందాన్ని మరింత పెంచేస్తున్నాయి. అందుకే యువతా వాటిపై మనసు పారేసుకుంటోంది. ముత్యాలు, క్రిస్టల్స్, సీజెడ్, వజ్రాలు, పూసలు, రంగురాళ్లను పొదుపుకొని చూడగానే మన మనసు దోచేలా భలే ముచ్చటగా ఉన్నాయి కదూ! నచ్చితే ఓసారి ప్రయతి ఏనంచేయండి మరి.













# శివశక్తి స్వరూపం 'కార్తీకం'

జగత్తు యావత్తు భక్తి ప్రపత్తులతో కొలిచే దైవం పరమ శివుడు, ఓమ్ నమ శివాయ అన్న నామస్మరణతో శివం శంభో శివరూపం ప్రతి బింబించే ప్రతిరూపమే పరమ శివుడు. శివతత్వం ఓ జ్ఞాన స్వరూపం ఈ కార్తీకమాసం ఒక శివ శక్తి స్వరూపం భూలోకంలో శివ భక్తులకు దైవం కైలాస నాథుడు ఒక్కడే ఆయనకు ఎన్నో నామములు ఈశ్వరుడు. బోళా శంకరుడు, ఆది శంకరుడు, నిశా దరుడు, త్రినేత్రుడు, ముక్కంటి, జటా జూట దారి, పరమేశ్వ రుడు, జగానికి ఒక్కడే దైవం కైలాసగిరీసుడు త్రిమూర్తుల స్వరూపం శిశశంకరుడు. మల్లికార్జున, కాశీ విశ్వేశ్వరుడు, మహిశ్వరుడు, జగదీశ్వరుడు, ఇలా ఎన్నో నామములు కలిగినటువంటి పరమశివుని ఆరాధన శైవ తత్త్వం నుండే ఆరంభం అవుతుంది. శివతత్వం నుండే జ్ఞానం అలవడుతుంది. స్మశానంలో నివసించే విభూతి ధరించిన శివం సకల మానవాళికి ఒక సందేశం. ఈ జీవితం శాశ్వతం కాదు. పరమాత్మ స్వరూపమే శాశ్వతం అన్న నగ్న సత్యం ఆత్మజ్ఞానం కాగలదు. అన్న విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ఆత్మ జ్ఞానం ఒక దివ్యమైన శక్తి శివతత్వంతో కూడిన ప్రకాశం కల దివ్యజ్యోతి అట్టి దివ్యజ్ఞానం గురించి జీవుడు తెలుసుకోవాలి. అందుకు పరమాత్మ తత్వం గ్రహించాలి. మానవుడికి భక్తి మార్గం ప్రభోదించే శివతత్వం సకల మానవాళికీ సందేశం ఈశ్వరత్వం వల్ల ద్యానం జ్ఞానం అలవడుతాయి జ్ఞానం వలన వివేకం సిద్ధిస్తుంది. ఈ లోకంలో ఈశ్వరానుగ్రహం లేనిదే ఏదీ మన సొంతం కాదు. దేనికైనా సరే సర్వేశ్వరుని అనుగ్రహం ఉండాలి. శివతత్వం యొక్క పరమ ధర్మం గురించి అందరూ గ్రహించాలి. అది ఒక జ్ఞాన స్వరూపమని పరమ పవిత్రమైన కార్తీక మాసం పరమార్థం ఇదేనని అందరూ గ్రహించాలి. ❑



ఆధ్యాత్మికం

# సకాలంలో నిర్ణయం..


ఆఫీస్‌లో ఉద్యోగుల ఎంపికలో కొంత మంది మహిళలు చేసే తాత్సారంతో సంస్థకు ఇబ్బంది కలుగుతూ ఉంటుంది. ఇలా నిర్ణయం తీసుకోవడానికి గంటలూ, రోజులు వెచ్చిస్తే, అది స్థాయిని తగ్గించడమే కాదు, ఉద్యోగానికే ప్రమాదం కలిగిస్తుందంటున్నారు నిపుణులు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించేటప్పుడు వేసే ప్రతి అడుగూ అప్రమత్తంగా ఉండాలి. అంతే వేగంగానూ.. అడుగులేయాలి. ఎక్కువ సమయాన్ని వృథా కానివ్వకుండా విలువైన నిర్ణయాన్ని అందించాలి. అప్పుడే సామర్థ్యం ఉన్న ఉద్యోగిగా పేరు పొందొచ్చు. విధుల్లోనూ నిరూపించుకోవచ్చు. ఉద్యోగులను ఎంపిక చేసే మేజర్ స్థాయిలో మీరున్నప్పుడు అర్హతతోపాటు నైపుణ్యాలున్న వారిని తేలికగా గుర్తించి వారిని చేర్చుకోవడంలో ఆలస్యం చేయకూడదు. వేగంగా ఆలోచిస్తూ, అవతలి వారి సామర్థ్యాలను వెంటనే గుర్తించగలిగేలా ఉంటేనే మీవల్ల సంస్థకు ప్రయోజనమెక్కువ.

**ఆలోచనలో...** సమయానికి తగినట్లుగా, విశ్లేషణాత్మకంగా అలాగే వ్యూహాత్మకంగా ఆలోచించడం నేర్చుకోవాలి. కొత్తగా చేపట్టే ప్రాజెక్టును తీసుకోవాలా వద్దా అనే అధికారం మీకిచ్చినప్పుడు వీలైనంత త్వరగా నిర్ణయం చెప్పగలగాలి. ఆ అంశంపై కూలంకషంగా పరిశోధన చేస్తే పూర్తి అవగాహన పొందొచ్చు. దీంతో ధైర్యంగా ముందడుగు వేయొచ్చు. అలాగే బృందంతో కలిసి ఆలోచించడం మంచిది. ఎందుకంటే ఈ ప్రాజెక్టును వాళ్లతోనే కలిసి చేయాల్సి ఉంటుంది. అందుకే వారేం చెబుతున్నారో వినాలి. మీ అభిప్రాయమే కాకుండా, కొన్ని చోట్ల సహచరుల అభిప్రాయాల్నీ, ఆలోచనల్నీ తీసుకుంటూ ఉండాలి. ఏదైనా అంశంపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సినప్పుడు గడువుని నిర్దేశించుకోవాలి. దాని ప్రకారం ఓ ప్రణాళిక వేసుకోవాలి. సంస్థకు సంబంధించి బయట నుంచి ఏదైనా ఆర్డరు తీసుకోవాల్సినప్పుడు దాని వల్ల ప్రయోజనాలు ఎక్కువా, తక్కువా అని వేగంగా తెలుసుకోవాలి. లేదంటే ఆ తర్వాత ఆర్డరు దొరకకపోవచ్చు. దీనివల్ల సంస్థకు నష్టం రావొచ్చు. ఇటు వంటప్పుడు ఆ ఆర్డరు ఎంతవరకు ఉపయోగపడుతుందో గుర్తింగలగాలి. దీనికి నిపుణులతో చర్చించాలి. మీ బృందంతో మాట్లాడి, మీ నిర్ణయాన్ని త్వరగా చెప్పగలగాలి. అప్పుడేన సామర్థ్యం, వేగంగా ఆలోచించగలిగే నైపుణ్యాలు అలవడతాయి. ❑

# వేడుకల్లో ప్రత్యేకంగా..

పండగనగానే కొంచెం స్పెషల్‌గా కనిపించాలనుకోవడం సహజం. రోజూ కంటే మరింత అందంగా మెరిసిపోవాలనుకుంటాం. అందులోనూ దసరా అంటే దుర్గా పూజ, దాండియా.. ఫ్రెండ్స్ బంధువులతో ఒక్కటే హడావిడి! మరి, ఈ పండగ వేళ ప్రత్యేకంగా కనిపించడానికి ఉపయోగించే కొన్ని చిట్కాలు ..

**ముచ్చటైన మోము కోసం..**



అందం విషయంలో తొలి ప్రాధాన్యం ముఖానిదే! ఈ క్రమంలోనే ముఖం,కళ్ళ, పెదాలు.. కళగా ఉంటేనే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది. అందుకోసం ఈ చిట్కాలు పాటిస్తే సరి.


- చివరి నిమిషంలో అందంగా కనడాలన్న ఆలోచనతో కనుబొమ్మలు సరిచేయడం, ముఖంపై గల అవాంఛిత రోమాలను తొలగించడం చేయకూడదు. కనుబొమ్మలు మరీ ఎక్కువగా పెరిగాయనుకుంటే చుట్టూ ఉన్న కొన్ని వెంట్రుకలను మాత్రం తొలగించి, మిగిలిన వాటిని కన్సీలర్ సహాయంతో చర్మం రంగులో కలిసేలా చేయాలి. తద్వారా సహజసిద్ధంగా కనిపించే అవకాశం ఉంటుంది.



- ఒకవేళ కళ్ల కింద నలుపు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తే చల్లని పాలలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకుని కాసేపు కునుకు తీయండి. అదే సమయంలో అందుబాటులో ఉన్నఏదైనా ఒక పండు గుజ్జునో లేక టొమాటో రసాన్నో ముఖానికి, మెడకి ప్యాక్‌లా వేసుకుని ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఒకేసారి రెండు పనులూ పూర్తవుతాయి.

3. సరైన నిద్ర ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుందని మర్చిపోకండి. అందుకే ఎంత హడావిడిగా ఉన్నా నిద్ర సమయాన్ని ఆత్రం తగ్గించకండి.

- కాస్త ఉప్పు, చిటికెడు వంటసోడా కలిపి దంతాలను శుభ్రం చేసుకుంటే దంతాలు మిలమిలా మెరుస్తాయి.
- పెదాలను చక్కెరతో స్క్రబ్ చేసి, కడిగిన తర్వాత వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి.



**కురులు కూడా ముఖ్యమే ...**

హెయిర్ ప్యాక్ వేసుకుని సమయం లేకపోతే నాలుగు విటమిన్-ఇ ట్యాబ్లెట్లను కత్తిరించి, అందులోని లిక్విడ్‌ని మీ వెంట్రుక లకు సరిపడేంత కొబ్బరినూనెలో కలిపి కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. ఆపై ఒక ఐదు నిమిషాలు మర్దన చేసి ఇరవై నిమిషాల తర్వాత షాంపూ చేసుకోవాలి. '(కళ్లకు, ముఖానికి ప్యాక్ వేసుకున్న సమయంలోనే ఈ నూనెను కూడా పై చేసుకోవడం వల్ల సమయం కలిసొస్తుంది)

**మృదువైన చేతులు, సున్నితమైన పాదాల కోసం....**

- . మెనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకునే సమయం లేనప్పుడు చేతికి, కాలికి ఉన్న గోర్లని షేప్ చేసుకుని, హెయిర్ మాస్క్ కోసం తయారు చేసుకున్న కొబ్బరి నూనె మిశ్రమాన్ని పట్టించాలి.
- మడమలకి ఉన్న పగుళ్లని మృత చర్మాన్ని స్క్రబ్బర్‌తో తొలగించాలి.
- ఇందాక తయారు చేసుకున్న ఫేస్‌ప్యాక్‌ని గోర్ల భాగం వదిలి.. కాళ్లు, చేతులకు రాసుకుని ఆరిన తర్వాత కడిగేయాలి. కడిగిన వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ❑





# గైక్వాడ్ నయా రికార్డ్!

**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టి20 మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ రికార్డుసాధించాడు. ఈ సిరీస్‌లో అద్భుత ఫామ్‌లో దూసుకుపోతున్న రుతురాజ్ గైక్వాడ్ ఐదో టి20లో ఒక రికార్డును బ్రేక్‌చేసాడు. 12 బాల్స్ ఆడి పది పరుగులుచేసిన రుతురాజ్ టి20ల్లో ద్వైపాక్షిక సిరీస్‌లో ఆస్ట్రేలియా మీద అత్యధిక పరుగులుసాధించిన తొలిప్లేయర్‌గా రికార్డు సాధించాడు. సిరీస్‌లో ఐదుమ్యాచ్‌లు ఆడిన రుతురాజ్ గైక్వాడ్ మొత్తం 223 పరుగులుచేసాడు. కోహ్లీపేరిట ఉన్న రికార్డుకు రుతురాజ్ గైక్వాడ్ కేవలం ఎనిమిది పరుగుల దూరంలో నిలిచిపోయాడు. టి20లకు సంబంధించయి ఒకద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులుసాధించిన ఇండియన్ బానయటర్‌గా కోహ్లీ ఉన్నాడు. 2021లో ఇంగ్లండ్‌లోజరిగిన టి20 సిరీస్‌లో విరాట్‌కోహ్లీ 231 పరుగులుచేసాడు. ఆసీస్‌తో ఐదో టి20లో మరో 19 పరుగులుచేసుంటేరుతురాజ్ గైక్వాడ్ కోహ్లీ రికార్డును బ్రేక్‌చేసేవాడు. కానీ పదిపరుగులకే ఔటైట్ అలయ్యాడు. ఈజాబితాలో 224 పరుగులతో కెఎల్‌రాహుల్ రెండో ప్లేస్‌లో ఉన్నాడు. చివరి టి20 మానయచ్‌లో టీమిండియా ఒకే మార్పుతో బరిలోకి దిగింది.మొదట బానయటింగ్‌చేసిన టీమిండియా 160 పరుగులుచేసి ఆసీస్‌కు 161 టార్గెట్ విధించింది.

# వరల్డ్‌కప్ ఓటమికి పిచ్‌కూడా కారణమే



## బిసిసిఐకి వివరణ ఇచ్చుకున్న ద్రవిడ్, రోహిత్

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ బిసిసిఐకి వివరణ ఇచ్చారు. ఇందులోభాగంగా ద్రవిడ్ అహనమదాబాద్ పిచ్ తయారుచేసిన విదానం తమ విజయాలను దెబ్బతీసినట్లు తెలిపారు. ఫైనల్‌లో పరాజయంతో రోహిత్‌సేనతోపాటు కోట్లాది అభిమానుల హృదయాలు ముక్కలయ్యాయి.లీగ్‌దశలో తొమ్మిదికి తొమ్మిది గెలిచి సెమీస్‌లోనూ సత్తాచాటిన భారతజట్టు తుదిపోరులోమాత్రం అంచనాలు అందుకోలేకపోయింది. నరేంద్రమోడీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియా చేతిలో ఓడి టైటిల్‌కు అడుగుదూరంలో నిలిచిపోయింది. సొంతగడ్డపై పుష్కర కాలం తర్వాత ట్రోఫీ గెలుస్తుందని ధీమాగా ఉన్న రోహిత్‌సేనకు షాకిచ్చిన ఆసీస్ ఆరోసారి విజేతగా నిలిచింది. ఈనేపథ్యంలో ఓటమిపై బిసిసిఐకి వివరణ ఇస్తూ ద్రావిడ్ పిచ్‌కూడా ఒక కారణమని తెలిపారు. బిసిసిఐ కార్యదర్శి జైషా, ఉపాధనయక్షుడు రాజీవ్‌శుక్లాత, కోశాదికారి రాజీవ్‌శేఖర్ తదితరులు పాల్గొన్న సమావేశంలో టీమిండియా వైఫల్యంపై ద్రవిడ్‌రోహిత్‌లు వివరణ ఇచ్చారు. మోడీ స్టేడియంలో తయారయిన స్లోట్రాక్ తమ అవకాశాలను దెబ్బకొట్టిందని ద్రవిడ్‌చెప్పాడు. టీమ్ మేనేజ్‌మెంగట్ ఊహించినట్లుగా పిచ్‌నుంచి సహకారం లేదని, బంతి ఎకునకవగా టర్న్‌కాకపోవడం నష్టం తెచ్చిందన్నాడు. స్పిన్‌మాయాజాలంతో ఆసీస్‌ను తిప్పలు పెట్టాలన్న వ్యూహాలు ఫలించలేదన్నాడు. అందువల్లనే ఓటమికి కారణమని తెలిపారు.




# రిషబ్‌పంత్‌కు సిఎస్కే కెప్టెన్సీ?

**చెన్నై:** ఐపిఎల్ 2024 వేలానికి ముందు టీమిండియా మాజీ వికెట్‌కీపర్ దీప్‌దాస్‌గుప్తా సంచలన వ్యాఖ్యలుచేసాడు. ఐదుసార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్‌కింగ్స్ భవిష్యత్‌కెప్టెన్‌గా ఎవరూ అనుకోని పేరు చెప్పాడు. మహేంద్రసింగ్‌ధోని వారసుడు అయ్యే అవకాశం టీమిండియా స్టార్ కీపర్ బానయటర్ రిషబ్‌పంత్‌కు ఉందని అన్నాడు.కాదా వచ్చే ఐపిఎల్ ధోనికి చివరిసీజన్ అంటూ వార్తలు వస్తున్నాయి. 40 ఏళ్లవయసులో అనూహ్యరీతిలో చెన్నైకి ఐదోసారి ట్రోఫీ అందించిన ధోనీ రానున్న ఎడిషన్‌లో కూడా బరిలోకి దిగాడు. అయితే ఆతడు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ఉంటాడా లేదంటే గతంలోలాగా రవీంద్రజడేజాకు అప్పగించినట్లే ఈసారి కూడా వేరే వాళ్లకు పగ్గాలు ఇస్తారా అనేది ఉత్కంఠగా మారింది. టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఈ ఛాన్స్ రావచ్చన్న అంచనాలున్నాయి. అయితే దీప్‌దాస్ గుప్తా భిన్నంగా చెప్పాడు. ఐపిఎల్ 2025 నాటికి పంత్‌ను వాళ్లు జట్టులోకి తీసుకోవచ్చన్నాడు. ధోనీ పంత్‌లు అత్యంత సన్నిహిత మిత్రులు. ధోనీని పంత్ ఆరాధిస్తాడని, ఎంఎస్‌కు కూడా పంత్ అంటే ఇష్టమేనని ఇద్దరు గతంలో చాలాకాలం కలసి ఆడారని, ఇద్దరూ ఒకే ఆలోచనా విధానంతో ఉంటారన్నాడు. గెలవాలన్న ఏకైక దృక్పథంతో ఉంటారని అందుకే 2025 ఐపిఎల్‌నాటికి పంత్ సిఎస్కే కెప్టెన్ అయినా ఆశ్చర్యం లేదన్నాడు.



# వార్నర్‌కు ఘనవీడ్కోలు ఎందుకు?

## ప్రశ్నిలు సంధించిన మిచెల్‌జాన్సన్

**న్యూఢిల్లీ:** ఆసీస్ డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఘన వీడ్కోలు ఎందుకు అంటూ ఆజట్టు మాజీ పేసర్ మిచెల్ జాన్సన్ ప్రశ్నించాడు. ఆతడేమీ హీరోకాదని ఘనవీడ్కోలుప పొందేందుకు అతడు అర్హుడు కాదన్నాడు. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ అనంతరం సుదీర్ఘ ఫారానమట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు డేవిడ్ వార్నర్‌ప్రకటించాడు. పెర్త్‌వేదికగా తొలి టెస్ట్‌కు ఆసీస్ ఎంపికచేసిన 14 మంది జట్టులో వార్నర్‌కూడా ఉన్నాడు. ఈక్రమంలోనే వార్నర్‌నుదేనదశించి మిచెల్‌జానన్సన్ ఈ వ్యాఖ్యలుచేసాడు. బాల్ ట్యాంపరింగ్‌కు ప్రయత్నించి ఆసీస్ పరువుతీసిన వార్నర్‌కు ఘనవీడ్కోలుప ఎందుకని అన్నాడబు. ఆతడికివీడ్కోలు పలికేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా సిద్ధం అవుతోంది. టెస్ట్ క్రికెట్‌లో ఓపెనర్‌గా దారుణంగా విఫలం అవుతున్న ఆతడికిరిటైర్మెంట్ డేట్‌నుప్రకటించే ఛాన్స్ ఎందుకు ఇచ్చారని అన్నాడు. ఆసీస్ చరిత్రలో పెదనద కుంభకోణంలోనిలిచిన ఆటగాడిని హీరోగా వీడ్కోలు చెప్పడానికి ఎందుకు సిద్ధం అవుతున్నారని జాన్సన్ ప్రశ్నలు కుమ్మరించాడు. కాగా పెర్త్ జట్టులో ప్యాట్‌కమిన్స్, సానకట్ బోఎలాండ్, అలెకన్స కానయరీ, కామెరూన్‌గ్రీన్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్,మిచెల్ మార్ష్, లాన్స్‌మోరిస్, స్టీవ్‌సినమత్, మిచెల్‌స్టార్క్, డేవిడ్ వార్నర్‌లు ఉన్నారు

# సెలక్షన్ ప్యానెల్‌నుంచి 24 గంటల్లోనే తొలగింపు

## సల్మాన్‌భట్‌పై విరుచుకుపడ్డ నెటిజన్లు

**కరాచి:** పాకిస్తాన్ క్రికెట్‌లో మార్పులు తీసుకురావాలన్న నిర్ణయాన్ని 24 గంటల్లోపే పిసిబి వెనకినకతీసుకుంది. మాజీ దిగ్గజం సల్మాన్‌భట్‌ను సెలక్షన్‌ప్యానెల్‌లోకి తీసుకుంటున్నట్లు పాక్‌నయా చీఫ్‌సెలక్టర్ వాహబ్ రిజాయ్‌ప్రకటించిన కొన్ని గంటలకే ఉపసంహరించుకున్నాడు. బట్‌పై గతంలో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వచానచయి. దీనితో ఆతనిపై కొంతకాలం నిషేధం కూడా పడింది. ఇలాంటిప్లేయర్‌ను సెలక్షన్‌ప్యానెల్‌లోకి ఎలా తీసుకుంటారని నెటిజన్లు నిప్పులు చెరిగారు.దీనితోబట్‌ను ప్యానెల్ నుంచి తొలగించినట్లు రియాజ్ చెప్పాడు. ఆతనిస్థానంలో ఆసద్‌షఫీఖ్‌ను తీసుకున్నట్లు వెల్లడించాడు. బట్‌ను ప్యానెల్‌లోకి తీసుకోవడం వెనుక ఎవరి ఒత్తిడి లేదని చెప్పినరియాజ్ నాపై ఏంఒత్తిడిలేదు. భారత్‌లోకూడా మహనమద్ అజారుద్దీన్, అజయ్‌జడేజా వంటివాళ్లకూడా పదవుల్లో ఉన్నాడు. అజహార్ క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షుడుగాపనిచేసాడు. జడేజా తాజాగా వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘన్‌కన్సలెనంట్‌గా ఉన్నాడని గుర్తుచేసాడు.



# మాలీగ్‌లో ఒక్కసారైనా కోహ్లీని ఆడిస్తా

## దక్షిణాఫ్రికాలీగ్ అంబాసిడర్ ఎబి డివిలియర్స్

**బెంగళూరు:** పొట్టిఫార్మాట్‌లోను, లీగ్‌ల్లోను మంచి ఫలితాలతో నిలిచే కోహ్లీ తమ లీగ్‌లలో కూడా ఆడాలని పలు దేశాలు కోరుకుంటాయి. కోహ్లీ మంచి మిత్రుడు దక్షిణాఫ్రికా లెజెండ్ ఎబిడివిలియర్స్‌కూడా ఇదేవిషయమై స్పందించాడు. తాజాగా ఆతడిని దక్షిణాఫ్రికా టి20 లీగ్ అంబాసిడర్‌గా నియమించారు. ఈ లీగ్‌లో కోహ్లీని ఆడించడంకోసం కచ్చితంగా ప్రయత్నిస్తానని చెప్పాడు. కచ్చితంగా కోహ్లీని ఆడించాలి, తన అంతర్జాతీయ కెరీర్ ఐపోగానే ఇక్కడకు ఎలాగైనా తీసుకువచ్చేందుకు కృషిచేస్తా. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో ఒక్కసీజన్ ఆడినా చాలు ఆఫీలింగ్ చాలా అద్భుతంగా ఉంటుందని డివిలియర్స్ అన్నాడు. వీళ్లిద్దరూ కూడా ఐపిఎల్‌లో చాలాకాలం ఆర్సీబీకి ఆడారు. ఐపిఎల్‌లో అత్యధిక భాగస్వామ్యం తెచ్చిన జోడీగా వీరిద్దరూ ఉన్నారు. 2016లో గుజరాత్ లయన్స్‌పై ఏకంగా 229 పరుగులు సాధించారు. అంతేకాకుండా డివిలియర్స్ మాట్లాడుతూ ఆర్సీబీతోనే నా మనసంతా ఉంటుందని, అక్కడ కోచింగ్ పదవి వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఆ టీమ్‌తో నేను చాలాకాలం ఆడానని, బెంగళూరు ఫానయన్స్‌తో నాకు చాలా మంచి బంధం ఉందని, ఇంతకాలం వాళ్లు అందించిన ప్రేమాభిమానాలుమరిచిపోలేనని,ఏ గ్యారంటీ ఇవ్వలేనని, ఆర్సీబీ కలర్స్‌లో మళ్లీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని డివిలియర్స్ చెప్పాడు.

# ఎఫ్‌డిల ఉపసంహారణలో నష్టాలు తెలిస్తే షాక్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** కష్టపడి సంపాదించిన సొమ్ముకు నమ్మకమైన రాబడి కోసం అందరూ ఎఫ్‌డిలను మంచి ఎంపికగా చూస్తారు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో అందరినీ వేధించే ఒకే సమస్య ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే అవసరం వచ్చినప్పుడు సొమ్ము చేతిలో ఉండదని చాలా మంది భావిస్తారు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్లలో




వచ్చే కొన్ని లాభాలు చాలా మందికి తెలియదు. ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఉపయోగించుకుని వ్యక్తిగత రుణాన్ని పొందవచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను వేగంగా ప్రాసెస్ చేయడం వల్ల అత్యవసర సమయాల్లో చాలా బాగా ఉపయోగపడుతుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయడం అనేది ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియ. ముఖ్యంగా అనుబంధిత జరిమానాలు కాకుండా, వ్యక్తిగత రుణాలు తక్షణమే ఆమోదిస్తారు. ఈ తక్షణ చర్య అత్యవసరమైన వైద్య ఖర్చులు లేదా ఆకస్మిక ఆర్థిక అవసరాలు వంటి అత్యవసర ఆర్థిక పరిస్థితులలో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇక్కడ సమయ సున్నితత్వం కీలకం. ముఖ్యంగా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నంచేయడం అనేది ప్రస్తుత పెట్టుబడులపై ప్రభావం చూపుతుంది. ఇది జరిమానాలు, వడ్డీ నష్టానికి దారితీయవచ్చు. దీనికి విరుద్ధంగా వ్యక్తిగతరుణాలు నిర్దిష్ట అవసరాల కోసం తీసుకున్న నిధులను ఉపయోగించుకుంటూ వ్యక్తులు తమ పెట్టుబడులను కొనసాగించేలా చేస్తాయి. వ్యక్తిగత రుణాలకు సంబంధించిన అసురక్షిత స్వభావం వాటిని వేరుచేస్తుంది. పొదుపు భద్రతలేకుండా డిపాజిట్‌ను ఆర్థిక వనరుగా మార్చే స్థిర డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయకూడదని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే వ్యక్తిగత రుణాలకు తాకట్టు అవసరం లేదు. వారి ఫిక్స్‌డ్ డిపాజిట్‌తో అనుబంధించబడిన ప్రయోజనాలను ప్రమాదంలో పడకుండా ఉండాలనుకునే వ్యక్తులకు ఈఅంశం ప్రత్యేకంగా ప్రయోజనకంగా ఉంటుంది. వ్యక్తిగత రుణాలు పొందడం వల్ల విలువైన ద్రవ్య ఆస్తులు తాకట్టు పెట్టే అవకాశం ఉండదు. అలాగే అరువు తీసుకున్న నిధులను, ఆస్తులను ప్రమాదంలో పడకుండా వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. ఫండ్‌లకు త్వరితగతిన యాక్సెస్, ఆర్థిక సౌలభ్యం అవసరమయ్యే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వ్యక్తిగత రుణం మరింత సరైన ఎంపికగా ఉంటుంది. కానీ ప్రతి వ్యక్తికి సంబంధించిన పరిస్థితి ప్రత్యేకంగా ఉంటుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అత్యవసర వివరాలను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. వ్యక్తిగత రుణాలకు సంబంధించిశరతులు, వడ్డీరేట్లు, అదనపు ఖర్చులను సరిపోల్చడం, ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను రద్దు చేయడం ద్వారా విద్యావంతులైన ఎంపిక చేయడం సాధ్యపడుతుంది. ప్రత్యామ్నాయ ఎంపికలు వ్యక్తికి సంబంధించిన ఆర్థిక పరిస్థితులకు సరిగ్గా సరిపోతుందని నిర్ధారించుకోవడానికి ప్రస్తుత ఆర్థికబాధ్యతలు, క్రెడిట్ యోగ్యత, దీర్ఘకాలిక ఆర్థిక ఆకాంక్షలతో సహా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వ్యక్తిగత రుణం తీసుకోవాలా లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయాలా అనే దానిపై అత్యవసర నిర్ణయాలు తీసుకునేటప్పుడు అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి.

# ఎల్‌ఐసి నుంచి 'జీవన్ ఉత్సవ్'

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని ప్రభుత్వ ఇన్సూరెన్స్ దిగ్గజం పెట్టుబడిదారుల అవసరాలకు అనుగుణంగా అనేక ఉత్పత్తులను లాంచ్ చేస్తోంది. ఇందులో భాగంగా కొత్తగా జీవన్ ఉత్సవ్ పేరుతో మరో పథకాన్ని ప్రవేశపెట్టింది. జీవన్ ఉత్సవ్ అనేది కొత్త నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ మనీ బ్యాంక్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్. ఇది పెట్టుబడిదారులకు 10 శాతం హామీతో ఆదాయ ప్రయోజనాలను అందిస్తుంది. పాలసీ కింద కనీస హామీ మొత్తం రూ.5 లక్షలుగా ఉంది. 5-16 యేళ్ల వరకు ప్రీమియం చెల్లించేందుకు వీలు ఉంటుంది. దీనికి కొనుగోలు చేసేందుకు కనీస వయస్సు 8యేళ్లు ఉండగా, గరిష్ట వయస్సు 65 యేళ్లని ఎల్‌ఐసి ప్రకటించింది. రెగ్యులర్ ఇన్‌కమ్ కింద పాలసీ 11వ యేడాది పాలసీ బేసిక్ సమ్ అస్యూర్డ్ కింద పాలసీ పూనేగా నేరుగా 10శాతం పెట్టుబడిదారులకు చెల్లించబడుతుంది. ఒకవేళ 10 యేళ్ల కాలాన్ని పెట్టుబడి కోసం ఎంచుకున్నట్లయితే పాలసీ 13వ యేటా ఈ మొత్తం చెల్లించబడుతుంది. అలాగే ఫ్లెక్సీ ఇన్‌కమ్ ప్లాన్ కింద నమోదైతే, పాలసీ ముగింపు




సమయంలో 10శాతం బేసిక్ సమ్ అస్యూర్డ్ మొత్తాన్ని పాలసీదారులు పొందుతారు. మీరు ఈ చెల్లింపులను వాయిదా వేయడానికి, సేకరించిన బ్యాలెన్స్‌పై వడ్డీని పొందేందుకు సౌలభ్యాన్ని కలిగి ఉంటారు. ఎల్‌ఐసి వాయిదాపడిన ప్రయోజనాలపై యేడాదికి 5.5శాతం చొప్పున వడ్డీని చెల్లిస్తుంది. మీరు పాలసీ సంవత్సరంలో ఒకసారి వడ్డీతో సహా సేకరించిన ప్రయోజనాలలో 75శాతం వరకు ఉపసంహరించుకోవాలని రాతపూర్వక అభ్యర్థన చేయవచ్చు. మిగిలిన మొత్తం సంవత్సరానికి 5.5శాతం వడ్డీని పొందుతూనే ఉంటుంది. అలాగే మరణం విషయంలో పాలసీదారులపై ఆధారపడిన వ్యక్తులు పాలసీ డాక్యుమెంట్‌లలో పేర్కొన్న డెత్ బెనిఫిట్‌ను అందుకుంటారు. ప్రీమియం చెల్లింపు వ్యవధిలో ప్రతి పాలసీ సంవత్సరం చివరిలో ప్రతి వెయ్యి ప్రాథమిక హామీ మొత్తంపై రూ.40 చొప్పున ఎల్‌ఐసి గ్యారంటీ జోడింపులను క్రెడిట్ చేస్తుంది.

# రిక్రూట్‌మెంట్‌లో రూటు మార్చిన టెక్ కంపెనీలు

**ముంబై, డిసెంబరు 3:** చాలా కాలంగా దేశంలోని ఐటి రంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ రంగంలో వస్తున్న యువత సంఖ్యకు వాస్తవంగా ఉన్న ఉద్యోగ అవకాశాలకు మధ్య వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. పైగా కంపెనీలు నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేసి నెలలు గడుస్తోంది. దేశంలోని అనేక టెక్ కంపెనీలు ప్రస్తుతం ఆదాయాలు తగ్గడంతో ఖర్చులను తగ్గించడాన్ని టార్గెట్ చేసుకున్నాయి. ఈ క్రమంలో ఐటి రంగం పూర్తి సమయం ఉద్యోగులకు బదులుగా ఎక్కువ మంది అప్రెంటీస్‌లను నియమించుకునే దిశగా కదులుతున్నట్లు అప్రెంటిస్‌ల సంఖ్య వార్షికంగా 250 శాతానికి పైగా పెరిగినట్లు తాజా నివేదిక వెల్లడించింది. ఐటి/ఐటిఇఎస్ పరిశ్రమల్లోని దాదాపు 79శాతం మంది యజమానులు రాబోయే నెలల్లో అప్రెంటిస్‌లను తీసుకోవడంలో పెరుగుదలను అంచనా వేస్తున్నారు. ప్రతిభావంతులైన పూల్‌ను సృష్టించడానికి, సిబ్బంది విధేయతను పెంపొందించడంలో భాగంగా అప్రెంటిస్‌షిప్ ఎంగేజ్‌మెంట్‌కు టెక్ కంపెనీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. గత సంవత్సరకాలంలో ఈ ట్రెండ్




మెట్రో, టైర్-2 నగరాల్లో ఈ నియామకాలు గణనీయంగా పెరిగాయి. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో సైతం ఇదే జోరు కొనసాగుతోంది. ఈ కంపెనీలు అప్రెంటిస్ పూర్తైన వారిలో 75శాతం మందిని పూర్తిస్థాయి ఉద్యోగులుగా మార్చాయి. 2023లో కోయంబత్తూర్, హైదరాబాద్, పుణె వంటి నగరాలు అప్రెంటిస్ నియామకానికి మార్గం సుగమం చేశాయి. టైర్-2 నగరంగా ఉన్న కోయంబత్తూర్ అంతటా అప్రెంటిస్‌షిప్ అడాప్షన్ పెరగడం చాలా ప్రోత్సాహకరంగా ఉంది. బెంగళూరు, చెన్నై, ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, అహ్మదాబాద్ వంటి ఇతర మెట్రోలు అప్రెంటీస్ నియామకంలో గణనీయమైన పెరుగుదలను చూస్తున్నాయి. రాష్ట్రాపరంగా, గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ అప్రెంటిస్‌షిప్ ఎంగేజ్‌మెంట్ చార్ట్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అప్రెంటిస్‌లుగా ఉన్న 9 లక్షల మందికిపైగా యువత 23-26 యేళ్ల మధ్య వయస్కులే. వీరికి కంపెనీలు రూ.11 నుంచి రూ.75 వేల వరకు చెల్లిస్తున్నాయి.

# వాణిజ్యం

# చిల్డ్రన్ ఫండ్స్‌తో లాభాలెక్కువే!

**ముంబై, డిసెంబరు 3:** ప్రతి ఒక్కరూ పిల్లల భవిష్యత్తును భద్రపరచడం కోసం తగిన ఆర్థిక ఉత్పత్తుల కోసం వెతుకుతూ ఉంటారు. అయితే ఆర్థికంగా ప్రత్యేకంగా వారిని లక్ష్యంగా చేసుకునే మ్యూచువల్ ఫండ్‌ల గురించి ఎవరూ పట్టించుకోరు. మ్యూచువల్ ఫండ్స్‌లోని ఓ ప్రత్యేక వర్గం పిల్లల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పరిష్కార ఆధారిత పథకాల కింద వర్గీకరించారు. చిల్డ్రన్ ఫండ్‌లు ఎక్కువగా హైబ్రిడ్ ఫండ్స్‌గా నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడ ఫండ్ మేనేజర్ ఈక్విటీలో ఎక్కువ భాగాన్ని ఉంచుతారు. అలాగే ఈక్విటీ-సంబంధిత సెక్యూరిటీలు మిగిలిన రుణ పెట్టుబడులు పెడతారు. అయితే లాక్-ఇన్ పీరియడ్ మధ్యలో ఏదైనా ఆర్థిక ఒత్తిడి ఎదురైనప్పుడు ఫండ్‌ను రీడీమ్ చేయకుండా తల్లిదండ్రులను నిరుత్సాహపరుస్తుంది. మార్కెట్ అస్థిరత సంభవించినప్పుడు ఎమోషనల్ కోషెంట్ పెట్టుబడిదారులను రీడీమ్ చేయకుండా నిరోధిస్తుంది. ఈ నిధులను దీర్ఘకాలిక పెట్టుబడులుగా వీక్షించేలా వారిని ప్రోత్సహిస్తుంది. చిల్డ్రన్ ఫండ్‌కి కనీసం ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. పిల్లవాడుపెరిగే వరకూ దీనికి కొంత సమయం వరకు పొడిగించవచ్చు. ఇది ఐదు సంవత్సరాల నుంచి ప్రారంభమయ్యే ఫ్లెక్సిబుల్ లాక్-ఇన్ పీరియడ్‌కు వెళ్లడం ద్వారా సమర్పణను అనుకూలీకరించే అవకాశాన్ని తల్లిదండ్రులకు అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి, మ్యూచువల్ ఫండ్‌ను మునుపటి తేదీలో రీడీమ్ చేయలేము. కొంతవరకు ఇది మార్కెట్‌అస్థిరత నుంచి రక్షిస్తుంది. డెట్,ఈక్విటీ రెండింటికీ నిధుల కేటాయింపు సమతుల్య మిశ్రమాన్ని అందిస్తుంది. తగ్గిననష్టాలతోపాటు అధిక రాబడి సంభావ్యతనుఅందిస్తుంది. అలాగే రిటర్న్ ప్రకారం వెళితే కేటగిరీకి చెందిన కొన్ని మ్యూచువల్ ఫండ్‌లు ఐదేళ్ల వ్యవధిలో వార్షిక ప్రాతిపదికన 16.66శాతం వరకు వార్షికరాబడిని అందించాయి. చైల్డ్ ఫండ్‌ల పనితీరు ఒకటి మినహా, ఇతర డైవర్సిఫైడ్‌ఫండ్‌లకు అనుగుణంగా లేదు. బెంచ్‌మార్క్‌లు, విభిన్నమైన సహచరులకు సంబంధించి అవి తక్కువ పనితీరు కనబరిచాయి. పెట్టుబడిదారులు ఉద్వేగభరితంగా లేకుంటే, వారి పెట్టుబడి చర్యలతో సహనం కలిగి ఉంటే వారు ప్యూర్ ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడాన్ని పరిగణించాలి. అక్కడ ఏదైనా ప్రతికూలత ఎదురైనప్పుడు వారెంట్ ఉంటే బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. మొత్తం రిస్క్‌లను నిర్వహించడానికి తల్లిదండ్రుల స్థాయిలో ఆస్తి కేటాయింపును గుర్తుంచుకోవాలి.

# భరోసా ఇస్తున్న 'పిఎల్‌ఐ'

**ముంబై, డిసెంబరు 3:** బీమా అనేది ప్రస్తుత రోజుల్లో అందరికీ తప్పనిసరైంది. భారతదేశంలో బీమా అంటే అందరికీ గుర్తొచ్చేది ఎల్‌ఐసి. అయితే పోస్టాఫీసు పథకాల్లో కూడా జీవితబీమాపథకాల్లో కూడా జీవిత జీమా సౌకర్యం ఉంది. ఇది పురాతన జీవిత బీమా పథకం అయినప్పటికీ చాలా మందికి దీని గురించి తెలియదు. ఈ పథకాన్ని పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పిఎల్‌ఐ) అంటారు. ఇది బ్రిటిష్ కాలంలో 1884 ఫిబ్రవరి 1న ప్రారంభించారు. ఈ పథకం కింద ఆరు పథకాలు అమలుచేయబడతాయి. వాటిలో ఒకటి హూల్ లైఫ్ అస్సూరెన్స్-సురక్ష. ఈ పథకంలో రూ.50లక్షల వరకు హామీ ఇవ్వబడింది. 19 యేళ్ల నుంచి 55సంవత్సరం మధ్య వయస్సు గల ఎవరైనా హూల్‌లైఫ్ అస్యూరెన్స్-సురక్షా పాలసీని కొనుగోలు చేయవచ్చు. ఈ పథకం కింద పాలసీదారు బోనస్‌తో పాటు కనిష్టంగా రూ.20వేలు, గరిష్టంగా రూ.50 లక్షల హామీ మొత్తాన్ని పొందుతారు. ఒకవేళ పాలసీదారు మరణిస్తే, ఆ మొత్తం అతని వారసుడికి లేదా నామినీకి చేరుతుంది. నాలుగు సంవత్సరాల పాటు పాలసీని నిరంతరాయంగా అమలు చేసిన తర్వాత, పాలసీదారు దానిపై రుణం తీసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. మీరు ఎక్కువ కాలం పాలసీని అమలు చేయలేకపోతే 3 సంవత్సరాల తర్వాత మీరు దానిని సరెండర్ చేయవచ్చు. ఐదు సంవత్సరాల లోపు



సరెండర్ చేస్తే దానిపై బోనస్ ప్రయోజనం పొందలేరు. 5 సంవత్సరాల తర్వాత సరెండర్ చేసినప్పుడు, హామీ ఇవ్వబడిన మొత్తంపై దామాషా బోనస్ చెల్లించబడుతుంది. పిఎల్‌ఐ పాలసీదారునికి పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో చెల్లించిన ప్రీమాయం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద మినహాయింపుగా పొందవచ్చు. ఈ ప్లాన్‌లో ప్రీమియం చెల్లింపు కోసం మీకు నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక, వార్షిక ఎంపిక ఇస్తారు. మీరు మీ సౌలభ్యం ప్రకారం ఎంపికను ఎంచుకోవచ్చు. మీరు ఈ పాలసీని 59 సంవత్సరాల వయస్సు వరకు ఎండోమెంట్‌అష్యూరెన్స్ పాలసీగా మార్చవచ్చు. అయితే మార్పిడి తేదీ చెల్లింపు చివరి తేదీ లేదా మెచ్యూరిటీ తేదీ నుంచి ఒక సంవత్సరం లోపు ఉండకూడదు. మీరు దేశంలోని ఏ ప్రాంతానికైనా పాలసీని బదిలీ చేసుకోవచ్చు. గతంలో ప్రభుత్వ, సెమీ-ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఈ పాలసీ ప్రయోజనాన్ని పొందేవారు. కానీ 2017తర్వాత వైద్యులు, ఇంజినీర్లు, లాయర్లు, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌లు, చార్టర్డ అకౌంటెంట్‌లు, ఆర్కిటెక్ట్‌లు, బ్యాంకర్లు, ఉద్యోగులు మొదలైన వారు కూడా అన్ని ప్రయోజనాలను పొందవచ్చు. పిఎల్‌ఐ కింద అమలవుతున్న బీమా పాలసీలు. మీరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటే పోస్టల్ వెబ్‌సైట్‌లో కొనుగోలు చేయవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.